RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

18వ వసంతంలోకి తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :126 గురువారం , ఆగష్టు 21, 2025, పేజీలు -20 వెల :5/-




- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల
- మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం




ఇంటిగ్రేటెడ్ రిజస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

హైదరాబాద్ , ఆగస్ట్20 :

రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. - మిగతా2లో

# యూరియా ఎవరు ఇస్తే వారికే మద్దతు ఇస్తాం


2లో

-కంచె ఐలయ్యను ఎందుకు పోటీకి పెట్టలేదు
-ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎవరూ సంప్రదించలేదు
-మేం ఏ పార్టీ కూటమిలోనూ లేము
-అయినా పార్టీలో ఆలోచించిన నిర్ణయిస్తాం: కెటిఆర్

# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత



త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం
మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్,ఆగష్టు20 :

సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది..

సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.



# రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

వివరాలు2లో

# ఢిల్లీలో అనూహ్య ఘటన

- సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి
- సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టినయువకుడు
- దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి

2లో

# ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం తగదు

-అవసరమైతే నియంత్రణ విధించండి
-అమిత్ షాకు ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ వినతి

2లో

# మేడారం జాతరకు 150 కోట్లు మంజూరు

హైదరాబాద్,ఆగష్టు20 :

మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 150 కోట్లు- మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతరకు ఏర్పాట్లు- చేయనున్నట్లు- అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లూ భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

# రాధాకృష్ణన్ ఎంపికలో ఆర్ఎస్ఎస్ ప్రధాన పాత్ర

మోడీ ఏకపక్ష నిర్ణయాలపై కన్నేసిన సంఘ్

న్యూఢిల్లీ,ఆగస్ట్20 :

మోడీ ప్రధాని అయిన తరవాత బిజెపిలో ఉన్న సీనియర్లను ఒక్కొక్కరినే తప్పిస్తూ తనకు ఎదురులేకుండా చేస్తూ పోతున్నారు. 11 ఏళ్లుగా అదే సాగింది. వాజపేయి - అద్వాణీ తరానికి చెందిన వారందరినీ తప్పించిన తీరును చూశాం. అంతెందుకు అద్వానీనే తప్పించాడు. ఇలా గురుభక్తిని ప్రకటించుకున్నారు. రామ్‌నాథ్ కోవింద్ కాకుండా తొలిసారే అద్వానీని రాష్ట్రపతిగా నిలిపే అవకాశం వచ్చినా తెలివిగా వ్యవహరించారు. దీంతో అద్వానీ రక్తం ధారపోసిన పార్టీలోనే చులకనకు గురయ్యారు. రాజ్యాంగ పదవిని అనుభవించే అవకాశం లేకుండా పోయింది. లేకుంటే మాజీ రాష్ట్రపతిగా అయినా అద్వానీ ఉండేవారు. ఇలా మురళీమనోహర్ జోషి లాంటి వారినికూడా పక్కన పెట్టేశారు. అలాగే వెంకయ్యనాయుడును కూడా ఉపరాష్ట్రపతిని చేసి, ఆయనను కూడా బిజెపికి దూరం చేశారు. ఉపరాష్ట్ర పతి కావడంతో తల్లిలాంటి పార్టీకి దూరం అయ్యానని ఇటీవల వెంకయ్యనాయుడు ఆవేదన చెందారు. -2లో

## కాంగ్రెస్ పాలనలో

# రైతులు రోడ్డెక్కారు

- ఎరువుల కోసం మళ్లీ క్యూల కట్టారు
- కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు
- ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి
- కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,ఆగష్టు20: పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. – మిగతా2లో


2లో

# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,ఆగస్ట్20 :

రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది.

# కృష్ణ, గోదావరి ప్రాజక్టులకు జలకళ

సాగర్ వద్ద 26 గేట్లు ఎత్తివేత
భద్రాచలం వద్ద ఒకటో నంబర్ హెచ్చరిక

హైదరాబాద్,ఆగష్టు20: భారీ వర్షాల నేపథ్యంలో జలాశయాలక జలకళ వచ్చింది. దాదాపుగా అన్ని జలాశయాలు నిండుకుండలా మారాయి. కృష్ణా, గోదావరిలకు వకదపోటు వస్తోంది శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జునసాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఈ సీజన్‌లో సాగర్‌కు 4.10 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో రావడం ఇదే తొలిసారి. దీంతో అధికారులు 26 గేట్లను 10 అడుగుల మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం కూడా ఇదే మొదటిసారి.

– మిగతా2లో

## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై

# హైకోర్టు విచారణ

నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది.కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. 2లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఢిల్లీలో అనూహ్య ఘటన

**న్యూఢిల్లీ,ఆగస్ట్20:** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.



నిందితుడు మొదట ముఖ్యమంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు– బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దురదృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు– లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం తగదు

**న్యూఢిల్లీ,ఆగస్ట్20:** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల మరీ పెరిగిపోయాయి. దీన్ని అరికట్టడంలో భాగంగా 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ బిల్లుకు కేబినేట్ తాజాగా ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లుపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను అరికట్టేందుకు కేంద్రం తీసుకొచ్చే బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఏఐజీఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. ఇది అమల్లోకి వస్తే తమ పరిశ్రమకు భారీ నష్టం జరుగుతుందని, కోట్లమంది చట్టబద్ధమైన గేమర్‌లు అక్రమంగా నెట్‌వర్క్‌లను నడిపేవారి వైపు వెళ్లేలా చేస్తుందని ఆవేదన వ్యక్తంచేసింది. అంతేకాక.. ఈ రంగంలోని అనేకమంది ఉద్యోగులపై కూడా దీని ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. ఈసందర్భం గా దీన్ని పూర్తిగా నిషేధం విధించేకంటే.. దానిపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది. ఆటగాళ్లను రక్షించడంతో పాటు– వారు బాధ్యతాయుతంగా ఆడేలా చర్యలు తీసుకోవాలని కోరింది. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలని, పరిశ్రమను పూర్తిగా చీకట్లోకి నెట్టేయొద్దని అభ్యర్థించింది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ వాడకం ఇటీ–వల విపరీతంగా పెరిగిపోయింది. దీనికి బానిసైన కొందరు అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రాణాల మీదకు తెచ్చుకుంటు–న్నారు. వీటిని ప్రమోట్ చేసిన ప్రముఖులు ప్రస్తుతం దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ.. 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకువచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం లభించిందని అధికార వర్గాలు తెలిపాయి. దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దీంతో ఇక ఆన్‌లైన్ జూదానికి తెరపడనుంది.

# రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

–మొదటిపేజీ తరువాయి: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

**హైదరాబాద్,ఆగష్టు20:** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

**–మొదటిపేజీ తరువాయి** సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ– నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు– ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్‌స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు– పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన



చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ– పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ–ని గోల్డెన్ సిటీ– చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్టాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు–న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె–బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు– చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్‌స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే–టె–డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

# యూరియా ఎవరు ఇస్తే వారికే మద్దతు ఇస్తాం

**హైదరాబాద్,ఆగష్టు20 :** ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఇప్పటి వరకు తమను ఎవరూ సంప్రదించలేదని, అలాగే తాము ఏ కూటమిలోనూ లేనందు వల్ల ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సమాధానం ఇచ్చారు. సెప్టెంబర్ 9లోపు తెలంగాణకు ఎవరు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తే వారికే తమ మద్దతు ఉంటుందని కూడా కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు యూరియా మోదీ ఇస్తే ఎన్డీఏకు, రాహుల్ ఇస్తే ఇండి కూటమికి మద్దతు ఇస్తామన్నారు. బీఆర్ఎస్ అనేది సర్వస్వతంత్రమైన పార్టీ. మాకు ఢిల్లీలో ఎవరూ బాస్‌లు లేరు. మాకు ఢిల్లీలో మాకు ఏ బాస్ లేదు.మాకు ఢిల్లీలో ఆజ్ఞపించే, ఆదేశించేవారు ఎవరూ లేరు. మా పార్టీని ఇప్పటి వరకు సంప్రదించలేదు. సెప్టెంబర్ 9న ఎన్నిక కాబట్టి.. కూర్చొని ఆలోచించి.. ఎన్నికల తేదీ నాటికి మా వైఖరిని ప్రకటిస్తాం అన్నారు. మేం తెలంగాణ ప్రజలకు మూడ్‌కు అనుగుణంగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు అనుగుణంగా ఏ నిర్ణయమైనా తీసుకుంటాం. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రేవంత్‌రెడ్డి పెట్టిన వ్యక్తి అయితే తాము వ్యతిరేకిస్తాం. కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ, థర్డ్ క్లాస్ పార్టీ ఇవాళ రాష్ట్రంలో ప్రజలను ఎంత అరిగోస పుచ్చుకుంటున్నదో రాష్ట్ర ప్రజలకు తెలుసు. అలాంటి థర్డ్ క్లాస్ ముఖ్యమంత్రి.. థర్డ్ క్లాస్ పార్టీ పెట్టిన అభ్యర్థిని మేం సమర్థిస్తామని మీరెలా అనుకుంటారని అంటూ పరోక్షంగా ఇండియా కూటమి అభ్యర్థిని వ్యతిరేకిస్తామని సూచన చేశారు. బీసీల విషయంలో మా పార్టీ చిత్తశుద్ధితో ఉన్నది. బలహీన వర్గాల విషయంలో ఢిల్లీ వరకు కొట్లాడుతాం. మరి బీసీని అభ్యర్థిగా ఎందుకు పెట్టలేదు. అంత ప్రేమ ఉన్నప్పుడు బీసీ అభ్యర్థిని పెట్టలేదు. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థి దొరకలేదా? కంచ ఐలయ్యను పెట్టాల్సిందని అన్నారు. బీసీలపై ప్రేమ మాత్రం నోట్లోనే ఉంటది. ఎన్నికల్లో నిలబెట్టే సరికి బీసీలు కనిపించరు మీకు. మీ మాటలు మేం నమ్మాలి.. మీ వెనుకలా నిలబడాలి. మీరేమైనా మెర్సాని చేస్తున్నారా మాకు. మాది స్వతంత్రమైనా పార్టీ. ఎన్‌డీఏ, ఇండియాలో లేము. మోదీ మా బాస్ కాదు.. రాహుల్ మా బాస్ కాదు. తెలంగాణ ప్రజలు మా బాస్‌లు. వారి ఆలోచన, అభిప్రాయానికి అనుగుణంగా మా నిర్ణయం ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే. తెలంగాణను ఇద్దరూ ముంచినవారే. 11 ఏళ్లు బీజేపీ ఏం చేయలేదు. 20 నెలలుగా కాంగ్రెస్ ఏమీ చేయలేదు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదు. ఆ ఇద్దరు అభ్యర్థులను సీరియస్‌గా తీసుకోవాల్సిన ఆలోచన ఉంటుందని వ్యక్తిగతంగా నేను అనుకోను. కానీ, నా అభిప్రాయం పార్టీ అభిప్రాయం కాదు. పార్టీగా కూర్చొని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర కమిటీ–.. అవసరమైతే కేసీఆర్‌తో అభిప్రాయాలు చెప్పి పార్టీగా ఒక నిర్ణయం తీసుకుంటాం. వ్యక్తిగతంగా మాత్రం కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. రెండు తెలంగాణకు పనికివచ్చే పార్టీలు కాదు. రెండు ఢిల్లీ పార్టీలే, వాటిని పట్టించుకోవాల్సిన, వాటి రాజకీయం కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనేది వ్యక్తిగతంగా నా అభిప్రాయం అన్నారు.

# రాధాకృష్ణన్ ఎంపికలో ఆర్ఎస్ఎస్ ప్రధాన పాత్ర

**–మొదటిపేజీ తరువాయి**: తాజా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్‌నాథ్‌సింగ్‌ను నిలబెడతారని ప్రచారం జరిగింది. దీంతో రాజ్‌నాథ్‌ను కూడా తప్పించే ఎత్తుగడ మొదలయ్యిందని అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆర్ఎస్ఎస్ రంగంలోకి దిగినట్లుగా కనిపిస్తోంది. ఈ మధ్య మోడీ కొంత దూకుడుగా వ్యవహరిస్తూ, ఆర్ఎస్ఎస్‌తో పనేముందన్న రీతిలో సాగారనే విమర్శలు వచ్చాయి. దీంతో 75 ఏళ్ల వ్యవహారంతో మోహన్ భగవత్ ఒక ఝలక్ ఇచ్చారు. అలాగే తెరవెనక కష్టపడుతున్న ఆర్ఎస్ఎస్‌ను కాదని సాగడం కష్టమని సంకేతాలు ఇచ్చారు. ఈక్రమంలో జగదీప్ దన్‌ఖడ్ స్థానంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి పదవికి నరేంద్రమోదీ ప్రభుత్వం ఎంపిక చేయడం చూస్తుంటే ఆర్ఎస్ఎస్ బలంగా తనముద్ర వేసిందని అనుకోవాలి. మామూలుగా ఆయితే తనకు నచ్చిన,నమ్మిన బంటును నియమించుకోవడం మోదీ అలవాటు చేసుకున్నారు. తమిళనాడులో 19 వేల కిలోమీటర్ల పాటు– యాత్ర చేసి తమిళనాడులో బీజేపీ అంటే రాధాకృష్ణన్ అననట్లుగా పార్టీకోసం కృషి చేశారు. 1998లో రాధాకృష్ణన్ పోటీ– చేసిన కోయంబత్తూర్ నియోజకవర్గంలో ప్రచారం చేసేందుకు బీజేపీ నేత లాల్ కృష్ణ అద్వాణీ వచ్చినప్పుడే ఆయన పాల్గొనాల్సిన ఎన్నికల సభలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ బాంబులు పేలి 85 మంది మరణించారు. ఒక పత్రికా విలేఖరికి ఇంటర్వ్యూ ఇవ్వడం వల్ల అద్వాణీ కోయంబత్తూర్‌కు ఆలస్యంగా వచ్చారు. ఆయనకుస్వాగతం పలికేందుకు రాధాకృష్ణన్ విమానాశ్రయానికి రావడంతో కోయంబత్తూరుకు వెళ్లలేదు. వారిద్దరూ సకాలంలో సభకు చేరుకుని ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో బాంబు పేలుళ్లను బట్టి అర్థంచేసుకోవచ్చు. సంఘ్‌ను రాధాకృష్ణన్ కోయంబత్తూర్‌లో బలోపేతం చేసినందుకే తీవ్రవాదులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నారనేది స్పష్టమయింది. ఆ ఎన్నికల్లో కోయంబత్తూర్‌లో హిందూ ఓటర్లు సంఘటిత మై రాధాకృష్ణన్ అఖండ మెజారిటీతో గెలిచారు. ఈ క్రమంలో పరిణామాలను గమనిస్తే రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడంలో ఆర్ఎస్ఎస్ ముందున్నదన్నది స్పష్టం అయ్యింది. అందుకేనేమో మోడీ ఇటీవల తరచూ మోహన్ భగవత్ బాటలో నడుస్తున్నారు. నాగపూర్ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోటలో మోదీ తన ప్రసంగంలో ఆర్ఎస్ఎస్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదంతా కూడా ఆర్ఎస్ఎస్‌ను కాదని ఏమీ చేయలేరన్న సంకేతాలు బలంగా వస్తున్నాయి. అందుకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఎంపికలో కూడా ఆర్ఎస్ఎస్ భావజాలం పనిచేసింది. రేపటి పార్టీ అధ్యక్ష ఎన్నికపైనా ఈ ప్రభావం ఉంటుంది.

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

**–మొదటిపేజీ తరువాయి:** ఎరువ చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

# కృష్ణ, గోదావరి ప్రాజక్టులకు జలకళ

**–మొదటిపేజీ తరువాయి:** గడిచిన మూడు రోజుల నుంచి వరద ప్రవాహం పెరగడంతో నాగార్జున సాగర్ నీటిమట్టం అంతకంతకు పెరుగుతోంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 584.80 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ సామర్థం 312.0450 టీ–ఎంసీలు కాగా.. ప్రస్తుతం 294.8580 టీఎంసీలుగా ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో పాటు– తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఉదయం 8 గంటలకు గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద పెరగడంతో భద్రాచలం కల్యాణకట్ట వరకు నీరు వచ్చి చేరింది. నీటిలోకి ఎవరూ వెళ్లకుండా గజ ఈతగాళ్లు, లాంచీలను ఏర్పాటు–చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం వద్ద వరద ప్రవాహం కొనసాగుతోంది. భారీ వర్షాలతోపాటు– ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో కాళేశ్వరం పుష్కర ఘాట్ల వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో కాళేశ్వరం వద్ద నీటిమట్టం 12.41 మీటర్లకు చేరుకుంది. మరోవైపు పుష్కర ఘాట్ మెట్ల వద్ద ఏర్పాటు– చేసిన జ్ఞానదీపాలు.. కొంతవరకు నీటిలో మునిగి బాహుబలి సినిమాలోని దృశ్యాన్ని తలపిస్తున్నాయి. త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం అధికంగా ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు

# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

**–మొదటిపేజీ తరువాయి** ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు–ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# చైన్ మెన్లు కాదు వసూల్ మెన్లు







**-డబ్బులు కొట్టు అక్రమ నిర్మాణాలు కట్టు**
**-నిర్మాణం ఏదైనా వీళ్ల మాటే ఫైనల్**
**-ఏళ్ల తరబడి తిష్ఠ వేసిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు**
**-కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న ప్రభుత్వ నిర్లక్ష్యం**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 20:**

ప్రభుత్వాలు మారినా, అధికారులు మారుతున్నా ఇక్కడ టౌన్ ప్లానింగ్ లో పనిచేస్తున్న (చైన్ మెన్లు) అదే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మాత్రం మారరు! గత కొన్నేళ్లుగా ఇక్కడ వీళ్లు ఆడిందే ఆట! పాడిందే పాట!ఏళ్ళతరబడి ఇక్కడ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతున్నా వీళ్ల జేబులు నింపితే చాలు ఎలాంటి అక్రమాలైనా సక్రమం ఐపోతాయని స్థానికుల ఆరోపణ. వీరి ఆటలు ఇలాగే కొనసాగిస్తారా? లేక వీరిని కట్టడి చేసి ప్రభుత్వ పెద్దలు తమ చిత్తశుద్ధిని చాటుకుంటారా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.రూల్స్ అంటూ హంగామా చేయడం అవే రూల్స్ ను వారే స్వయంగా అతిక్రమించడం చూస్తుంటే అక్రమ నిర్మాణాలను సక్రమంగా మార్చడంలో దుండిగల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎంతో సిద్ధహస్తులని చమత్కరిస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని చైన్ మెన్ల ఆగడాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయని స్థానికుల నుంచి పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గం లోని ఎక్కడ చూసినా అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు వెలుస్తుండడం ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా మారింది.

**-అక్రమార్కులకు అండగా ఉంటూ...**

అనుమతులు లేని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఓవైపు హైకోర్టు ఆదేశాలు జారీ చేస్తున్నా ఇక్కడి అధికారులకు, సిబ్బందికి మాత్రం చీమ కుట్టినట్లు ఐనా లేదని వాపోతున్నారు. అక్రమ నిర్మాణదారులకు అండగా ఉంటూ ఎలా నిర్మాణాలు చేపట్టాలి, ఎవరెవరికి ఎంత చేయాలి అన్నీ తామై వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. నియోజకవర్గంలోని అడుగడుగునా ఆక్రమణలు, అనుమతులు లేని నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నా పట్టించుకోకపోవడం శోచనీయం.

**-ఫిర్యాదులపై స్పందనేది?**

టౌన్ ప్లానింగ్ అధికారులతో సహా కమీషనర్ వరకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో కిందిస్థాయి సిబ్బంది (చైన్ మెన్లు) ఆడిందే ఆట పాడిందే పాట గా పరిస్థితి తయారైందన్నారు. చైన్ మెన్లు అంతా తామై అక్రమార్కులకు వంత పాడుతూ సెటిల్ మెంట్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**-దుండిగల్, మున్సిపల్ లో.. చైన్ మెన్లదే హవా**

కొందరు అక్రమార్కులు జీం2 అంతస్తులకు మాత్రమే అనుమతులు తీసుకుని జీం4,5 అంతస్తులు నిర్మిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మరికొందరు రెసిడెన్షియల్ అనుమతి తీసుకుని ఏకంగా వాణిజ్య సముదాయాలు నిర్మిస్తున్నా ఎటువంటి చర్యలు లేవని పేర్కొంటున్నారు. అక్రమ షెడ్లు ఇష్టానుసారంగా కొనసాగిస్తున్నా నోటీసులతో కాలయాపన చేస్తూ వారికి సహకరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఎవరైనా అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తే అధికారులకు నిర్మాణదారులకు మధ్యన చైన్ మెన్లు వారధిగా వ్యవహరిస్తూ సెటిల్ మెంట్లకు పాల్పడుతున్నారని సర్వత్రా చర్చనీయాంశమైంది.

**-అక్రమ వసూల్‌లకు అధికారుల, ప్రజా ప్రతినిధుల ఆశీర్వాదం!**

అక్రమ వసూల్ మెన్లకు అధికారుల, ప్రజా ప్రతినిధుల ఆశీర్వాదం కవచం కట్టినట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది చైన్‌మెన్లు వసూల్ మెన్లుగా మారి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. నిజమైన విధులు పక్కన పెట్టి, కొన్ని ప్రాంతాల్లో "కలెక్షన్ కింగ్స్"అన్న భావనను బలపరుస్తూ డబ్బులు వసూల్ చేస్తున్నారని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. "అధికారుల మౌనమే వీరికి ఆశీర్వాదం" అని ప్రజలు మండిపడుతున్నారు. అసలు ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు, అక్రమ వసూల్లు జరుగుతున్నా కనీసం విచారణ జరపడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు భక్షకులుగా మారారా? అని ప్రశ్నిస్తున్నారు.

**-నిజానికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు (చైన్ మెన్ల) విధులు!**

ప్రభుత్వ, మున్సిపల్, ప్రైవేట్ రంగాల్లో నిత్య నిర్వాహక కార్యక్రమాలు సజావుగా సాగడానికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులే ప్రధాన కారణంగా నిలుస్తారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్లు కదలడం, రికార్డులు సరిచూడడం, కంప్యూటర్ డేటా ఎంట్రీ చేయడం వంటి ముఖ్య పనులు ఔట్‌సోర్సింగ్ సిబ్బందే నిర్వర్తిస్తున్నారు. పైగా సర్వేలు, ఫీల్డ్ డ్యూటీలు వీరి పని. మున్సిపాలిటీల పరిధిలో విధులు నిర్వహిస్తున్న టీపీఓ లు మరో ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నారు. వారంలో మూడు రోజులు ఇక్కడ మరో మూడు రోజులు వేరే చోట విధులు నిర్వహించాల్సి వస్తుండగా అరకొరగా వస్తూ ఫైళ్లకే పరిమితమవుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వీళ్లు క్షేత్రస్థాయిలో పర్యటించకపోవడం అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ కొరవడడంతో భారీ షెడ్లు, అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దుండిగల్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆశావర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి

**-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేంధర్ రెడ్డి.**

**శివంపేట/తెలంగాణ పత్రిక 20**



ఆశ వర్కర్లకు రూ.18 వేలు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, పదోన్నతులు బీమా, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం శివంపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్ పవన్ గారికి వినతి పత్రం అందజేశారు. 2023 సెప్టెంబర్, అక్టోబర్ నెలలో ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె సందర్భంగా ఉన్నతాధికారులు నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీల విషయమై అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాలేదని ఆయన అన్నారు. గత ధర్నాల సమయంలో రూ.50 లక్షల బీమా, పదోన్నతులు, మట్టి ఖర్చులకు 50 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు, పదోన్నతులు వంటి సౌకర్యాలు కల్పిస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏఎన్ఎం, జిఎన్ఎమ్ ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం, జిఎన్ఎమ్ పోస్టుల్లో పదోన్నతులు కల్పించాలని, వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె, మేనిఫెస్టో ధర్నాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.బీమా రూ 50 లక్షలు, మట్టి ఖర్చుల కు రూ.50 వేలు అమలు చేస్తూ,ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 10 న ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు, ఏటా 20 రోజుల వేతనం తో కూడిన క్యాజువల్ సెలవులు,6 నెలలు వేతనం తో కూడిన మెడికల్ సెలవులు వర్తింపచేయాలని కోరారు.ANC,PNC తదితర టార్గెట్లను రద్దు చేయాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఆశరంగం మండల అధ్యక్షులు గోపమ్మ, కార్యదర్శి రేణుక,మాధవి,స్వప్న,సునంద,లక్ష్మి, పద్మ,హరిత,అనుసూజ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలి

**-నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా పూజ, గీతిక**



**శివంపేట/తెలంగాణ పత్రిక 20**

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ శివంపేట్ మండలంలో నూతన కళాశాల కమిటీ 21 మందితో ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్యంగా శివంపేట్ మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం లేక అలాగే విద్యార్థులకు సరిపడా గదులు సరిపడ టీచర్స్ లేక తీరా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే విద్యార్థులకు సరిపడా ల్యాబ్స్ ఇతర సౌకర్యాలు లేవు తక్షణమే ఈ సమస్యలను ఎస్ఎఫ్ఐ కళాశాల నూతన కమిటీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తుంది. లేనియెడల శివంపేట్ మండలంలో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ ఎస్ఎఫ్ఐ తూప్రాన్ డివిజన్ సెక్రెటరీ ఆంజనేయులు తదితరు విద్యార్థులు పాల్గొన్నారు

## తిప్పాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**వేములవాడ, ఆగస్టు,20, తెలంగాణ పత్రిక.**



మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని తిప్పాపూర్‌లో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి, సమాచార విప్లవానికి బాటలు వేసిన దూరదృష్టి ఎప్పటికీ స్మరణీయమని పేర్కొన్నారు. యువతకు ఆయన ఆలోచనలు ప్రేరణస్థాయని, ఆయన కలల భారతాన్ని సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, నామాల లక్ష్మీరాజు, ఇప్పపుల అజయ్, పీరు మహమ్మద్, నాగుల విష్ణు, దుర్గం పరశురాం, వస్తాది కృష్ణ, సాబీర్, నాగుల మహేష్, తోటరాజు, దాడి మల్లేశం, ఇన్నారం సాగర్, కట్కూరి శ్రీనివాస్, ముప్పిడి శ్రీధర్, కోయల్ కారం మస్తాన్ వలి, రజాక్, అక్కడ పెల్లి నరేష్, షాహిద్, ఇర్ఫాన్, సాబీర్, కూర దేవయ్య అంబాటి చందు, సాయిని అంజయ్య, తదితరులు ఉన్నారు.

## కీ.శే.లు రాజీవ్ గాంధీ జయంతిలో పాల్గొన్నసత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా దంపతులు



**సత్తుపల్లి, ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)**



దివంగత మాజీ ప్రధాన మంత్రి కీ.శే.లు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను సత్తుపల్లి పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అలాగే సత్తుపల్లి పట్టణం లో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహానికి మట్టా దంపతులు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

## "వేప్ సెలూన్"ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 20:**



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ త్రి మంకీస్ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వేప్ సెలూన్ ను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, అన్నెం కృష్ణ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, చంద్ర శేఖర్, మధు తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాజీ డిప్యూటీ మేయర్ ను నాయకులను సన్మానించిన నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివరెడ్డి, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ పవన్, సర్పంచ్ నాయక్, దత్తు జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఉపేందర్, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు తిరుపతి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**వెల్గటూర్ ఆగస్టు 20(తెలంగాణ పత్రిక)**



మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్,వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,తాజా మాజీ సర్పంచ్ మెరుగు మురళి,మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి,గంధ్ర శ్రీకాంత్ రావు,బందెల ఉదయ్ గౌడ్,మెరుగు నరేష్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఆలయ కమిటీ డైరెక్టర్ లు కాంగ్రెస్ నాయకులు సోమిశెట్టి రమేష్,గిల్లు శ్రీనివాస్ యాదవ్,గాజుల విజయ్ గౌడ్,మేకల సంతోష్,కుశ లక్ష్మణ్,వడ్లపూరం రవి, హరీష్, పోచయ్య,నందయ్య,లక్ష్మణ్, అజయ్, ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొప్ప సంస్కరణవాది రాజీవ్ గాంధీ

**-జంపన ప్రతాప్**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్ 20 తెలంగాణ పత్రిక :**



ప్రధానిగా రాజీవ్ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారనీ జంపన ప్రతాప్ అన్నారు. బుధవారం భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవగాంధీ 81వ జయంతి సందర్భంగా కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్ వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని,ఆయన కుటుంబం మొత్తం దేశానికి,దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు.దేశ ప్రధానిగా రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు తెచ్చి, దేశాన్ని అభివృద్ధి చేశారని,ప్రధానిగా రాజీవ్ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు.ఐటీ,టెలికాం రంగాల పురోగతికి ఎనలేని కృషి చేశారని ఆయన చేసిన సేవలను ప్రతాప్ కొనియాడారు..ఈ కార్యక్రమం లో కోచ్ సాయిబాబా యాదవ్, ముకేశ్ యాదవ్,సత్యనారాయణ,బచ్చన్ రాజు,వెంకటేష్ సురేస్,వర ప్రసాద్,శశి,కరణ్ సింగ్,పవన్ తదితరులు పాల్గొన్నారు..

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వాంకిడి ఎస్సై గా డి.మహేందర్

వాంకిడి, ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో బుధవారం డి.మహేందర్ ఎస్సైగా భాద్యతలు స్వీకరించారు. అనంతరం డి.మహేందర్ మాట్లాడుతూ .. మండలంలో శాంతిభద్రతల పరి రక్షణకు కృషి చేస్తానని, ఆ సాంఘిక కార్యక్రమాలు జూదం,గంజాయి తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారస్తాను అని స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలని మండల ప్రజలకు తెలియ జేశారు. భాద్యతలు స్వీకరించిన నూతన ఎస్సై కి పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.

# నేటి యువతకు రాజీవ్ ఆశయాలు ఆదర్శం

-రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు



సత్తుపల్లి, ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)

దివంగత మాజీ ప్రధాన మంత్రి కీ.శే.లు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను సత్తుపల్లి పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా దంపతులు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుడు రాజీవ్ గాంధీ అని. రాజీవ్ గాంధీ ఆశయాలు యువతకు ఆదర్శమని అన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు కార్యకర్తలతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళు లు అర్పించారు. అలాగే సత్తుపల్లి పట్టణం లో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహానికి మట్టా దంపతులు పూలమాల వేసి, నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపిన మట్టా దంపతులు

సత్తుపల్లి, ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి పట్టణం, కృషి బైపాస్ రోడ్ లో రేజర్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల లో ఉపాధ్యాయులుగా ఇటీవల పదవీ విరమణ పొందిన భీమిరెడ్డి నాగిరెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కలుసుకొని శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ, మండల, రేజర్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

# భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 20:



భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయనను స్మరించుకుంటున్నారు ప్రజలు. ఏన్కూర్ మండల పరిధిలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భారతరత్న మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ సమగ్రతను కాపాడే క్రమంలో ఆయన ప్రాణాలు అర్పించారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడేలా తీర్చిదిద్దిన మహానేత రాజీవ్ గాంధీఅని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల ఒడ్డు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, మాజీ సర్పంచ్ భూక్య లాలు, మాజీ రైతుబంధు కన్వీనర్ మేడ ధర్మారావు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

-జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు మల్లేపల్లి జగన్..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు మల్లేపల్లి జగన్ మాట్లాడుతూ ఆధునిక భారత రూపకర్త, ఐటీ విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ అని అన్నారు,81వ జయంతి వేడుకలను కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్, యువతకు 18ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే అని గుర్తుచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాములు,రేష్మా నజ్మీన్,మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

లక్షెట్టిపేట ఆగస్టు 20,తెలంగాణ పత్రిక:





లక్షెట్టిపేట లోని గెస్ట్ హౌస్ భవనం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమం లో లక్షెట్టిపేట మండల అధ్యక్షులు పింగిలి రమేష్ మాట్లాడుతూ స్వర్గీయ, భారత రత్న శ్రీ రాజీవ్ గాంధి గారు చిన్న వయసు లో ప్రధాన మంత్రి పదవి చేపట్టి భారత దేశానికి వన్నె తెచ్చే విధంగా టెక్నాలజీ ని అభివృద్ధి చేసిన వ్యక్తి ఈ రోజు మన ముందు లేకపోవడం చాలా భాదకరం అన్నారు,ఆనాడు రాజీవ్ గాంధీ గారు తీసుకొచ్చిన పథకాలు నేటికీ స్ఫూర్తి దయకం గా నిలిచాయి అన్నారు, ఇప్పుడు ఉన్న బి జె పి ప్రభుత్వం దొంగ ఓట్లతో అధికారం లోకి వచ్చింది అని బ్యాలెట్ పద్ధతి లో ఎలక్షన్ పెడితే కాంగ్రెస్ అధికారం లోకి వస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో లక్షెట్టిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పింగిలి రమేష్, మంచిర్యాల ఆర్ టి ఎ మెంబర్ శ్రీనివాస్, లక్షెట్టిపేట పట్టణ అధ్యక్షులు ఆరిఫ్,మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్, అంకతి పల్లి అధ్యక్షులు చందు,దౌడపల్లి గ్రామ అధ్యక్షులు తీర్థలా వెంకటేష్, గుండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ నాయకులు, లక్షెట్టిపేట మైనారిటీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# మానేరు జలాలకు పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్

-కుడి కాలువకు నీటి విడుదల

-ఎగువ మానేరు ప్రాజెక్ట్ లో రెండు టీఎంసీల నీరు

-హాజరైన ఎస్పీ మహేష్ బి గీతే

గంభీరావుపేట, తెలంగాణ పత్రిక ఆగస్టు - 20





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి మానేరు జలాలకు పుష్పాలు సమర్పించి పూజలు నిర్వహించారు ప్రాజెక్ట్ పూర్తి నీటి మట్టం 2 టీ.ఎం.సీ.లు కాగా, పూర్తిగా నిండింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ను కలెక్టర్, ఎస్పీ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా 50 క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు అప్పర్ మానేరు ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర వివరాలను నీటి పారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ లోకి ఎగువ నుంచి 9500 క్యూసెక్కుల నీరు వస్తుందని, అదే స్థాయిలో కిందికి వదులుతున్నామని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నీటి మట్టాన్నీ ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తూ నీటిని వదలాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్, డీఈ నర్సింగం, డి.వి.హెచ్.ఓ. రవీందర్ రెడ్డి, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# అనుమానస్పద వ్యక్తులను పట్టుకున్న నర్మాల గ్రామస్తులు

-వెండి పట్టగొలుసులు కడిగిస్తామని వచ్చిన వ్యక్తులు

-అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 20





వెండి పట్ట గొలుసులు కడియాలు కడిగి ఇస్తాము అని యూపీ (ఉత్తర్ ప్రదేశ్) నుంచి వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని అనుమానస్పద వ్యక్తులను నర్మాల గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో నర్మాల బీసీ కాలోనిలో ఓ ఇద్దరు గుర్తు తెలియని అనుమానస్పద వ్యక్తులు వెండి పట్ట గొలుసులు, వెండి కడాలు కేవలం 50 రూపాయలకే కడిగి ఇస్తామని ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఓ ఇంట్లో మగవారు ఎవరు లేని సమయంలో ఓ మహిళా కి మాయ మాటలు చెప్పి కాళ్ళకి వేసుకొని ఉన్న వెండి కడాలను తీయడంతో ఆ మహిళకు అనుమానం రావడంతో చుట్టూ ప్రక్కన ఉన్నవారికి చెబుతా అనేసరికి ఇద్దరు వ్యక్తులు పారి పోయారు.అదే సమయంలో గ్రామస్తులు చుట్టూ ప్రక్క వీధుల్లో చూసి ఇద్దరినీ పట్టుకొని వారి వద్ద ఉన్న బ్యాగుల్లో వస్తువులను బయట తీసి చూస్తే నాల్గు ఐదు రకాల కెమికల్ పౌడర్ మరియు యాసిడ్ బాటిల్ దొరకడంతో గ్రామస్తులు పోలీసులకు అప్పగించారు. ఇది ఇలా ఉంటే గత నెలలో గంభీరావుపేట మండల కేంద్రంలో సీతారాం బజారు కాలోనిలో ఇలాగే గుర్తు తెలియని వ్యక్తులు మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో కొంత మంది ఇండ్లల్లో మహిళల వద్ద వెండి పట్టగొలుసులు కడిగి ఇస్తాము అని చెప్పి వివిధ రకాల పౌడర్ మరియు యాసిడ్ తో కడిగి ఇస్తే పట్టగొలుసుల్లో 5 తులాల వరకు వెండి తక్కో వచ్చిందని పలువురు చెబుతున్నారు. వెంటనే పోలీస్ అధికారులు అదుపులో తీసుకొని విచారిస్తామని గ్రామస్తులకు చెప్పడం జరిగింది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సిన ఉంది.

## బాధిత కుటుంబాలను పరామర్శించి తక్షణ సహాయం అందించిన అడిషనల్ కలెక్టర్ లత

-ఎక్స్ గ్రేషియా నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపాదనలు

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 20



జగిత్యాల రూరల్ మండలం లోని తారక రామ నగర్ వార్డుకు చెందిన మూడు కుటుంబాలలో 2025 ఆగస్టు 17 న మహారాష్ట్రలో గల ఉద్ గిరి ప్రాంతములో బంధువుల ఇంటికి శుభకార్యంనకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో సమీపంలో గల డ్యాం గేట్లు ఎత్తడం వలన వీరు ప్రయాణిస్తున్న అట్టి కారు నీటి ప్రవాహంలో కొట్టుక పోయి,కారులో ప్రయాణిస్తున్న ఆరుగురిలో టీఆర్ నగర్ చెందిన ముగ్గురు గల్లంతై మరణించిన బాధిత కుటుంబాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లత పరమర్శించి తక్షణ సహాయం ప్రతి కుటుంబానికి మూడు వేల రూపాయలు,నిత్య అవసరం సరుకులు అందజేయడం జరిగినదని తెలిపారు.ప్రభుత్వ సహాయం ఎక్స్ గ్రేషియా నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెల్పినారు.ఈ కార్యక్రమము లో అడిషనల్ కలెక్టర్ లత, రూరల్ మండలం తహసీల్దార్ అరుణ్ కుమార్ ,మండల గిర్దావర్ భూమయ్య, శ్రీను,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరిలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

-లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ తెల్ల రవి యువసేన ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 20.



కోటగిరి మండల కేంద్రంలో బుధవారం లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ తేల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాల ఫోటోగ్రాఫర్లను ఘనంగా సత్కరించారు. ఫోటోగ్రాఫర్లను సన్మానించి వారి సేవలను కొనియాడారు ఫోటో అనేది జీవితంలో మరువలేని మరుపురాని ఘటనని కొనియాడారు ఫోటోలు జీవితంలోని ప్రతి ఘట్టాన్ని తెలియజేస్తాయని పేర్కొన్నారు సాంకేతిక రంగంలో ఎన్ని మార్పులు వచ్చినా ఫోటో అనేది తన స్థానాన్ని కోల్పోలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు మక్బూల్ లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ అధ్యక్షులు తెల్ల రవికుమార్ ప్రధాన కార్యదర్శి హనుమంతరావు పటేల్ కోయగూర్ శ్రీకాంత్ కప్ప సంతోష్ యోగేష్ చిన్న అరవింద్ గంగా ప్రసాద్ గౌడ్ డాన్ రాజు చెర్రీ గంధపు దినేష్ ఫోటోగ్రాఫర్లు పెంటయ్య చారి అనంత్ చారి తోట సాయిలు వినీత్ నవీన్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

వేములవాడ, ఆగస్టు,20, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండిరాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాట్లాడుతూ.అతి చిన్న వయసులో భారత దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి అనేక సంస్కరణలు చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అన్నారు.యువకులే దేశానికి వెన్నుముక అని వారి ఓటు హక్కును 21 నుండి 18 సంవత్సరాల కుదించి యువకులను దేశ భవిష్యత్తు నాయకులను ఎన్నుకునే అవకాశం కల్పించారు.ఐటీ రంగంలో అనేక సంస్కరణలు చేసి మొట్టమొదటగా ఐటీని భారతదేశానికి పరిచయం చేసి దేశ భవిష్యత్తును మరో స్థాయికి తీసుకెళ్లారు. వ్యవసాయ రంగంలో కావచ్చు విద్యారంగంలో కావచ్చు ఉపాధి కల్పనలో కావచ్చు ఆయన చేసిన సంస్కరణలు నేటికి అలానే ఉన్నాయి అన్నారు. వారి బాటలోనే నడుస్తూ వారి ఆశయాలను సాధిస్తాము అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు దత్త కుమార్, పాలకుర్తి పరశురాం, వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్, షేక్ సాబీర్, చెరుకు శంకర్, కత్తి కనకయ్య, స్రవంతి, మానుపాటి పరశురాం, చీకొట్టి నాగరాజు, విద్యాసాగర్, సల్మాన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఇందిరా భవన్ లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు

**-పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మన్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 20

ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులను అరికట్టడానికి దేశంలో పార్టీ ఫిరాయింపు చట్టాన్ని రూపొందించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ.దేశంలోని కోట్లాదిమంది నిరుద్యోగ యువత ఆధారపడుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని కల్పింప చేయడానికి ఆనాడే శ్యాం పిట్రోడ ను సలహాదారుడి గా నియామకం చేసుకొని నాంది పలకడం జరిగింది.అదేవిధంగా దేశ నిర్మాణంలో యువతకు ప్రాధాన్యత కల్పింప చేయబడే విధంగా 21 సంవత్సరాల వరకు ఉన్న ఓటు హక్కును 18 సంవత్సరాలకు కుదింపు చేసి 18 సంవత్సరాల ప్రతి యువకుడు దేశ నిర్మాణంలో పాత్ర వహించే విధంగా మార్పు తీసుకురావడం జరిగింది అంటే రాజీవ్ గాంధీఅని చెప్పక తప్పదు.రాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి ఉండే విధంగా ఆనాటి నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ విలువలను అనుగుణంగా ప్రజాస్వామ్య హక్కులు నిలబెట్టే విధంగా పార్టీ ఫిరాయింపులను అరికట్టడం కొరకు దేశంలో పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని రూపొందించి ఏ పార్టీకి ఎంపికైనటువంటి అభ్యర్థి అదే పార్టీలో కొనసాగే విధంగా పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని 1985లో రాజీవ్ గాంధీ రూపొందించి దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టడం జరిగింది.బలహీన వర్గాలకు స్థానిక



సంస్థలలో 33 శాతం ఆనాడు రిజర్వేషన్ సౌకర్యం కల్పింప చేయబడే విధంగా మహిళలకు ప్రాధాన్యత కల్పింప చేయబడే విధంగా చట్టంలో మార్పులు చేసినటువంటి ఘనత రాజీవ్ గాంధీ గారికి దక్కుతుంది.అటువంటి మహాత్ముడు ప్రపంచ శాంతిని కోరడంలో భాగంగా శ్రీలంక మన పోరుగు దేశంలో శాంతిని నెలకొల్పాలని తపనతో తీసుకున్న చర్యలతో ఏ విధంగా కలుస్తాను ఉగ్రవాదులు ఆనాడు ఇందిరా గాంధీని బలి తీసుకోవడం జరిగిందో అదే విధంగా శ్రీలంక ఉగ్రవాదులు రాజీవ్ గాంధీని బలి తీసుకోవడం జరిగింది.అటువంటి త్యాగ మూర్తులు మనకు ఆదర్శం కావడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గర్వపడాలి.ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ఆశయాలను కార్యరూపం దాల్పింపచేయడమే మన వంతు బాధ్యత భావించాలి.రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అపాయం ఉన్న లెక్కచేయకుండా దేశ సమగ్రతకు సమైక్యతకు దేశం కోసం రాజీవ్ గాంధీ గారు చేసిన సేవలు మరువలేనిది.రాజీవ్ గాంధీ ప్రపంచ దేశాలలో భారతదేశం కూడా అగ్రగామిగా ఉండాలని కంప్యూటర్ యుగం సాఫ్ట్ వేర్ యుగం గొప్పగా భారతదేశం ప్రపంచ దేశాలకు దీటుగా రాణిస్తుంది అంటే ఆనాడు రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు గొప్ప ఆలోచనతోని కంప్యూటర్ యుగం యొక్క వ్యవస్థను సంస్కరణ చేయడం జరిగింది సాఫ్ట్ వేర్ యొక్క వ్యవస్థను అప్పుడే గుర్తించారు. రాబోయే రోజులలో భారతదేశ దేశాలకు దీటుగా ఉండాలని అదేవిధంగా కమ్యూనికేషన్ వ్యవస్థ ఆ కమ్యూనికేషన్ వ్యవస్థతో భారతదేశం అగ్రగామిగా ఉన్నది.ఈరోజు గ్రామీణ ప్రాంతం స్థానిక ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచ్ లకు పూర్తిగా అధికారాలు ఉండాలి కేంద్రం ద్వారా వచ్చే నిధులు నేరుగా గ్రామపంచాయతీ వరకు నిధులు నేరుగా వెల్లాలని చట్టాన్ని చేసి అధికారమిచ్చిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ.బిఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ద్వారా 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ.ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివి ఆరోజు భారీ నీటిపారుదల ప్రాజెక్టులు భారతదేశ ప్రజలకు రైతాంగానికి గొప్ప గొప్ప ప్రాజెక్టులు శ్రీశైలం ,శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులు రూపకల్పన చేసిన గొప్ప నాయకులు.రాజీవ్ గాంధీ యువతకు ఆదర్శంగా కంప్యూటర్ వ్యవస్థను ఇతర దేశాలకు దీటుగా భారతదేశం ఉండే విధంగా రూపకల్పన చేశారు.అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉండే విధంగా రాజీవ్ గాంధీ ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో గల్లంతై మరణించిన కుటుంబాలను పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 20

జగిత్యాల పట్టణంలోని టిఆర్ నగర్ 47,48 వ వార్డులకు చెందిన హసీనా,సమీనా,ఆఫ్రిన్ మహిళలు మహారాష్ట్ర నుండి తిరిగి వస్తుండగా ఉద్గిర్ జిల్లా కేంద్రం సమీపంలో వరదల్లో గల్లంతు అయి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దైవ దర్శనాలకు వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం అన్నారు. మరణించిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే సహాయంతో పాటు ముఖ్యమంత్రి తో మాట్లాడి ఆర్థిక సహాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటాం భవిష్యత్తులో కూడా ఈ కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.బాబుకు మెరుగైన వైద్యం అందిస్తాం అని తెలిపారు.మరణించిన కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం. వారు చిరు వ్యాపారాలు చేసుకోవడానికి మైనార్టీ వెల్ఫేర్ నుండి రుణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.మరో మహిళ ఆచూకీ కోసం అక్కడి అధికారులతో మాట్లాడి తొందరలోనే ఆ మహిళ ఆచూకీ కూడా తెలిసే విధంగా చర్యలు చేపడతామని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి కుటుంబాలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా రవి,తిరుపతి సిరాజ్ ,నాగేంద్ర తదితర నాయకులు ఉన్నారు





# జీవో 49 ని వెంటనే రద్దు చేయాలి

**-సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సత్యాగ్రహ దీక్షకు మద్దతు**

**-మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్**

తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి.

జీవో 49 వెంటనే రద్దు చేయాలని నూకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్ అన్నారు బుధవారం నిరవధిక సత్యాగ్రహ దీక్ష చేపట్టిన సిర్పూర్ కాగజ్ నగర్ బిజెపి ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వై కృష్ణకుమారి. అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి. జిల్లా కార్యదర్శి జైపూర్ నవీన్ గౌడ్ మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రజాభిప్రాయాన్ని




తీసుకోకుండా, శాస్త్రీయమైన పద్ధతిని అనుసరించకుండా, ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మే 30న తడోబా రిజర్వు ఫారెస్ట్ ను కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుతూ కొమరం భీం అసిఫాబాద్ జిల్లా, కాగజ్ నగర్ పరిధిలోని 334 గ్రామాలను రిజర్వు ఫారెస్ట్ గా పేరుకొంటూ అక్రమంగా తీసుకువచ్చిన జీ.ఓ.నెంబర్ 49 కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు నిరవధిక నిరహార దీక్ష చేపట్టిన సిర్పూర్ కాగజ్ నగర్ బిజెపి ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు కొమరం భీం పోరాట స్ఫూర్తితో పార్టీలు ప్రజాసంఘాలు 49 జీవో రద్దు కోసం పోరాటాలు కొనసాగించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగొచ్చి జీవో నెంబర్ 49 ను రద్దు చేసేంతవరకు బిజెపి పోరాటం సాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాకు దెబ్బ జిల్లా అధ్యక్షులు కోండ్ర మనోహర్ గౌడ్. జిల్లా కార్యదర్శి సమీర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడి లో బీజేపి ,కాంగ్రెస్ పార్టీ నాయకుల "బస్తీమే" సవాల్

**-సై అంటే సై అంటున్న ఇరు పార్టీల నాయకులు**

వాంకిడి, ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో డబ్బులు తీసుకున్నట్లు బిజెపి నాయకులు చేసిన నిరాధారమైన ఆరోపణలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ ఖండించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మంగళవారం విలేకరుల ఏర్పాటు చేసిన సమావేశంలో నారాయణ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల విషయం లో అవకతవకలు జరిగినట్లు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడి చేస్తామని సవాలు విసిరిన మండల బిజెపి పార్టీ నాయకులు ఇంతవరకు పార్టీ కార్యాలయంలో రాకుండా భయపడి పత్తకు



లేకుండా పారిపోయారని చురుకలు అంటించారు.ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకలు జరిగినట్లు నిజమైతే కాంగ్రెస్ పార్టీ నాయకులందరు తమ ముక్కును నేలకు రాస్తమని, ఒకవేళ అర్హులైన లబ్ధిదారులకే మంజూరు చేసినట్లు రుజువైతే బిజెపి పార్టీ నాయకులు కూడా తమ ముక్కును నేలకు రాస్తారా? అని ఘాటుగా ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేక మండల బిజెపి నాయకులు తమ పై బురద జల్లు తున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని, దమ్ము ధైర్యం ఉంటే చర్చకు ఎక్కడ రావాలో తెలపాలని బిజెపి నాయకులకు నారాయణ సవాల్ కు ప్రతి సవాల్ విసిరారు. సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మెంగాజీ, వాంకిడి మాజీ ఉప సర్పంచ్ సల్వట్ కర్ పెంటు, పట్టణ అధ్యక్షులు అనిల్ , జాడే సోమ ,రమేష్, పాండు మరియు కృష్ణ ఉన్నారు.

# కల్లూరులో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

కల్లూరు, ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)



కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ఆధ్వర్యంలో కీర్తిశేషులు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పుట్టినరోజు వేడుకలను బుధవారం కల్లూరు మెయిన్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, ఆళ్లకుంట నరసింహారావు, ఉస్మాన్, భూక్య శివ నాయక్, నోటి కృష్ణారెడ్డి, మట్టా రామకృష్ణ, ధారా రంగా, తురాబ్ అలీ, యనమల రాము, పొన్నూరు వెంకటేశ్వరరావు, దామాల సురేష్, బాజీ, మురళి నాయుడు, ఉబ్బన రాంబాబు, దామాల రాంబాబు, బొల్లం ఉపేందర్, పసుపులేటి శ్రీనివాసరావు, టి పుల్లాచారి,బుర్రి వీరయ్య, బానోతులాల్ సింగ్, అప్పిరెడ్డి, భూక్య కృష్ణ, నాగిరెడ్డి, సయ్యద్ బాజీ తో పాటు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు విరివిగా పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలను వేధిస్తోన్న నిధుల కొరత

కల్లూరు ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)




గ్రామపంచాయతీలను వేధిస్తోన్న నిధుల కొరత సర్పంచుల పదవీకాలం ముగిసి రెండేళ్లు కావొస్తుండటంతో గ్రామ పంచాయితీ బిల్లులు పేరుకుపోయాయి. దీంతో గ్రామ పంచాయతీలను నిధుల కొరత వేధిస్తోంది. కొత్త సర్పంచులు వచ్చాకే కేంద్ర ఆర్థిక సంఘం నుంచి పంచాయతీలకు నిధులు రిలీజ్ అవుతాయి. దీంతో కాంట్రాక్టర్లు గ్రామాలకు శానిటరీ, ఇతర సామగ్రి పంపిణీ చేసేందుకు నో చెబుతున్నారు. ఇప్పటికే రూ.కోట్లలో బిల్లులు రావాల్సి ఉందంటున్నారు. అటు బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికల ప్రక్రియ ఆలస్యమవుతోంది.

# కోటిలింగాల గోదావరి ఉధృతను పరిశీలించిన స్థానిక కాంగ్రెస్ నాయకులు, అధికారులు

**-ఆలయ కమిటీ అధ్యక్షులు పుదారి రమేష్**



వెల్గటూర్ ఆగస్టు 20(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లురీ లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం గోదావరి వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున తగిన జాగ్రత్తలు ఏర్పాటు చేసి పరిశీలిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు గోదావరిలోకి స్నానాలకు వెళ్లే భక్తులకు జాగ్రత్తలు, తగుసూచనలు ఇస్తున్న అధికారులు,పోలీస్ శాఖ పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసినారు గజ ఈతగాళ్లు మిగతా సిబ్బందిని నియమించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల రెవెన్యూ అధికారి రాంపల్లి శేఖర్,ఎంపిడిఓ కృపాకర్,స్థానిక ఎస్సై ఉమా సాగర్,వెల్గటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, వెల్గటూరు ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గొల్ల తిరుపతి, ఈఓ కాంత రెడ్డి,మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి,గంద్ర శ్రీకాంత్ రావు,బందెల ఉదయ్ గౌడ్,మెరుగు నరేష్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఆలయ కమిటీ డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు సోమిశెట్టి రమేష్,గాజుల విజయ్ గౌడ్,గెల్లు శ్రీనివాస్,మేకల సంతోష్,ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# బోధన్ లో 23న ఎమ్మార్పీఎస్ సన్నాహక సభ విజయవంతం చేయండి

**-ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచిరాం పిలుపు**

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 20.



బోధన్ లోఈనెల 23 న నిర్వహించనున్న దివ్యాంగులు, వికలాంగులు, వృద్ధులు, వితంతులు బీడీ కార్మికులు గీత కార్మికులు పెన్షన్ పెంపు కొరకై పింఛన్ దారులందరు, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సన్నాహక సభను విజయవంతం చేయగలరని ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సోంపూర్ పోచిరాం కోరారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరైతున్నారని సోంపూర్ పొంచిరాం ఒక ప్రకటనలో తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

కామారెడ్డి టౌన్, ఆగస్ట్ 20 ( తెలంగాణ పత్రిక )



స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించడం జరిగినది అనంతరం నిజాంసాగర్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల లేసి నివాళులు అర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడినారు ఈ సందర్భంగా 18 సంవత్సరాలకు ఓటు హక్కు అని కంప్యూటర్ రంగంలో కూడా యువతను ముందుకు తీసుకురావాలని ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలు చేపట్టిన మహా నాయకుడు అదే విధంగా ఆయన చేసిన సేవలను కొనియాడడం జరిగింది కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్లరాజు, కామారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్, బట్టు మోహన్, జమీల్, చింతల రవీందర్ గౌడ్, పాత శివ కృష్ణమూర్తి, తేజపు ప్రసాద్, జొన్నల నర్సింలు, లడ్డు, అన్వర్ హైమద్, షేరు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, గోసంగి సత్యం, పున్న రాజేశ్వర్ మాజీ గ్రంధాలయం చైర్మన్, భూమని బాలరాజ్, అజీజ్, అతిక్, కిరణ్, లక్కపతిని గంగాధర్, సలీం, యూనోస్, సిద్ధికి, జమీల్, హరికిషన్ గౌడ్, దోమకొండ శ్రీనివాస్, సిరాజుద్దీన్, పెద్ది శ్రీనివాస్, లింగపూర్ ప్రసాద్, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

పాలకుర్తి,తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవానికి పునాది వేసిన నేత అని, ఐటీ రంగానికి బాటలు వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. ఆయన అమలు చేసిన పథకాలు గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల అభ్యున్నతికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన ఆయన పంచాయతీ రాజ్ వ్యవస్థను బలపరిచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకట చారి, యువజన పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్, నాయకులు జలకం శ్రీనివాస్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి, కల్లూరి కుశాల్, ముద్దసాని సురేష్, జంజీరాల మనోహర్, జలీల్, వెలుగు మహేశ్వరి, పంజా కల్పన, బిజ్జాల అనిల్, జలగం వెంకన్న, యశోద, మహంకాల దుర్గేష్, జాటోత్ రమేష్ నాయక్, నడిగడ్డ మధు, నడిగడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 22 నుండి ఉపాధి పనుల జాతర

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)



జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రతి కూలికి ఈజీఎస్ పనుల ద్వారా ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని జన్నారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఏపీవో రవీందర్ అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఉపాధి పనుల జాతరపై బుధవారం జన్నారం ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్ అధికారులు,సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో కూలీలకు ఉపాధిని కల్పించేందుకు ఆగస్టు 22 నుండి ఉపాధి పనుల జాతర ప్రారంభమవుతుందని వారు వివరించారు.

## కన్నతల్లె కసాయిగా మారిందా...?

-తల్లి చేతిలోనే ముగిసిన రెండు పసి ప్రాణాలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 20:



జన్మనిచ్చిన తల్లే రక్షణగా ఉండాలి. కానీ బాచుపల్లి పరిధిలో తల్లే ప్రాణహంతకిగా మారింది. లక్ష్మీ అనే మహిళ తన ఎనిమిది నెలల పసిబిడ్డను, మూడేళ్ల చిన్నారిని ఇంటి ముందు ఉన్న సంపులో పడేసి హతమార్చిన హృదయ విదారక ఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. లక్ష్మీ అనే మహిళ తన స్వంత పిల్లలను సంపులో పడేసి ప్రాణాలు తీసింది. ఎనిమిది నెలల బిడ్డ, మూడేళ్ల చిన్నారిని నిర్దాక్షిణ్యంగా సంపులో పడేసిన తల్లి, అనంతరం తాను కూడా ఆత్మహత్యాయత్నం చేసింది. స్థానికుల సమాచారం మేరకు బాచుపల్లి పోలీసులు అక్కడకు చేరుకుని చిన్నారుల మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యాయత్నం చేసిన తల్లిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషాదకర ఘటనకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# యూరియా కోసం అన్నదాత తిప్పలు ఎన్నాళ్లు



-లిస్టుల పేరుతో ట్విస్టులు వారం రోజులుగా రాని పేర్లు..

-పట్టించుకోని అధికారులు..

-ఆందోళన చెందుతున్న రైతన్నలు..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 20( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా 26 గ్రామాలను రైతన్నలు యూరియా బస్తాలు దొరకక, 15 రోజులుగా అల్లాడుతున్న, వ్యవసాయ అధికారులు వారం రోజుల క్రితం చల్లూరు సొసైటీ గోదాంకు



ఒక లోడు బస్తాలు పంపించగా, అన్నదాతల మధ్య గలాట జరిగి, ఘర్షణ వాతావరణం ఏర్పడింది. అలాగే నర్సింగాపూర్ గ్రామంలో వారం రోజుల క్రితం రోడ్డుపైన ధర్నా చేసిన రైతన్నలను మభ్యపెట్టి, లిస్టుల పేరుతో తికమక పెట్టి, రైతులు ఆగం చేస్తూ, కాలయాపన చేస్తున్నారు. మళ్లీ మంగళవారం సాయంత్రం లోడు రాగా, బుధవారం ఉదయం మళ్లీ లిస్టుల పేరుతో, తీసుకున్న వారే తీసుకుంటున్నారంటూ.. రైతుల ఆరోపిస్తూ, వారం



రోజులు గడుస్తున్న మా పేర్లు ఎందుకు రాలేదు అంటూ, సొసైటీ అధికారులపై, వ్యవసాయ శాఖ అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. గత ప్రభుత్వంలో లేని యూరియా లోటు , ఈ ప్రభుత్వం లో ఎందుకు వచ్చిందని ప్రశ్నిస్తూ, టోకెన్ పేరుతో టోకరా వేస్తూ, ఆధార్ కార్డుల పేరుతో ఇష్ట రాజ్యాంగ యూరియాను అమ్మకం చేస్తున్నారని, కనీసం వారం రోజులు తిరిగిన ఒక యూరియా బస్తా కూడా రాలేదని, లిస్టులో నా పేరు ఏమైందంటూ రైతులు ఆందోళన చెందారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు మేల్కొని, వ్యవసాయ అధికారులు మేల్కొని, సొసైటీ అధికారులు, చైర్మన్ చొరవతో సన్న కారు, చిన్న కారు రైతులకు సరిపడ యూరియా పంపిణీలో సహాయ పడాలని మండల రైతుల కోరుతున్నారు.

## పాలవాగు గ్రామస్థుల కళ నెరవేరే.....మా జిల్లా కలెక్టర్ కరుణించే

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 20 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం సిరికొండ మండల లోని కుంటాగూడ గ్రామపంచాయతీ కి అనుబంధ గ్రామం పాలవాగు గ్రామానికి ప్రభుత్వ పాఠశాల గుర్తింపు వచ్చింది అని కాంగ్రెస్ నాయకులు అలాగే గ్రామ పంచాయతీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో అంగన్వాడీ సెంటర్ కూడా రాబోతుంది. గత వారం కింద జిల్లా కలెక్టర్ ని కలిసి మా గ్రామంలో చిన్న పిల్లలు ఉన్నారు. కాని చదువు పిస్తా మంటే బడి లేదు. మాస్టారు లేదు గతం ఎన్నో సార్లు పాలవాగు గురించి ఎన్నో సార్లు వివిధ దిన పత్రిక లల్లో బడి గోస వచ్చింది కాని గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు మేమున్నాం అని సిరికొండ యువజన సంఘము (యువసేన) స్వంతంగా రేకుల షెడ్డు వేసి



ఒక వాలంటీర్ ఏర్పాటు చేసింది వారికి ధన్యవాదములు, మరియు ఇచ్చోడా సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ శంకర్ నాయక్ కొన్ని రోజులు బడికి తోడ్పాటు అందిచడం జరిగింది కాని ప్రభుత్వం తరపున ఏమి స్పందన లేక పోవడం వలన గ్రామస్తులు మరియు సిరికొండ మాజి జడ్పీటీసీ కుంరం చంద్రకళ-రఘురామ్, మరియు రిమ్మ మాజి సర్పంచ్ అనిల్ ఆధ్వర్యంలో సిరికొండ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇమామ్ మరియు కుంటాగూడ గ్రామ పంచాయతీ ప్రజలు జిల్లా కలెక్టర్ మాకు పిల్లలు ఉన్నారు. కాని బడికి గుర్తింపు లేదు కావున మ ఆదివాసీ గూడాల పై శ్రద్ధ చూపి మాకు పాఠశాల మంజూరు చేయాలనీ అంగన్వాడీ సెంటర్ నెలకొల్పలని మెమోరాండం సమర్పించినము అప్పుడే జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షి షా పెద్ద మనుసుతో మీకు తొందరగా మీకు మీ గ్రామానికి ప్రభుత్వ పరంగా గుర్తింపు కోడ్ తెప్పించి మీకు పాఠశాల వచ్చేటట్టు హామీ ఇచ్చినా 15 రోజుల లో మాకు బుధవారం రోజు ఆనందకర విషయం అధికారులు ద్వారా చేరావేసినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదములు మా మండలప్రజల తరపున.

# భూమి కబ్జా యత్నం.. ఎస్టీ రైతు ఆవేదన

-హుస్సేన్ నాయక్‌ను కలిసిన వెల్లికట్టే గ్రామ రైతు బాబురావ్

పాలకుర్తి, తొర్రూరు (తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెల్లికట్టే గ్రామ శివారులో రెండు ఎకరాల భూమిపై కబ్జా ప్రయత్నం జరుగుతోందని పెద్దమంగ్య తండాకు చెందిన రైతు జాటోతు బాబురావ్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నంబర్ 185/సి/3/2 లోని రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి, పట్టాదారు పాస్‌బుక్ కూడా పొందానని ఆయన తెలిపారు. తన భూమిలోకి అనుమాండ్ల రాంరెడ్డి, బిళ్ళ యాదిరెడ్డి, అలమంచ శ్రీనివాసరెడ్డి, కందుకూరి కృష్ణమూర్తి, శ్రీరామ్ ప్రవీణ్, తుమ్మ శిరీష, రాధ తదితరులు సర్వే



నంబర్ 162, 168లో ప్లాట్లు కొనుగోలు చేశామని చెబుతూ తన భూమిలోకి అక్రమంగా ప్రవేశించారని ఆరోపించారు. నా భూమిపై సివిల్ కేసు తొర్రూరులో పెండింగ్‌లో ఉండగానే, వారు కబ్జా ప్రయత్నాలు చేస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవు. కబ్జాదారుల నుంచి నా భూమిని రక్షించండి.. న్యాయం చేయండి అంటూ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ ను వేడుకున్నారు. నా భూమిని కబ్జా చేసిన వారిపై కేసు చేయాలని బాధితులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జె. బద్రు, జే. శ్రీను, జె.లచ్చిరాం, జె.నారన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆధారాలను బట్టి కేస్ ఫైల్ చేశాం.... తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్

తొర్రూరు మండలం వెలికట్టె గ్రామ శివారులో సర్వేనెంబర్ 168 భూమి ప్లాట్లుగా చేయబడి కొన్నట్టుగా గత ఏడు సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్ పత్రాలు, నాలా పన్ను పత్రాలు ఆధారాలు అనుమాండ్ల రామ్ రెడ్డి తదితర వ్యక్తుల దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నందున జాటోత్ బాబురావు వాళ్ల మీద కేసు ఫైల్ చేసినట్టుగా తెలిపారు.

## సోనాల మండల కేంద్రంలో గ్రంథాలయ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించినా

-గ్రంథాలయ జిల్లా చైర్మన్ మల్లెపూల నరసయ్య

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 20 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం సోనాల మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి అని గ్రంథాలయ చైర్మన్ కి ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్ అదేవిధంగా సోనాల మండాల నాయకులు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి అన్న విన్నపం మేరకు బుధవారం రోజునా సోనాల మండల కేంద్రంలో గ్రంథాలయ ఏర్పాటుకై స్థల పరిశీలన కోసం వచ్చి స్థలాన్ని పరిశీలించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొందర్లోనే నిధులు కేటాయించి సోనాల మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలు వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఆర్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి నాయకులు గాజుల పోతన్న, బత్తుల రమేష్, కసిరె పోతన్న, పోశెట్టి, జుంగాల భోజన్న, అమృత్ రావు, అనిల్, వినోద్, ఇస్రు పటేల్ , రాము , బాపూరావు, మాధవరావు పటేల్, రాందాస్,గంగాధర్, చెట్ల పెల్లి సుదీర్, జ్ఞానేశ్వర్, ముండే శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ రజిత

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగష్టు 20



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత గాంభిరావుపేట మండలంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం-2 ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో అందించే ప్రజా ఆరోగ్య సేవలపై అడిగి తెలుసుకుంటూ, గర్భిణీ స్త్రీల నమోదు మరియు వారికి అందించే టీకాలపై, చిన్నారి0-5 సంవత్సరాల పిల్లలకు అందించే టీకాలపై రికార్డులను పరిశీలించి, ఇంటింటి సర్వే ద్వారా గర్భిణీ స్త్రీల నమోదును టీకాలు వెయ్యకుండా ఉన్న పిల్లలను గుర్తించి, వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతను పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి సకాలంలో టీకాలు అందించాలని, జ్వరాల నివారణలో డ్రై డే నిర్వహించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ ఎన్ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ సంపత్ కుమార్ మరియు ఇన్నిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామకృష్ణ , డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన సిరికొండ కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 20 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం సిరికొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోధఫ్ నడిపి గంగన్న, బోధఫ్ నర్సింలు, సూర్యవంశీ రవి, ఎస్ కె మేమూద్ బుధవారం రోజునా అధికార కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఒరగంటి పెంటన్న, ఎండి ఇక్బాల్, తోకల చందు, బియ్యల మల్లేష్, జింక లక్ష్మణ్, ఒరగంటి లస్మాన్న, తోకల నర్సయ్య, ఆశరబ్ ఈషా తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## నిబంధనలు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు



వేములవాడ రూరల్, ఆగస్టు, 20 తెలంగాణ పత్రిక.

గణేష్ మండపాల వద్ద పోలీస్ శాఖ వారి అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. డి జే నిర్వాహకులకు వేములవాడ రూరల్ ఎస్ అంజయ్య సూచనలు. వేములవాడ రూరల్ మండల పరిధిలోని డి.జే యజమనులతో సమావేశం నిర్వహించి ఎస్ ఐ వారికి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ అంజయ్య మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన ,యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ,శోభయత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని,అధిక శబ్దాలు చేసే డి.జే ల వలన చిన్న పిల్లలు,విద్యార్థుల చదువుకు,వృద్ధులు ఆరోగ్యనికి ఇబ్బంది కలుగుతుంది అని ప్రజలు శాంతి యుత వాతావరణం లో భక్తి శ్రద్దలతో వినాయక చవితి జరుపుకోవాలి అని కోరారు.

## అడవులను కాపాడుకుంటేనే మనిషికి భవిష్యత్తు



జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)

అడవులను వన్యప్రాణులను కాపాడుకుంటేనే మనిషికి భవిష్యత్తు ఉంటుందని జన్నారం మండలం అటవీశాఖ ఎఫ్డిఓ రామ్మోహన్ అన్నారు. బుధవారం జన్నారం మండల కేంద్రంలోని ఎఫ్డిఓ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జన్నారం మండలంలోని అడవిలో అనేక వన్యప్రాణులు, పక్షులు ఉన్నాయన్నారు. వాటి రక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు. ప్రకృతి సమతుల్యతకు, భవిష్యత్తుకు ముఖ్య పాత్రలను పోషిస్తాయి అన్నారు. అడవులను వన్యప్రాణులను అటవీ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అడవులకు వన్యప్రాణులకు నష్టం చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తుకు దారి అడవులేనని వాటిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## యూరియా కొరత లేదు - అసత్య ప్రచారాలు నమ్మొద్దు

-మండల వ్యవసాయ అధికారి భాస్కర్

పెద్దపల్లి ప్రతినిధిఆగష్టు 20(తెలంగాణ పత్రిక)

రైతులకు యూరియా కొరత లేదనీ,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదనిమండల వ్యవసాయ అధికారి భాస్కర్ వెల్లడించారు పోత్కాపల్లి లో నీ పాక్స్ కేంద్రం లో యూరియా బస్తాల పంపిణీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలం లో యూరియా కొరత లేదని, అసత్య ప్రచారాలు నమ్మొద్దు అని తెలిపారు. మండలం ఈ వానకాలం సీజన్ కి సుమారుగా 1700 మెట్రిక్ టన్నుల యూరియా (38 వేల యూరియా బస్తాలు సుమారు గా) సరఫరా చేశామని తెలిపారు. ప్రతి రోజు ప్రభుత్వ ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో యూరియా స్టాక్ వస్తుందని తెలిపారు. ఇంకా మన మండలం కి రావాల్సిన స్టాక్ విడతలవారీగా వస్తుందని మండలం లో పోత్కాపల్లి పాక్స్ , కొలనూర్, గుంపుల, గూడెం, ఓదెల , పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామాల్లోని ప్రైవేటు దుకాణాల్లో యూరియా నిల్వలు అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. రైతు సోదరులు, అవసర మేరకు



యూరియా బస్తాలు తీసుకోవాలని సూచించారు. కొందరు, సామాజిక మాధ్యమాల్లో యూరియా కొరత ఉందని ఆధారాలు లేని పోస్ట్ లు పెట్టీ రైతులను అయోమయానికి గురిచేస్తున్నారు. అందువలన రైతులు యూరియా దొరకదేమో అని మూడు దఫాల కి సరిపడ యూరియా కొరకు చూస్తున్నారని, అలా యూరియా లేదు అని ఆధారాలు లేని అసత్య ప్రచారాలు చేసే వారి పై అధికారులు దృష్టి పెడుతున్నామని తెలిపారు. ఈ రోజు పోత్కాపల్లి పాక్స్ లో 1334 బస్తాలు రైతుల అవసరనిమిత్తం అందుబాటు లో ఉంచి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు మూడవ దఫా యూరియా ను



నానో యూరియా రూపం లో పిచికారి చేసుకోవాలని మోతాదు కి మించి యూరియా వాడకం వలన చీడ పీడలు పెరిగి ,పంట దిగుబడి తగ్గడం తో పాటు భూ సారం దెబ్బ తిని భవిష్యత్ తరాలకు సారవంతమైన భూములు అందించ లేమని తెలిపారు. మన మండలం కి కేటాయించిన యూరియా బస్తాలు మండల రైతు సోదరులు మాత్రమే వినియోగించుకోవాలి అని ఈ సందర్భంగా తెలిపారు. బంధువుల కొరకు ఇతర జిల్లాలకు యూరియా బస్తాలు తీసుకువెళ్లే వారిపై దృష్టి పెట్టామని తెలిపారు.

## ఉమ్మడి అదిలా బాదు జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఘనంగాస్వాగతం పలికిన ఎమ్మెల్యే కోవలక్ష్మి

తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి..

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఘనంగా సన్మానించారు. ఆసిఫాబాద్ పట్టణ కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేష్ దొత్రే అధ్యక్షతన వరదలపై సమీక్షా సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు , ఎమ్మెల్యే కోవ లక్ష్మి , ఎమ్మెల్సీ దండే విఠల్ వివిధ శాఖల అధికార యంత్రాంగం పాల్గొన్నారు. తొలిసారిగా ఆసిఫాబాద్ కి విచ్చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి,మంత్రి వర్యులు జూపల్లి కృష్ణరావు ని, ఎమ్మెల్యే కొవ లక్ష్మి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేశారు.

**మరదలు నష్టాలపై అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన మంత్రి**

వరదల నష్టాలపై జరిగిన సమీక్షా సమావేశంలో బాధితులను, రోడ్లు, బ్రిడ్జి లపై తక్షణమే పనులు మొదలు పెట్టాలని, దెబ్బతిన్న పంటలకు రైతులకు



వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని మంత్రి గారికి ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ మా నియోజకవర్గంలో ఇటీవల వచ్చిన వరదల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నష్టం అంచనాలకు మించి ఉంది. వ్యవసాయ భూములు వరద నీటిలో మునిగిన పొలాల విస్తీర్ణాన్ని కొన్ని వందల ఎకరాలు పత్తి పంటలు పూర్తిగా నెలమట్టం భారీ నష్టం వాటిల్లింది. సారవంతమైన మట్టి కొట్టుకుపోయిన వివరాలను కూడా ప్రస్తావించి, భవిష్యత్తులో వ్యవసాయానికి ఇది



ఎలా ఇబ్బందికరంగా ఉంటుందో వివరించారు. వరదల వల్ల కొట్టుకుపోయిన ప్రధాన రహదారులు, గ్రామీణ రోడ్ల గురించి వివరిస్తారు. "గ్రామాలను జిల్లా కేంద్రంతో కలిపే ప్రధాన రోడ్లు దెబ్బతినడం వల్ల రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోయింది. నదులు, వాగుల మీద ఉన్న వంతెనలు కొట్టుకుపోవడం వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దీపక్ తీవరి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ద శుక్లా, ఎస్పీ కాంతి లాల్ పాటిల్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన జూపల్లి భాస్కరరావు, ఉప్పల వెంకటేష్

తెలంగాణ పత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో ఇటీవల కాలంలో ఎర్ర లింగమ్మ, మరియు మాడుగుల ముత్తయ్య, ఎల్లేటి పద్మ మరణించడం జరిగింది. మరణించిన ముగ్గురి కుటుంబాలకు వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు ప్రతి కుటుంబానికి 5000 ఉప్పల వెంకటేష్ మూడువేల రూపాయల చొప్పున మరణించిన ముగ్గురి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు మృతి చెందిన కుటుంబాలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన ఎప్పుడు అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మరణించిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## వెలగపూడి శివరాం ప్రసాద్ మృతి

- మాజీ ఎంపీ నామ సంతాపం

-వెలగపూడి సురేందర్ తో ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక ఆగస్టు 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



సీనియర్ రాజకీయ నాయకులు, మార్క్ ఫైడ్ మాజీ డైరెక్టర్ వెలగపూడి శివరాం ప్రసాద్ మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్షనేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆయన కుమారుడు వెలగపూడి సురేందర్ కు నామ ఫోన్ చేసి మాట్లాడి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ లో ఉన్న నాటి నుండి వెలగపూడి తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. రాజకీయ జీవితం లో వెలగపూడి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే వారని కొనియాడారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వీణవంకలో ఘనంగా సామూహిక వనభోజనాలు



వీణవంక ప్రతినిధి, ఆగస్టు 20( తెలంగాణ పత్రిక)



వీణవంక మండల కేంద్రంలో శ్రావణమాస సందర్భంగా వన భోజనాల కార్యక్రమాన్ని సామూహికంగా గ్రామంలోని గొల్ల కులస్తులు, గౌడ కులస్తులు, ముదిరాజులు సామూహిక వనభోజనాలను కుటుంబ సమేతంగా వెళ్లి, కన్నుల పండుగ గా జరుపుకున్నారు. గ్రామ పొలిమేరలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ముందు పుట్ట ప్రాంగణం వద్ద, గ్రామ దేవతలైన అమ్మవార్ల ప్రతిరూపాలుగా ఏడు గద్దెలు వేసి, గ్రామసుబిక్షం కొరకు కుటుంబ సమేతంగా కదిలి వచ్చి, ఏడుగురు అమ్మవార్ల గద్దెలను పసుపు, కుంకుమ తో అలంకరించి, పూలు వేసి, అగరవత్తులు వెలిగిస్తూ, ధూపం వేస్తూ, ఉల్లిగడ్డలు, పప్పు బెల్లం నైవేద్యం సమర్పిస్తూ, అమ్మవారి ప్రతిరూపాలుగా గుడ్డ లతో తయారు చేసిన చిలుకలను అమ్మవారికి సమర్పిస్తూ, యాదవులు, గౌడ కులస్తులు టెంకాయలు కొడుతూ, మొక్కలు చెల్లించుకున్నారు. అమ్మవార్లకు యాట పిల్లలను బలి ఇచ్చారు. అనంతరం కుటుంబ సమేతంగా భోజనాలను చేస్తూ,సంతోష సంబరాలతో గడిపారు.

## బ్రాహ్మణపల్లి పీ హెచ్ సి ఎదుట ఆశాల ధర్నా

-మెడికల్ అధికారికి వినతి పత్రం అందజేత

-ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మడే శ్రావ్య



మంగపేట,ఆగస్టు 20(తెలంగాణ పత్రిక )

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలోని బ్రాహ్మణపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆశ వర్కర్లు, ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాడె శ్రావ్య మంగళవారం బ్రాహ్మణపల్లి పీ హెచ్ సి ముందు ఆశాలతో ధర్నా చేసి మెడికల్ అధికారి నిఖిల్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం మడే శ్రావ్య మాట్లాడుతూ గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో అందరికి ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు జులై నెల జీతాలకు తగిన బడ్జెట్ లేదని జీతాలు వేయకుండా ఆశ వర్కర్ల కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయడం చేయడం సమంజసం కాదని ఇదేనా ప్రజా ప్రభుత్వం అని మడే శ్రావ్య ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నలిని స్వరూప, అమరావతి రాణి, విజయ కృష్ణవేణి, మేఘన పూలమ్మ, నాగమణి, పుణ్యవతి మిగతా ఆశ వర్కర్లు పాల్గొన్నారు.ల

## పంచముఖి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

తుర్కపల్లి, ఆగస్ట్ 20 (తెలంగాణ పత్రిక)



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని రామాలయం పక్కన పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమాన్ని విగ్రహ దాత కోల సుగుణమ్మ ఆంజనేయులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాండురంగ ఆశ్రమ వేద పండితుల ఆధ్వర్యంలో బుధవారం వరుణనయానం, కలశ స్థాపన, అఖండ దీపారాధన ,గణపతి పూజ, పుణ్యాహవాచనం ,రుత్విక్ వరణము, సర్వతోభద్ర మండలం, వాస్తు మండలం ,మాతృకో మండల స్థావనం, అగ్ని ప్రతిష్ట, జలాధివాసం, షోడషావచార పూజ, హారతి , ఆంజనేయ స్వామి విగ్రహాన్ని గ్రామంలో ఊరేగింపు, సాయంకాల పూజ, ఆవనం, షయ్యదివాస కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం రోజున స్థాపిత దేవత హవనం, మూల మంత్ర జపం, కుంబాభిషేకం, గర్తసంస్కారం, యంత్ర ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు అప్పల సత్యనారాయణ శర్మ ,అప్పల గోపాల శర్మ, అప్పల రాధాపతి శర్మ, అప్పాల భవానంద శర్మ, గోపరాజు సత్యం, గోపరాజు ప్రణయ్, గోపరాజు ప్రణీత్ ,రఘు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## పోలీస్లు ఆరోగ్యం పట్ల అశ్రద్ధవద్దు :ఏసీపి సైదయ్య

-ఇన్స్పెక్టర్ కే.పరశురామ్ అభినందించిన ఏసీపి సైదయ్య..



సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్ 20తెలంగాణ పత్రిక :



మహంకాళి పోలీస్ స్టేషన్ నందు స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్,డాక్టర్ మోహన్ దయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ వారి సౌజన్యంతో మహంకాళి పోలీస్ స్టేషన్ నందు సిబ్బంది అందరికీ కంటికి సంబంధించిన పరీక్షలు, బిపి, షుగర్ టెస్టులను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహంకాళి ఏసీపి సైదయ్య మాట్లాడుతూ పోలీసు వారు ఎల్లప్పుడూ విధి నిర్వహణలో బిజీగా ఉండటంవల్ల వారి ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తారు,కావున ఇలాంటి మెడికల్ క్యాంపులు నిర్వహించడం వలన వారు ఆరోగ్య పరీక్షలు చేసుకొని వాటికి తగినట్లు గా జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవడానికి అవకాశం ఉంటుంది,ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మహంకాళి ఇన్స్పెక్టర్ కే.పరశురామ్ ను ఈ సందర్భంగా అభినందించారు,ఈ కార్యక్రమం లో డిఐ రంగారెడ్డి,ఎస్సైలు సందీప్ రెడ్డి, శ్రీధర్,ప్రసాద్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## యూరియా సరఫరా చేయలేని కేంద్ర ప్రభుత్వం రైతు రాజ్యం అని చెప్పుకోవడం సిగ్గుచేటు

-సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 20:



జిల్లాలో రైతాంగానికి అవసరమైన యూరియాను సరిపడా అందించలేని దుస్థితి కేంద్ర ప్రభుత్వాల వైఫల్యాన్ని బహిర్గతం చేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు.నల్లగొండ మండలం కొత్తపల్లి గ్రామంలో రైతులు రాత్రి నుంచే పాసుబుక్కులు, ఆధార్ కార్డులతో లైన్లు కట్టే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కొరత ఉండదని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నేడు భిన్న పరిస్థితిని సృష్టించిందని విమర్శించారు.ప్రభుత్వం వద్ద సాగు వివరాలు, రైతుల గణాంకాలు అన్నీ ఉన్నప్పటికీ రైతులకు అందుబాటులో ఎరువులు ఇవ్వకపోవడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. రైతుల సమస్యలను అర్థం చేసుకునే కనీస అవగాహన కేంద్ర ప్రభుత్వానికి లేదని ఆయన మండిపడ్డారు. వెంటనే యూరియా సరఫరా చేసి రైతాంగానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు నరవరా సైదులు, మండల కమిటీ సభ్యులు కొండా వెంకన్న, మానుపాటి ఎల్లయ్య తదితర రైతులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు.

## సంగారెడ్డి మంజీరా ఫిల్టర్ బెడ్ పరిశీలించిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



సంగారెడ్డి ఆగస్టు 20(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి పట్టణంలోని రాజంపేటలో మున్సిపాలిటీ ఫిల్టర్ బెడ్ ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి బుధవారం పరిశీలించారు. మంజీరా నీటి శుద్ధి ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరుని అందించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. వారం రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కొన్ని వార్డులలో మురిగినీరు వస్తుందని కంప్లైంట్ వచ్చాయని ఇలాంటి కంప్లైంట్ రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఏరియాలో కూడా మంచిగా శుద్ధి అయిన వాటర్ ను ప్రజలకు అందుబాటులో ఉంచేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. మరి ఎక్కడినుండి ఈ గల్లి నుండి అయినా కంప్లైంట్ వచ్చినా అధికారులకు తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బ్లీచింగ్ పౌడర్ ట్యాంకులు వాటర్ శుభ్రంగా కడిగి ఉండాలని లేనిచో ప్రజలకు విష జ్వరాలు వస్తాయని ఈ విధంగానైనా అన్ని విధాల కష్టపడి శుద్ధి చేసిన వాటర్ ని ప్రజలకు అందించాలని ఆయన అధికారులకు సూచించారు.

# రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కృషి

-సుల్తానాబాద్ లో ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి

-పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు20 ( తెలంగాణ పత్రిక)

దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ అనుసరించిన బాటలో పయనించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించారని అన్నారు. అలాగే గ్రామపంచాయతీలకు నేరుగా కేంద్రం నుండి నిధులను పంపిణీ చేసి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. రాజీవ్ గాంధీ యువతకు ఐకాన్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను పునికి పుచ్చుకున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ముందున్న కర్తవ్యం అని చెప్పారు. ఇందుకోసం యువత, కార్యకర్తలు సంసిద్ధులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి దామోదర్ రావువేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, సాయిరి మహేందర్ పన్నాల రాములు, బిరుదు కృష్ణ, అమిరిశెట్టి రాజలింగం, తిరుమల రావు, రఫీక్, ఫయీం, వేగోళం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి







-ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

-రైతులకు సరిపడా యూరియా సరఫరా చెయ్యాలి

-సుల్తానాబాద్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 20 ( తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్షతెలిపారు.బుధవారం మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షమాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణ చుట్టు విద్యుత్ దీపాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. 12 లక్షల 50 వేల రూపాయల నిధులతో నూతనంగా కొనుగోలు చేసిన అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎన్.ఎస్.టి యంత్రాలను కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం సుల్తానాబాద్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య సహకార సంఘం గోడౌన్ ను, ఎరువుల షాప్ తనిఖీ చేశారులి. ఎరువుల విక్రయం వివరాల రిజిస్టర్ పక్కగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఎక్కడ కొరత లేదని, పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా రైతులకు అమ్మాలని, ప్రస్తుత అవసరాలకే కొనుగోలు చేయాలని అనవసరంగా యూరియా నిల్వ చేయవద్దని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమా దేవి, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పూజారి శివశాస్త్రికి గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 20.

కోటగిరి మండలంలోని యాద్గార్పూర్ గ్రామ పూజారి శివశాస్త్రి గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు 2025 కు ఎంపికయ్యారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్స్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలలో భాగంగా యాద్గార్పూర్ గ్రామ పూజారి శివ శాస్త్రి ని గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డుకు ఎంపిక చేసి హైదరాబాదులోని తెలంగాణ సారస్వతపరిషద్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ఆయనకు అందజేశారు . తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సంస్థ నిర్వహించే అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో భాగంగా, 2025 సంవత్సరానికి గాను గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డ్ ను పౌరోహిత్యం విభాగంలో శివ కుమార్ అందుకున్నారు. కోటగిరి మండలానికి చెందిన పూజారి శివ శాస్త్రి గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డుకు ఎంపిక అవ్వడంతో ఆయనను ఉమ్మడి కోటగిరి మండలం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఆయనకు అవార్డు




దక్కడంతో అభినందిస్తూ కాలువ పూలమాలలతో సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా పూజారి శివ శాస్త్రి మాట్లాడుతూ.... గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డుకు పౌరోహిత్యం విభాగంలో ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. తాను చేస్తున్న పౌరహిత్యానికి గుర్తింపుగా తనను గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డుకు ఎంపిక చేసిన తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సభ్యులకు, తనను ఘనంగా సన్మానించిన కోటగిరి ప్రెస్ క్లబ్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. తాను చిన్నప్పటినుండి పౌరోహిత్యం చేయడానికి సహకరించిన యాద్గార్పూర్ గ్రామస్తులకు, తనకు వేదం నేర్పిన గురువులకు ఈ అవార్డు అంకితం అని ఆయన చెప్పారు. తనకు




చిన్నప్పటినుండి సహకారం అందిస్తున్న యాద్గార్పూర్ గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ వ్యవస్థాపకులు డాక్టర్. రాజ్ నారాయణ , ముఖ్య అతిథులుగా డిప్యూటీ చైర్మన్ ఆఫ్ తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్.బండ ప్రకాష్, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు జీ. వివేకానంద్, కోటగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణ, గౌరవ అధ్యక్షులు రాము, కోశాధికారి అనిల్, యాద్గర్పూర్ గ్రామస్తులు హనుమంతు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆలోచన విధానం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం



-శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 20:

మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ప్రధాని, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి ,రాజీవ్ చౌక్ నందు వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ రాజీవ్ గాంధీ 1986 లో జాతీయ విద్యా విధానాన్ని దేశమంతా విస్తరించే ప్రయత్నం చేస్తూ జవహర్ నవోదయా విద్యాలయాలను స్థాపించిన గొప్ప నాయకులు వారు దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీని ఎంతగానో ప్రోత్సహించారు అలాగే సూపర్ కంప్యూటర్స్ రూపకల్పనకు ప్రోత్సాహం అందించిన నాయకత్వం వారిదన్నారు వారిని స్మరించు కుంటూ వారి బాటలో ప్రతిఒక్కరం నడుస్తూ ముందుకు



వెళ్లాలని అన్నారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మిర్యాలగూడ పట్టణంలోనే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. దేశానికి దిశా నిర్దేశం రాజీవ్ గాంధీ హాయంలోనే జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ప్రజా సమస్యల అధ్యయన పోరు యాత్ర

**-ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనాలను పూర్తి చేసి వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలి**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 20:

సిపిఎం ఆధ్వర్యంలోప్రజా సమస్యలు తెలుసుకోవడంలో భాగంగా మిర్యాలగూడ మండలం తడకమళ్ళ,తక్కెళ్ళపాడు గ్రామంలో అసంపూర్ణంగా ఉన్నటువంటి మినీ పీహెచ్సీ క్లస్టర్ సెంటర్,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ లను పరిశీలించడం జరిగింది.



మండలం లో 13 మినీ పీహెచ్సి లు ఉండగా వాటి భవనాలు కొన్ని ప్రారంబానికి నోచుకోకుండా ఉండగా మిగతావి పూర్తికాకుండా అసంపూర్ణనంగా ఉన్నవి వెంటనే అధికారులు వాటిని పరిశీలించి తక్షణమే భవనాలు పూర్తి చేస్తే ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో తీసుకురావాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. వైద్యం ఎంతో ఖరీదైనదిగా మారుతున్నటువంటి నేటి పరిస్థితులలో ప్రభుత్వము వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడమే కాకుండా వారికి కచ్చితంగా అన్ని రకాల వైద్యం అందించడం కోసం కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి వెంట మండల కార్యదర్శి రవి నాయక్,జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల కమిటీ సభ్యులు చౌగాని వెంకన్న, శాఖ కార్యదర్శి గుండు నాగయ్య తదితరులు ఉన్నారు.

# తిరుమలాయపాలెం మండల సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

(తెలంగాణ పత్రిక ఆగస్టు 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : తిరుమలాయపాలెం మండలానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కల్పిస్తూ సీఎంఆర్ఎఫ్ నిధులను ప్రభుత్వం అందజేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో 54 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాలేరు



నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, వున్నం రాజశేఖర్, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు భరోసా కల్పించేలా పలు సంక్షేమ చర్యలు చేపట్టిందని, ముఖ్యంగా వైద్య ఖర్చులు భరించలేని పేదల కోసం సీఎంఆర్ఎఫ్ నిధులను వేగంగా అందజేస్తోందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పేదలకు అండగా నిలబడటం.... ఒక్కో కుటుంబానికి నమ్మకం కల్పించడం తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ సహాయం పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ. కాంగ్రెస్ ప్రభుత్వం తమకు కష్టకాలంలో అండగా నిలిచిందని కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఐటీ విప్లవ పితామహుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 20 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండలం లోని కార్యాలయంలో బుధవారం రోజునా రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నివాళులు అర్పించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ... ఆధునిక భారత రూపకర్త, ఐటీ విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను నేరడిగొండ కేంద్రంలోని ఆడే గజేందర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ.... రాజీవ్ గాంధీ



ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్, యువతకు 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు,మాజీ సర్పంచ్ ఆడే జనార్ధన్,మాజీ సర్పంచ్ ఆత్రం నాగేష్, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, సతీష్ నాయక్, బోలశెట్టి రాములు,పాల శంకర్,గంధం నవీన్, కపిల్ జాదవ్,భీమ్ రావు, ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్,ఆత్మ డైరెక్టర్ సింగారపు స్వామి, యండి సద్దాం, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తల్లి వర్ధంతి రోజు సామాజిక సేవ చేయడం గొప్ప విషయం

**-బోథ్ ఎస్సై శ్రీ సాయి..**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 20 :-

165 విద్యార్థులకు నోట్ బుక్స్,స్టడీ మెటీరియల్ పంపిణీ . మోడల్,నవోదయ,గురుకుల సీటు వస్తె మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ తరుపున 1000 రూపాయల బహుమతి.. తల్లి వర్ధంతి రోజు సామాజిక సేవలో భాగంగా బోథ్ పట్టణ కేంద్రం లోని ప్రాథమిక పాఠశాల లోని 165 విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా బోథ్ ఎస్సై శ్రీ సాయి హాజరయ్యారు అనంతరం బోథ్ ఎస్సై శ్రీ సాయి మాట్లాడుతూ తల్లి పేరు మీద మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసి సేవలు చేయడం చాలా గొప్ప విషయమని అలాగే మాసం అనిల్ కుమార్ తన తల్లి మాసం లక్ష్మి 16 వ వర్ధంతి పురస్కరించుకొని పట్టణ కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో 165 విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం గొప్ప విషయం అని ఇలా ప్రభుత్వ పాఠశాల కి ప్రోత్సాహం ఇస్తూ విద్యార్థుల చదువు కి అభివృద్ధి కి బాటలు వేయడం




గొప్పదని తెలిపారు అలాగే విద్యార్థులు కష్టపడి నవోదయ,ఆదర్శ,గురుకుల లో సీటు సాధించాలి అని తెలిపారు అంతేకాకుండా ఇంకా విద్యార్థుల చదువు కి ఏమి అవసరం ఉన్న తెలపాలి అని ప్రతి ఒక్కరు దృఢంగా చదివి జీవితం లో ఉన్నత స్థానం లో ఉండాల అని కోరారు అనంతరం మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ మా అమ్మ మాసం లక్ష్మీ చనిపోయి 16 సం,,అయింది అని ప్రతి సంవత్సరం అమ్మ పేరు మీద సామాజిక సేవ చేయడం జరుగుతుంది అని ఈ సం,, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రోత్సాహం ఇద్దాం అని వారి చదువులకు బాసట గా ఉందాం



అని ఉద్దేశం తో 165 విద్యార్థులకు బుక్స్ మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది అని అలాగే మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ తరుపున ఈ పాఠశాల లో 5 వ తరగతి చదివే విద్యార్థులు కి నవోదయ,ఆదర్శ,గురుకుల సీటు సంపాదిస్తే విద్యార్థికి 1000 రూపాయలు అందిస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయురాలు రజిత,ఉపాధ్యాయులు బైరీ సతీష్ కుమార్,నవ్యశ్రీ,అనసూయ, సవిత,మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కడేరుగుల రాజశేఖర్,చవాన్ గజ్జు, వినీల్ మరియు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు

# పాలగోరి ఆదివాసి సమస్యలపై సి.పి.ఐ.ఎం బృందం పర్యటన

మంచిర్యాల జిల్లా, ఆర్సి తుడుం జితేందర్, "తెలంగాణ పత్రిక" ఆగస్టు 20:

మంచిర్యాల జిల్లా, జన్నారం మండల కేంద్రంలోని కవ్వాల గ్రామమైన "పాలగోరి " ఆదివాసుల సమస్యలు తెలుసుకొనుటకు జన్నారం బుధవారం సి పి ఐ ఎం మండల బృందం పాలగోరి ఆదివాసులు వారి బాధలను తెలుపుతూ, ఫారెస్ట్ అధికారులు ఇష్టం వచ్చినట్లు ఆడవారిని చిన్న పిల్లలను కూడా చూడకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారని వారు తెలిపారు. సర్వేనెంబర్ 112 లో ఆత్రం మహాదు పేరుమీద ఉన్న భూమి 633 ఎకరాలు మా తాతల కాలం నుండి వారసత్వంగా వస్తున్న మా భూమిలో గత ఎనిమిది సంవత్సరముల నుండి గుడిసెలు వేసుకుని స్థిరపడి ఉన్నామని ఏ ఇబ్బందులు లేకుండా ఉన్నామని తెలిపినారు. ఇంతలోనే ఫారెస్ట్



అధికారులు,పోలీసులు వచ్చి మాపై అక్రమంగా కేసులు పెట్టి,ఈ భూమి నుండి వెళ్లిపోవాలని మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నాయకులకు తెలిపారు. వెంటనే రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు కలిసి సర్వే నంబర్ 112 లో 633 ఎకరాల భూమిని సర్వే చేసి ఆదివాసుల భూమిని ఆదివాసులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలగోరి ఆదివాసులు వారి బాధలను అన్ని విన్న



కామ్రేడ్ కనికరపు అశోక్ సి.పి.ఎం మండల కార్యదర్శి గారు మాట్లాడుతూ ఆదివాసుల తాత, ముత్తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూములు,వారి దేవుళ్ళు ఇక్కడే ఉన్నాయని ఆదివాసుల మాటలు నమ్మే విధంగానే ఉన్నాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అంబటి లక్ష్మణ్, దాసండ్ల రాజన్న పాలగోరి పెద్దమనుషులు పరాచ మారుతి, పెందూరు శ్రీరామ్, ఆత్రం జంగు, ఆత్రం రాజు, సీడం ఏత్మారావు, నైతం మానుకు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు అందరూ సహకరించాలి

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)



జన్నారం పట్టణ పరిశుభ్రతకు అందరూ సహకరించాలని స్థానిక ఈవో రాహుల్ కోరారు. మూడు రోజులుగా కురిసిన వర్షాలకు జన్నారం పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా వరద నీరు నిలవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. దీంతో బుధవారం పంచాయతీ కార్మికులతో కలిసి రహదారి పక్కన నిలిచిన నీటిని తీసివేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, కార్మికులు

## వినాయక చవితి పండగ వేల పోలీసులు ముందస్తు చర్యలు: మండపాలు రోడ్లపై పెట్టరాదు జిల్లా ఎస్పీ

సంగారెడ్డి ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్, వినాయక చవితి పురస్కరించుకొని మరియు అదేవిధంగా ఈద్ మిలాద్ ఉ న్ నబి పండగల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వినాయక మండపాలు ప్రతిష్టించేవారు ఆన్లైన్లో పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అలాగే రోడ్లపై మంటపాలు ఏర్పాటు చేయరాదని, పెద్దపెద్ద డీజీలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ గల్లి లో వినాయకుని పెట్టిన తప్పకుండా ఆన్లైన్లో నమోదు చేసుకొని ఉండాలని పోలీసులు బందోబస్తు తిరుగుతుంటారని ఏమంటపం కూడా ఆన్లైన్లో లేనిచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అత్యవసర సేవలకు హండ్రెడ్ కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు..

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఆగస్టు 20



స్వర్గేయులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా లీగల్ సెల్ అండ్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ కిరణ్ కుమార్ వర్మ ఆదేశాల మేరకు వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామంలో మజ్జ వెంకటేష్ అధ్యక్షతన లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిట్టి మల్ల దేవ సహాయం మాట్లాడుతూ భారతదేశానికి %ఖ% ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీ కె దక్కుతుంది మరియు ఆయన తీసుకున్న నిర్ణయాల వలె భారతదేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో యాసం రమేష్. కంపెల సురేష్,మొడిగా గోవిందు ,కాక కార్తీక్ ,కురసం బాలాజీ ,ఎట్టి రామయ్య, మీడియం లక్ష్మయ్య, సోలం నరసింహారావు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## పాలగోరి ఆదివాసులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

జన్నారం మండల ప్రతినిధి ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)



పాలగోరి ఆదివాసులకు ప్రభుత్వం న్యాయం చేయాలని సిపిఎం జన్నారం మండల కార్యదర్శి కనికరపు అశోక్ కోరారు. బుధవారం జన్నారం మండలంలోని పాలగోరిలో వారు పర్యటించి ఆదివాసుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసులకు తరతరాలుగా భూమి వచ్చిందని, ఆ భూమిలో వారిని అటవీశాఖ అధికారులు రానివ్వకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం సర్వే చేయించి వారి భూములు వారికి ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దాసండ్ల రాజన్న, అంబటి లక్ష్మణ్, పాలగోరి పెద్దమనుషులు పరాచ మారుతి, పెందూరు శ్రీరామ్, ఆత్రం జంగు, ఆత్రం రాజు, సీడం ఏత్మా రావు, నైతం మానుకు, తదితరులు పాల్గొన్నారు.ద

## తాసిల్దార్ కార్యాలయం సందర్శించిన ఆర్డిఓ జనార్ధన్ రెడ్డి



తెలంగాణ పత్రిక

చారకొండ తాసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో జనార్ధన్ రెడ్డి అకస్మిక తనిఖీ చేసి సందర్శించారు. కార్యాలయంలో సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. మండలంలోని ఇటీవల గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. తాసిల్దార్ సునీత, డిటి, సీనియర్ అసిస్టెంట్, ఆర్ ఐ తదితరులు ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావాస కేంద్రం





(తెలంగాణ పత్రిక ఆగస్టు 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో )

ప్రముఖ ఫిజియోథెరపీ రాజేష్ ఫిజియోథెరపిస్ట్, ఎవరైతే ఫిజియోథెరపీ అవసరమై వస్తుంటారు వారికి ఫిజియోథెరపీ అందిస్తూ వారిలో మార్పుకు తన వంతు కృషిని అందిస్తుంటారు.మరియు స్పెషల్ ఎడ్యుకేటర్ ఆర్. సైదులు విచ్చేసినటువంటి పిల్లలో ఎవరైతే చదువుకోగలరో ,రాయగలుగుతారో వారికి ప్రత్యేక శిక్షణ ద్వారా శిక్షణ ఇస్తూ వారి యొక్క అభ్యున్నతికి కృషి చేస్తూ వారిలో మానసిక పరివర్తన తీసుకుని రావడంలో కృషి చేస్తారు మరియు లక్ష్మీనారాయణ "స్పీచ్ థెరపీ"ఎవరికైతే మాటలు రాకుండా ఉంటారు. చెవిటి మూగ బుద్ధిమాంద్యం అయిన పిల్లలకు ప్రత్యేక శిక్షణ, మాట్లాడే ట్రైనింగ్ ఇచ్చి వారు సమాజంలో ఒకరిగా మెలిగేటటువంటి అవకాశాన్ని కల్పిస్తారు మరియు సంస్థ అధ్యక్షులు చట్టు.నందిని గాయత్రి మానసిక దివ్యాంగులు ప్రత్యేక పునరావాస శిక్షణ కేంద్రం ద్వారా మానసిక దివ్యాంగులైన పిల్లలను నార్మల్ పిల్లలుగా మార్చి జనజీవన స్రవంతిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఏర్పాటైనటువంటి గాయత్రి మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంను ఖమ్మం పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేశారు ప్రతి ఒక్కరూ గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావాస కేంద్రానికి వచ్చి తమ పిల్లల యొక్క అభివృద్ధికి కృషి చేస్తారని కోరుకుంటూ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# సిరిసిల్లలో రాజీవ్ గాంధీ జయంతి వేళ జిల్లా మహిళా కాంగ్రెస్ సేవా కార్యక్రమం

సిరిసిల్ల టౌన్ ఆగస్టు 20(తెలంగాణ పత్రిక)



భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం ప్రత్యేక సేవ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబా, రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు సిరిసిల్ల కొత్త బస్టాండ్ లో కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత నలినీకాంత్ నేతృత్వంలో ఉచితంగా సానిటరీ న్యాప్కిన్స్ పంపిణీ చేశారు. మహిళా కాంగ్రెస్ మెంబర్షిప్ ద్వారా సమకూరిన నిధులతో సానిటరీ న్యాప్కిన్స్ మిషన్ కొనుగోలు చేసి మహిళలకు ఉపాధి కల్పిస్తూ ఉత్పత్తి అయిన న్యాప్కిన్ లను ఉచితంగా అందజేయడం సత్కార్యంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మడుపు శ్రీదేవి, టౌన్ అధ్యక్షురాలు మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, జిల్లా జనరల్ సెక్రెటరీ కోడం అరుణ, వైస్ ప్రెసిడెంట్ సామల రోజా, కోడం సుధా, సాగాల లత, మార్గం మంజుల, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుక

గొల్లపల్లి ఆగస్టు 20తెలంగాణ పత్రిక



గొల్లపెల్లి మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,మాట్లాడుతూ ప్రధానిగా వారు చేసిన సేవలు కంప్యూటర్లు,టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశ పెట్టడంతో పాటు,స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు.మరియు ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్, వైస్ చైర్మన్ పురాపాటి రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాషా గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజారావు మాజీ సర్పంచులు ఈర్నాల రాజేశ్వర్ కసారపు అరవింద్ గౌడ్ పురంశెట్టి వెంకటేశం రేవెళ్ళ సత్యనారాయణగౌడ్,మాజీ దాసరి తిరుపతి, కొండ వెంకటేష్ గౌడ్ అవునూరి శ్రీధర్, కస్తూరి హరికిరన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సట్ట ఎల్లయ్యా రామ్మోహన్ రెడ్డి, గురిజాల బుచ్చిరెడ్డి, చెవులమద్ది గంగాధర్ చిర్ర దిలీప్, తూర్పటి అంజి,తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేస్ సుఖాంతం

మందమర్రి టౌన్ ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక )



నిన్నటి రోజు మిస్ అయినా, మందమర్రి పట్టణానికి చెందిన కీర్తి శ్రావణి తండ్రి: రాజయ్య, వ. 34 సం.లు మరియు తన కుమారుడు అనిరుద్ వ: 08 సం.లు నివాసం: D-686, 2nd జోన్, చిన్న మజీద్ ఏరియా, మందమర్రి మార్కెట్. ఇద్దరిని కూడా ఈ రోజు మందమర్రి పోలీస్ స్టేషన్ లో వాళ్ళ అమ్మ - నాన్న కు అప్ప చెప్పడం జరిగింది,

# రైతులు ఆందోళన వద్ద అందుబాటులో 510 మెట్రిక్ టన్నుల ఏరియా

-ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు యూరియా పంపిణీ

-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 20:





మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. బుధవారం ఆమె మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో యూరియా పై మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిలతో కలిసి మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులతో సమీక్షించారు.జిల్లాకు వచ్చిన 510 మెట్రిక్ టన్నుల యూరియను అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవసాయ అధికారులను ఆదేశించారు.యూరియా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు వచ్చిన తర్వాత సంబంధిత వ్యవసాయ సహాయ సంచాలకులు ,వ్యవసాయ అధికారులు అవసరం ఉన్న మేరకు రైతులకు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.యూరియా సక్రమ సరఫరా లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ను ఆదేశించారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ఎరువులు ఉండేలా చూడాలని,ఎరువులు రిటైల్ షాపులకు వచ్చిన తర్వాత సక్రమ పంపిణీకి వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



సైబర్ మోసాలకు గురై పోగొట్టుకున్న నగదు బాధితులకు రీఫండ్ చేసే వరకు పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారుల ఆదేశించారు. సైబర్ నేరాలలో బ్యాంక్ ఖాతాలో స్తంభింపజేసిన నగదు ప్రాసెస్ ప్రకారం తిరిగి భాదితులకు రిఫండ్ చేయడంలో తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫిరెన్ ద్వారా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..సైబర్ మోసాన్ని గుర్తించిన వెంటనే "గోల్డెన్ అవర్" లో సైబర్ మోసాన్ని గుర్తించి ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమని అన్నారు. నేరాన్ని సైబర్ సెక్యూరిటీ వెంటనే నివేదించడం వల్ల నిందితుడి బ్యాంకు ఖాతాలు మరియు డిజిటల్ వాలెట్లలో కాజేసిన సొమ్ము మొత్తాన్ని స్తంభింపజేయడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు, తద్వారా బాధితులకు రీఫండ్లను సులభతరం చేస్తుందని అన్నారు. పౌరులకు గణనీయమైన ఆర్థిక నష్టాలను కలిగించే సైబర్ నేరాల నేపథ్యంలో నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఎఫ్ఐఆర్లు నమోదు మొదలు బాధితులకు రీఫండ్లు చేయడంలో సులభతరం అయిన నేపథ్యంలో సైబర్ నేరలకు గురైన బాధితులు 1930 కి కాల్ చేయడం ద్వారా లేదా cybercrime.gov.in పోర్టల్లో వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. అదేవిధంగా అపరిచితులు/సంస్థలతో ఆన్లైన్లో వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. విభిన్న ఖాతాలకు బలమైన, ప్రత్యేకమైన పాస్వర్డ్లను ఉపయోగించి, వాటిని తరచుగా మార్చుకోవాలని, దుష్పరిమాణాల నుండి రక్షించుకోవడానికి మీ సాఫ్ట్వేర్ మరియు భద్రతా వ్యవస్థలను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ సైబర్ క్రైమ్ ఫణిందర్, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు, సిఐ స్వామి ఎస్సై విజయకుమార్ పాల్గొన్నారు.

# వచ్చే నెల ప్రభుత్వ సంచులలో రేషన్ బియ్యం పంపిణీ

-సన్న బియ్యంతో పేదల కళ్ళలో ఆనందం.

బుగ్గారం మండలం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 20

రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పబోతోంది.జూన్,జూలై,ఆగస్టు నెలలకు సంబందించిన మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేశారు. దీంతో ఆగస్టు వరకు రాష్ట్రంలో రేషన్ పంపిణీ ఆగిపోయింది.వచ్చే నెల సెప్టెంబర్ నుండి రేషన్ బియ్యం తిరిగి పంపిణీ చేయనున్నారు.ఈ క్రమంలో రేషన్ తీసుకునే వారికి ఉచితంగా రేషన్ సంచులను ప్రభుత్వమే ఇవ్వనుంది.ఈ సంచుల్లో సన్న బియ్యంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ముద్రించినట్టు తెలుస్తోంది.ఇప్పటికే ఈ బ్యాగులు రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్ డీలర్లకు అందించినట్లు అధికారుల ద్వారా తెలిసింది.సెప్టెంబర్ నెల నుంచి రాష్ట్రంలో రేషన్ తీసుకునే వారికి సన్న బియ్యంతో పాటు ఈ ప్రత్యేకమైన సంచులను కార్డు దారులకు ఉచితంగా ఇవ్వనున్నారు.ఈ సంచులను బయట కొనాలంటే 50 రూపాయల వరకు ధర ఉంటుందని వ్యాపారులు చెబుతుండగా ప్రభుత్వం రాష్ట్రంలోని రేషన్ కార్డు దారులకు ఉచితంగా ఇవ్వనున్నారు.ఈ సంచులపై సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫొటోలతో పాటుగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటో కూడా ఉండేలా ముద్రించారు.ఈ సంచి మీద ఇందిరమ్మ అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలకు సంబంధించిన వివరాలను కూడా ముద్రించిన బ్యాగులతోనే సెప్టెంబర్ నెల రేషన్ ఇవ్వనున్నారు.

దీంతో రేషన్ కార్డు దారులకు ఇంటినుండి స్వంత బ్యాగులు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అందించే బ్యాగులతోనే బియ్యం తీసుకురావడం సులభతరం అవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలా రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం అందిస్తుందని చెప్పారు.అలాగే సెప్టెంబర్ నెల నుండి లబ్దిదారులు రేషన్ బియ్యం తీసుకుపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బ్యాగులు అందిస్తుందని నిర్మలా రెడ్డి చెబుతూ పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న సన్న బియ్యాన్ని అందరూ సంబరంగా తింటున్నారని జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు వేముల శుభాష్ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు నిత్యం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని చెప్పారు. సన్న బియ్యంతో పేద ప్రజలు సంతోషంగా ఉన్నారని, దాంతో పాటు సెప్టెంబర్ నుండి రేషన్ తీసుకుపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బ్యాగులు అందిస్తుందని,రేషన్ కార్డు దారులు ప్రభుత్వ పథకాలను సధ్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రాళ్లవాగుపై వంతెన నిర్మించాలి

మందమర్రి టౌన్ ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక )



మందమరి పట్టణంలోని 24 వార్డులో ఊరు మందమర్రి లోని రాళ్ళవాగును ఆ గ్రామస్తులతో సందర్శించి రాళ్లవాగు. పై వంతెన నిర్మించాలని. స్థానిక మంత్రి వివేక్ వెంకటస్వామి ని కోరుతూ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వాసాల. సంపత్ మాట్లాడుతూ.ఊరు మందమరి 24 వ వార్డు. మందమర్రి పట్టణానికి. కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ వర్షం పడింది అంటే ఈ ఊరు తో పాటు మామిడిగూడెం తెనుగుగూడెం. ధర్మారం. పెద్ద ధర్మారం ఐదు గ్రామాల ప్రజలు 12 కిలోమీటర్లు కాసిపేట బావి నుండి తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది పిల్లలు బడికి పోవాలన్న అనారోగ్యంతో హాస్పిటల్ పోవాలన్న మందమర్రి పట్టణానికి నిత్యవసర సరుకులు తెచ్చుకోవాలన్న వివిధ పనులకు ఈ వాగు చాలా ఉధృతంగా ప్రవహిస్తున్నది కావున తిరిగి రావలసిన పరిస్థితి ఏర్పడుతుంది కావున స్థానిక మంత్రి వివేక్ గారు సింగరేణి సేఫ్ నిధుల నుండి రాళ్ల వాగుపై పై వంతెన నిర్మించాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో ఆర్కే జయ జూపాక సంధ్య సామ నాగేష్. చట్టపల్లి రాజేష్ సత్యనారాయణ.పారుపల్లి శ్రీను రమ మమత జ్యోతి గ్రామస్తులు తిరుపతి శారద నాగమణి రమేష్ కిషన్ బాలరాజు అఖిల వెంకటస్వామి లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన అయ్యప్ప స్వామి గర్భాలయానికి భూమి పూజ

కొడకండ్ల ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక) :



మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల జర్నలిస్ట్ హిల్స్ పై నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్పస్వామి గర్భాలయ నిర్మాణానికి బుధవారం పూజలు నిర్వహించారు రు. ప్రముఖ వేదపండితులు పాలకుర్తి సుధాకర్ గౌతమ్ శర్మ , పిండిపోలు నాగదక్షిణామూర్తిల వేద మంత్రోచ్ఛరణల మధ్య గర్భాలయ నిర్మాణపనులు ప్రారంభించారు. అయ్యప్పపై గల భక్తి భావనతో అయ్యప్ప భక్తులు గుడి నిర్మాణం చేపడుతున్నట్లు దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పసునూరి మధుసూదన్, శ్రీపాద అంజనేయాచారిల దంపతులు, మెరుగు సోమేశ్వర్ , దయానంద్, మామిడి మల్లయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే

వీణవంక ప్రతినిధి,ఆగష్టు 20(తెలంగాణ పత్రిక).

వీణవంక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల ఎక్కటి రఘుపాల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ..దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేనని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని వీణవంక మండల కేంద్రం లో అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా స్వీట్స్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది.రాజీవ్ గాంధీ దేశ సమగ్రత, సమైక్యత కోసం తన ప్రాణాలనే ధారపోశారని పేర్కొన్నారు.సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్,



ఇన్ ఫర్ స్ట్రక్చర్ డెవలప్మెంట్, రోదసి, పరిశోధన వంటి రంగాల్లో భారతదేశం ఒక ప్రధాన దేశంగా నిలవడానికి రాజీవ్ గాంధీ చేపట్టిన సంస్కరణలే ముఖ్య కారణమని పేర్కొన్నారు. 40 ఏళ్ల వయసులోనే భారత దేశానికి ప్రధానమంత్రి అయ్యారని, సమకాలీన భారత రాజకీయాలతో పాటు ప్రపంచ రాజకీయాలపై రాజీవ్ గాంధీ లోతైన ముద్రవేశారని కొనియాడారు. ప్రధానమంత్రిగా భారతదేశానికి కొత్త రూపాన్ని ఇచ్చారని, ఆయన ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు కృషి చేయాలని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని, నిత్యం పేదల సంక్షేమ ధ్యేయంగా పనిచేశారని ఆయన అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, మ్యాక వీరయ్య, పంజాల సతీష్, గెల్లు శ్రీనివాస్, ధర్మ కర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, ఎండీ సలీం, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, ఎండీ రజాక్, మోటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన మందులు అందించాలి

**-కెమిస్ట్, డ్రగ్గిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్రావు**

లక్షెట్టిపేట, ఆగష్టు 20,తెలంగాణ పత్రిక :

అనారోగ్యంతో ఉన్న రోగులకు నాణ్యమైన మందులు అందించాల్సిన బాధ్యత ప్రతీ మెడికల్ షాపు యజమానిపై ఉంటుందని కెమిస్ట్, డ్రగ్గిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మోటూరి చంద్రశేఖర్రావు అన్నారు. బుధవారం స్థానిక విశ్రాంతి భవనంలో మండల కెమిస్ట్, డ్రగ్గిస్ట్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న వారికి ఉత్తమ సేవలు అందించి నాణ్యమైన మందులు అందించి వారికి సహాయం



అందజేయాలన్నారు. ఫార్మసిస్టు పర్యవేక్షణలో మాత్రమే మందులను అమ్మాలని, నార్కోటిక్ డ్రగ్స్ అమ్మరాదని, యాంటీబయాటిక్ మందులు డాక్టర ప్రిస్క్రిప్షన్తో మాత్రమే అమ్మాలని ఆయన సూచించారు. మందులు మనుషుల జీవితాలను కాపాడుతాయని, కావున వాటిని అందించే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. మందుల షాపులను ఎల్లప్పుడు నీట్గా ఉంచుకోవాలని, ఎక్స్పైరీ అయిన మందులను విడిగా ఉంచి ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ తొగరి సుధాకర్, కోశాధికారి రాజేందర్, మండల యూనియన్ అద్యక్షుడు కొత్త కిరణ్ కుమార్, కార్యదర్శి ఆది సతీష్, కోశాధికారి జావిద్ హుస్సేన్, సభ్యులు కొత్త కేదారి, లక్ష్మణ్, రాజేష్, అనిల్, రమేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా యూనియన్ నాయకులకు మండల యూనియన్ తరుపున సన్మానం చేశారు.

# మందమర్రి సర్కిల్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులకు విజ్ఞప్తి

**-ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి**

**- శశిధర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్, మందమర్రి**

మందమర్రి టౌన్ ఆగష్టు 20 (తెలంగాణ పత్రిక)

భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం తెలంగాణ రాష్ట్ర పోలీసుల వెబ్సైట్లో గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్లైన్ ద్వారా సేకరించిన సమాచారం కేవలం మండపం నిర్వహణ, భద్రతా ఏర్పాట్ల కొరకు మాత్రమే. ఈ సమాచారం ద్వారా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు శాఖకు సులువుగా ఉంటుంది. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేస్తుంది, అనుమతి పొందిన తర్వాతే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేస్తున్నాము.

ఆన్లైన్లో దరఖాస్తు చేయు విధానం:

అధికారికలింక్:

https://policeportal.tspolice.gov.in/

పైన ఇచ్చిన లింక్ను క్లిక్ చేసి, అందులో ఈ క్రింది వివరాలను పూర్తిగా నమోదు చేయాలి:

-దరఖాస్తుదారుని వివరాలు

-విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం మరియు పోలీస్ స్టేషన్ పరిధి

-విగ్రహం మరియు మండపం ఎత్తు

-కమిటీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు మరియు చిరునామా

-విగ్రహ ప్రతిష్ట తేదీ మరియు నిమజ్జనం చేసే తేదీ, సమయం, ప్రదేశం

-నిమజ్జనానికి ఉపయోగించే వాహనం వివరాలు

-మండప నిర్వాహకులు మరియు వాలంటీర్ల పూర్తి వివరాలు

గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పాటించవలసిన నియమ నిబంధనలు:



గణేష్ మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులదే. మండపాలకు వినియోగించే విద్యుత్ నీ సంబంధిత శాఖ వారి అనుమతితో తీసుకోవాలి. అలాగైతే ఇలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించడానికి వీలవుతుంది. వినాయక విగ్రహాలను తీసుకువచ్చేటప్పుడు మరియు అదే విధంగా, నిమజ్జనానికి తీసుకువెళ్తున్నప్పుడు విద్యుత్ తీగలను గమనిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతీ మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

ప్రభుత్వం నిర్దేశించిన సమయానికే నిమజ్జనం పూర్తి చేయాలి. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాలకు, మరియు ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బంది కలగని ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలి మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత యజమాని లేదా ప్రభుత్వ శాఖల నుండి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యుల వివరాలు, మరియు వారి ఫోన్ నెంబర్లను మండపం వద్ద కనిపించేలా ఏర్పాటు చేయాలి.

సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు స్పీకర్లను వినియోగించరాదు. మండపాల్లో మరియు శోభాయాత్ర సందర్భంగా డీజే (DJ)లను ఏర్పాటు చేయడంపై పూర్తి నిషేధం విధించబడింది. గణేష్ మండపం వద్ద 24 గంటలు ఇద్దరు వాలంటీర్లు పర్యవేక్షణలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు, వాటిని నియంత్రించడానికి వాలంటీర్లను నియమించాలి. అగ్ని ప్రమాదాల నివారణకు ముందుజాగ్రత్త చర్యగా మండపం దగ్గర రెండు బకెట్ల నీళ్లు, రెండు ఇసుక బస్తాలు, మరియు ఫైర్ ఎక్స్టింగ్విషర్ (Anti-Fire Equipment) ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం లేదా పాటలు పెట్టడం పూర్తిగా నిషేధం ప్రతీ మండపం వద్ద విధిగా ఒక "పాయింట్ పుస్తకం" ఏర్పాటు చేయాలి. పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో సూచనలు వ్రాసి సంతకం చేస్తారు. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే, తక్షణమే డయల్ 100కు గానీ లేదా స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లను, వదంతులను నమ్మవద్దు. ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు అధికారులకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలి. పండుగ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు వారికి సహకరిస్తూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక నవరాత్రులు మరియు శోభాయాత్రను విజయవంతంగా పూర్తి చేయాలని కోరుతున్నాము.

# ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి

హుజురాబాద్ ఆగష్టు 20 (తెలంగాణ పత్రిక)

బుధవారం రోజు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేశిని కోటి,సుంకరి రమేష్, పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ... స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి ఉన్నప్పుడు కమ్యూనికేషన్ రంగంలో సాంకేతిక రంగంలో మన దేశానికి విదేశీ పెట్టుబడులు లాంటి అనేకమైన సంస్కరణలు తీసుకొచ్చి దేశ అభివృద్ధి దేశ పురోగతిని చక్కదిద్దారు. 21 సంవత్సరం ఉండబడిన ఓటు హక్కును 18 సంవత్సరాలకే కుదించారు భారతదేశం కోసం అనేకమైన కార్యక్రమాలు నిర్వహించారు చివరికి దేశం కోసమే ప్రాణాలర్పించారు. అలాంటి గొప్ప కుటుంబం రాజీవ్ గాంధీ తల్లి స్వర్గీయ



ఇందిరా గాంధీ కూడా దేశం కోసం ప్రాణాలర్పించారు. 2004%-%2009లో దేశ ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీకి అవకాశం వచ్చిన పదవులు ముఖ్యం కాదు ఈ దేశ ఆర్థిక వ్యవస్థ బాగుండాలని ఒక ఆర్థికవేత అయినా మన్మోహన్ సింగ్ ని రెండుసార్లు ప్రధానమంత్రిని దేశా ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి పదవిని త్యాగం చేశారు. ఇలాంటి కుటుంబం కోసం వారి ఆశయాలను వారి ఆశ సాధనల కోసం మనందరం కలిసికట్టుగా కాంగ్రెస్ యువ నాయకులు సైనికులుగా పనిచేసి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, ఎలగందుల స్వరూప, శ్రీహరి, శ్రీపతి నరేష్,దిడ్డి రాము, మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వరరావు, సూర్య,కాంగ్రెస్ నాయకులు పార్లపల్లి నాగరాజ్ ,ముద్దమల్ల రవి, పంజాల అనిల్ ,ఎండి సలీం పాషా,పిడుగు భాగ్యలక్ష్మి ,కుదాడితిరుపతి, మర్రి రామ్ రెడ్డి, అశోక్, భాస్కర్ ,ప్రవీణ్,తిరుపతి, శ్రీనివాస్,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో వాసుదేవన భద్రయ్య కి ఘన స్వాగతం

తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి.





ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ కంపెనీ ద్వారా మెక్సికోకు వెళ్లి కంపెనీ పనులు ముగించుకొని ఇండియాకు తిరిగి వచ్చిన వాసుదేవన భద్రయ్యకు భార్య సుచితా వాణి , ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు దీకొండ సంజీవ్ కుమార్లు హైదరాబాదులోని శంషాబాద్ ఎయిర్పోర్టులో ఘనంగా స్వాగతం పలికారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అప్పపెల్లి గ్రామానికి చెందిన భూదేవి చంద్రయ్య కుమారుడు భద్రయ్య హైదరాబాదులోని ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ కంపెనీలో మేనేజర్ గా పనిచేస్తున్నారు. కంపెనీ స్వయంగా భద్రయ్యను పనులపై ప్రత్యేకంగా మెక్సికో కు పంపారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ కంపెనీ అప్పజెప్పిన పనులను సమర్థవంతంగా చేసి తిరిగి రావడం జరిగిందని , ప్రయాణం చాలా సంతోషంగా జరిగిందని, ఇండియాకు తిరిగి రావడం చాలా సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# దేవరుప్పులలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



దేవరుప్పుల, ఆగష్టు 20 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ మాట్లాడుతూ భారతదేశ ప్రధానిగా దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, మండల ఎస్టీ, ఎస్సీ, బిసి సెల్ అధ్యక్షులు భూక్య సజ్జన్, ఇనుముల నాగరాజు, కాడబోయిన గణేశ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనగిరి యాకస్వామి, ఓడపల్లి రవి, రెడ్డి రాజుల రమేశ్, రామచంద్రు నాయక్, రాజేందర్ నాయక్, కడారి అంజయ్య, ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు వరికెల రతన్, శ్రీనివాస్, యాదగిరి, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తోపుడు బండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణి



కల్లూరు, ఆగష్టు 20 (తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని మర్లపాడు ప్రాథమికోన్నత పాఠశాల యందు బుధవారం తోపుడు బండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న వరికూటి రూపా శ్రీ ఆర్థిక సహాయంతో పిల్లలకు సుమారు పదివేల రూపాయలు విలువచేసే బుక్స్, నోట్ బుక్స్, స్లేట్స్, ఎరేజర్స్, ఎస్సే రైటింగ్, కాపీస్ బుక్ మెటీరియల్స్ డైరీస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, తోపుడు బండి ఫౌండేషన్ నిర్వాహకులు డయాలకిషోర్ దత్, గ్రామ పెద్దలు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యం బాబు, పెద్ద బోయిన శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, మచ్చ శ్రీనివాసరావు, సురేష్, హరిమిరెడ్డి, రాజబోయిన శ్రీనివాస్, మౌర్య చంద్ర, కాంతారావు, బాబురావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బతకమ్మ ఘాట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే దంపతులు

సత్తుపల్లి ఆగష్టు 20 (తెలంగాణ పత్రిక)



గత కొద్దీ రోజులుగా కురుస్తున్న వర్షాలకు రేజర్ల గ్రామంలో చెరువు వద్ద నీరు భారీగా చేరటంతో బతకమ్మ ఘాట్ వద్ద నీటిని పరిశీలించిన అనంతరం ఆహ్లాదకరమైన వాతావరణం లో ప్రకృతి అందాలను తిలకించిన. సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ, మండలం, రేజర్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా,యూత్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## గ్రామాల్లోని అధిక వర్షాలకు నష్టపోయిన పంటల

-మండల వ్యవసాయ అధికారిని సారిక



తెలంగాణ పత్రిక ఆగస్టు 20

రాయికోడ్ మండల వ్యవసాయ అధికారిని సారిక ఖంజమల్పూర్ మరియు మాటూరు గ్రామాల్లోని అధిక వర్షాలకు నష్టపోయిన పంటల క్షేత్ర సందర్శన చేయడం జరిగింది.. క్షేత్ర సందర్శనలో భాగంగా రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం నిన్నటి వరకు కురిసిన వర్షాలకు పత్తి, పెసర,మినుము,మిర్చి మరియు చెఱకు చేలల్లో నీరు ఎక్కువగా నిల్వ ఉండటం కారణంగా ఎరువులను పై పాటుగా వేయటం కంటే స్ప్రే రూపంలో పిచికారి చేయడం ద్వారా ఎరువును పంటకు వేయగలరు, ఎందుకనగా అధిక వర్షాల వలన నేలలో నీటి సాంద్రత ఎక్కువగా ఉండటం మూలాన మొక్క ఎరువులను గ్రహించుకోలేదు కావున పై పాటగా పిచికారీ చేయడం వలన ఎరువులను గ్రహించుకునే సామర్థ్యం పెరుగుతుంది. చేనులో నిలబడి ఉన్న నీటిని కాలువల ద్వారా తీసి 19:19:19 ను ఎకరాకు కేజీ చొప్పున పై పాటుగా పిచికారి చేసుకోగలరు. నానో యూరియా ను ఎకరానికి 500%ఎశ్రీ% చొప్పున పిచికారీ చేసుకోవాలి. మరియు ఎండు తెగులు సోకిన యెడల కాపర్ ఆక్సి రాయికొడ్ ను లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున పిచికారీ చేసుకోవాలిఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు శివ కుమార్,నిఖిల్,నవీన్ మరియు రమేష్ లు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతికి ఘన నివాళి

-ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్



హుజురాబాద్ ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)

ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 81వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు.సైన్స్ ని ప్రోత్సహించారు., టెలీకాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు. శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు.రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం, ఇండియా మరియు శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారు అని అన్నారు.ం

## కోటగిరి లో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 20.

కోటగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల సందర్భంగా ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారతదేశానికి ఐటీ రంగానికి తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని అన్నారు. రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాల వల్లే నేటి వరకు భారతదేశ అభివృద్ధి పదంలో ఉందని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్ ఏఎంసీ డైరెక్టర్ హైమద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ బర్ల మధు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఎంఈఓ నివేదిత పై ప్రశంసల వర్షం

కల్లూరు, ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)

కల్లూరు ప్రభుత్వ స్కూళ్లను ప్రక్షాళన చేసే దిశగా మొదలైన ప్రస్థానం అతి తక్కువ కాలంలో ఎంఈఓ గా ప్రభుత్వ స్కూళ్ల లో అత్యాధునిక సౌకర్యాలతో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఎంఈఓ నివేదిత పనితీరు స్థానిక ప్రజలను విస్మయానికి గురిచేస్తుంది. ఒక గృహిణిగా, ఒక ఉపాధ్యాయురాలుగా, ఒక ఎంఈఓ గా తన బాధ్యతను నిరంతరం విద్యార్థుల కోసం అహర్నిశలు కృషి చేసి ప్రభుత్వ స్కూల్లో మార్పులు తీసుకొచ్చారు. మధ్యాహ్నం భోజనం వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి నాణ్యమైన ఆహారం విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్నారు. ప్రభుత్వ స్కూల్లో వాష్ రూమ్స్ దగ్గర్నుంచి మీటింగ్ హాల్ వరకు ఎంఈఓ నివేదిత పనితీరుకు నిదర్శనంగా కనబడుతున్నాయి. ప్రభుత్వ బడిలో వస్తున్న రిజల్ట్



కోసం ఎంఈఓ నివేదిత బృందం ప్రత్యేక చొరవతో దశాబ్దాల తరబడి మార్పు కనపడని ప్రభుత్వ స్కూళ్లలో అతి తక్కువ కాలంలో ఎంఈఓ నివేదిత కల్లూరు మండల ప్రజల మనసులు చూరగొన్నారు. కార్పొరేట్ స్కూళ్లకు సైతం విద్యార్థులను వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో అత్యాధునిక సౌకర్యాలతో క్లాస్ రూమ్స్, ఆర్వో వాటర్ ప్లాంట్ రోబోటిక్, కంప్యూటర్, స్పోర్ట్స్, ప్లే గ్రౌండ్ వంటి వివిధ సౌకర్యాలను ఎంఈఓ నివేదిత ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేశారు. సీనియర్ ఉపాధ్యాయ బృందాన్ని ఎప్పటికప్పుడు విద్యార్థులు చదువుతున్న తీరు పరిశీలించి, వారికి తగిన విధంగా విద్యను బోధించడం లో విద్యా వ్యవస్థను ప్రక్షాళన దిశగా విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతున్నారు. ప్రభుత్వ స్కూళ్లలో కార్పొరేట్ స్కూల్లకు దీటుగా నిరంతరం ఎంఈఓ నివేదిత బృందం పనిచేస్తుందంటే విద్యార్థిని విద్యార్థుల పట్ల ఆమెకు ఉన్న నిబద్ధత వృత్తిరీత్యా ఉపాధ్యాయురాలైన ఎంఈఓ నివేదిత విద్యార్థుల పట్ల ఎప్పటికప్పుడు వారిని గైడ్ చేస్తూ మెరుగైన సమాజం కోసం రేపటి పౌరులుగా కల్లూరు ప్రభుత్వ స్కూళ్లలో సరికొత్త వెలుగులు నింపడం శుభ పరిణామంగా స్థానిక ప్రజలు ఎంఈఓ నివేదిత పై ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారు.

## కనీస అభ్యసనా సామర్థ్యాల సాధనలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల యొక్క కృషి వెలకట్టలేనిది

-జిల్లా విద్యాధికారి రాము

వెల్గటూర్ ఆగస్టు 20(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండల స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ టి ఎల్ ఎం మేళా కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి ఏర్పాటు చేసిన బోధన అభ్యసన పరికరాల తయారీ మేళ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు ఉన్నత పాఠశాల వెల్గటూర్ లో ఏర్పాటుచేసిన మేళాలో జిల్లా విద్యాధికారి రాము హాజరై , వివిధ రకాల ఎగ్జిబిట్లను, ఉపాధ్యాయుల యొక్క బోధన ఉపకరణ పరికరాలను పరిశీలించి అభినందించడం జరిగింది. తెలుగు ఇంగ్లీష్, మరియు పరిసరాల విజ్ఞానానికి సంబంధించిన బోధనా మేలుకోలను పాటిస్తూ విద్యార్థులతో మమేకమవుతూ బోధించడానికి



ఉపకరణాలు అత్యంత అనుకూలంగా ఉంటాయని, జగిత్యాల జిల్లాను విద్యారంగంలో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడి మీద ఉందని పేర్కొంటూ విద్యార్థులు కనీస అభ్యర్థన సామర్థ్యాలు సాధించేందుకు కృషి చేయాలని, ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల యొక్క కృషిని



అభినందించారు.ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ రాజేష్, మండల విద్యాధికారి ప్రభాకర్, హై స్కూల్ ఉపాధ్యాయులు నందయ్య, ఉపాధ్యాయులు సంపత్, గంగరాజు, ఆగమయ్య, రవీందర్, అనిల్, వివిధ పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రారంభించిన సీఎం

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఆగస్టు 20,

ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లిని యోజకవర్గంలో గచ్చిబౌలి డివిజన్ లోగల జిపిఆర్ క్వార్టర్స్ వద్ద బాలాజీ గ్రౌండ్స్ లో శేరిలింగంపల్లి అభివృద్ధికి బాటలు వేస్తూ.జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయము మరియు ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మినిస్టర్ శ్రీధర్ బాబు , ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారుడు వేమ్ నరేందర్ రెడ్డి , జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి మంత్రివర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులతో కలసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కార్పొరేట్ స్థాయిలో రిజిస్ట్రార్ భవన సముదాయలు అన్ని హంగులతో చేపడుతున్నట్లు తెలిపారు గతంలో సరైన మౌలిక సదుపాయాలు లేక పేద మధ్య తరగతి కుటుంబాల నుండి ప్రతిఒక్కరూ రిజిస్ట్రార్ ఆఫీస్ కు వస్తే చేదు అనుభవం ఎదురుకోవాల్సిన పరిస్థితులు ఉండేవని వాటిని అధికమించి ప్రజా పాలనలో భాగంగా 5 స్టార్ హోటల్ హోదాలో అన్ని సదుపాయాలతో రిజిస్ట్రేషన్ ఆఫీస్ నిర్మించడానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.వచ్చే ఏడాది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లోపు నిర్మాణ పనులు పూర్తి చేసి రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రారంభించుకుంటామని హామీ ఇచ్చారు. అందుకు రెవెన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి కృషి చేయాలని సీఎం సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత







అధికారులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, నాయకురాళ్లు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించారు

## రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి




తెలంగాణ పత్రిక ఆగస్టు 20 జగిత్యాల జిల్లా ప్రతినిధి

జగిత్యాల పట్టణంలోని టి ఆర్ నగర్ 47, 48 వ వార్డులకు చెందిన హసీనా సమీనా ఆఫ్రిన్ మహిళలు మహారాష్ట్ర నుండి తిరిగి వస్తుండగా ఉద్గిర్ జిల్లా కేంద్రం సమీపంలో వరదల్లో గల్లంతు అయి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మరియు మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి గారు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ... దైవ క్షేత్ర దర్శనాలకు వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంలో



ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం ఉన్నారు మరణించిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే సహాయంతో పాటు ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఆర్థిక సహాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటాం భవిష్యత్తులో కూడా ఈ కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు బాబుకు మెరుగైన వైద్యం అందిస్తాం అని తెలిపారు. మరణించిన కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం. వారు చిరు వ్యాపారాలు



చేసుకోవడానికి మైనార్టీ వెల్ఫేర్ నుండి రుణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మరో మహిళ ఆచూకీ కోసం అక్కడి అధికారులతో మాట్లాడి తొందరలోనే ఆ మహిళ ఆచూకీ కూడా తెలిసే విధంగా చర్యలు చేపడతామని రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు వారి కుటుంబాలకు హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా రవి , తిరుపతి ,సిరాజ్ , నాగేంద్ర తదితర నాయకులు ఉన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడింది

- గుంజపడుగు హరిప్రసాద్
-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు

కరీంనగర్ టౌన్, రాపాక శంకర్, ఆగస్టు20(తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలో యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం నిర్లక్ష్యం వందశాతం కారణమని రైతులు పంట సాగు చేసే దాదాపు రెండు నెలలు కావస్తున్న ఇప్పటికీ ప్రభుత్వం యూరియా అందించడంలో విఫలం అయింది. మిగిలిన బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలలో యూరియా కొరత లేదని తెలంగాణ కేవలం తెలంగాణలో ముందస్తు ప్రణాళిక లేకపోవడం ప్రభుత్వానికి రైతుల పంటల వేస్తున్నారు వారికి యూరియా అందించాలి అనే ముందుచూపు లేకపోవడం యూరియా కోరతకు కారణం అని రాష్ట్రంలో పది సంవత్సరాల తరువాత మళ్ళీ చెప్పులు లైన్ పెట్టే దుస్థితి ఏర్పడిందని వారు అన్నారు. పార్లమెంట్ నడుస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఈ సమస్యను పార్లమెంట్ లో ప్రస్తావన చెయ్యకుండా బయట మాట్లాడటంలో అర్థం ఎమిటి. బిజెపి పార్టీ ఎంపీలు ఈ సమస్య మాదికాదు అన్నట్లుగా వారు కేంద్రం దృష్టికి ఈ సమస్యను తీసుకుపోవడం లేదు. తెలంగాణకు రావాల్సిన యూరియా ఇతర రాష్ట్రాలకు తరలి పోతుంటే కాంగ్రెస్ ఎంపీలు డిల్లీలో ఏం చేస్తున్నారు అదే బిఆర్ఎస్ పార్టీకి ఎంపీలు ఈరోజు పార్లమెంట్ లో ఉంటే సభలో తెలంగాణ సమస్యలు ప్రస్తావన తెచ్చేవాళ్ళు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వర్షాలు మెదలు కాగానే ముందస్తుగా ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి రైతులకు ముందుగానే వారికి ఇబ్బందులు లెకుండా యూరియను సరఫరా చేసేవారు. ప్రతిఏటా మనకు 28 వేల టన్నుల యూరియా సరఫరా కావాల్సి ఉండగా ఈ ఏడాది కేవలం 4,800 టన్నుల యూరియా మాత్రమే వచ్చిందంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగా నిర్లక్ష్యంగా రైతులను గాలికి వదిలేసిందో తేలిపోతున్నదని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే



కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకర్ణుడి తరహాలో మొద్దు నిద్ర పోతున్నది కేసిఆర్ నాయకత్వంలో పదేళ్ల ఎప్పుడూ ఇలాంటి సమస్య రాలేదు కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతేనే ఈ యూరియా సమస్య ఎందుకు మొదలయ్యిందో ప్రభుత్వం ప్రజలు చెప్పాలి. సకాలంలో యూరియా సరఫరా కాకపోగా అందుబాటులో ఉన్న యూరియాను బ్లాక్ చేయడంతోనే రైతులు అగచాట్లు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూరియా కొరతను తీర్చకపోతే రానున్న రోజులలో రైతులు ఈ ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధిచెబుతారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# సంగారెడ్డి లో రాజీవ్ గాంధీ విగ్రహానికి ఘన నివాళులు

సంగారెడ్డి ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.





సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ సమీపంలోని రాజు పార్కులో ఉన్నటువంటి గాంధీ విగ్రహానికి, టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్ కుమార్, నవాజ్, చంద్రయ్య వెంకటరాజు మహేష్ కుమార్ కిరణ్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నిర్మల రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ అంటేనే త్యాగాల చరిత్ర గల పార్టీ అని ఇలాంటి అప్పుడు దేశంలోనే అతి పెద్ద పార్టీ అయినటువంటి కాంగ్రెస్ పార్టీని ఎవరు కూడా విమర్శించరాదని ఆమె తెలిపారు. వాళ్ల కుటుంబంలోని త్యాగశీలి కనిపిస్తుందని అందరూ త్యాగాలతో త్యాగం చేసి చనిపోయారు తప్ప వారంతట వారు ఎవరు చావలేదని ఆమె కొనియాడారు. జవహర్లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ, ఇలాంటి వారందరూ దేశం కోసం త్యాగాలు చేశారని ఏ పార్టీలో కూడా ఇంతవరకు త్యాగాలు చేసిన వారు లేరని ఆమె చెప్పుకొచ్చారు. అలాగే రాజీవ్ గాంధీ ఉన్నప్పుడే దేశంలో ఐటీ అభివృద్ధికి రాజీవ్ గాంధీ కారణమని తీసి ఐఐసి చైర్పర్సన్ నిర్మలారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రధాన మంత్రుల పాలనలో జరిగిన అభివృద్ధి ప్రజలు గుర్తుంచుకుంటారని ఆమె తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆమె ప్రతి ఒక్కరిని పేరుపేరునా

# వాటర్ ప్లాంట్లను ఆకస్మికంగా తనిఖీలు

- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్ లపై కటిన చర్యలు తీసుకుంటాం...
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

జమ్మికుంట ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)

ప్రజలకు అనువుగా ఉండేందుకు మున్సిపాలిటీ పరిధిలో వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకున్నారని, నాణ్యత ప్రమాణాలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్ లపై కటిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జయశ్రీ వాటర్ ప్లాంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నాణ్యమైన తాగు నీరు అందించాలని ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ లోని క్యాన్లు 90రోజులకు ఒకసారి మార్చాలని, నీటిలో ఎంత శాతం క్లోరిన్ కలపాలో కూడా తెలియని షాప్ లోని వర్కర్లను షాప్ లలో ఉంచుతున్నారని, క్యాన్ లో పురుగులు ఉంటున్నాయని కమిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చి రోగాలను తెచ్చుకుంటున్నామని, ఇటువంటి వాటిపై కటిన చర్యలు తీసుకుంటామని,



మున్సిపాలిటీ పరిధిలో 25 వాటర్ ప్లాంట్ లు ఉన్నాయని, వాటిని తనిఖీ చేస్తామని ఆయన అన్నారు. షాప్ లైసెన్స్ ల గడువు ముగిసిన రెన్యువల్ చేసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. కొన్ని ప్లాంట్ లలో క్లోరిన్ కు బదులుగా బ్లీచింగ్ కలుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్ష కాలంలో ప్రజలు ఎల్లప్పుడూ మిషన్ భగీరథ నీటిని కానీ, ప్లాంట్ లో కొన్న నీటిని కానీ కాచి చల్లార్చి తాగాలన్నారు. ప్రజలు తాగే ప్రతి నీటిని కాచి చల్లార్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తక్షణమే వాటర్ ప్లాంట్ లైసెన్స్ రెన్యువల్ చేసుకొని వారు చేసుకోవాలని, బి.ఎస్.ఐ. సర్టిపై ఉన్న క్లోరిన్ నే కలపాలన్నారు. తొందర్లోనే అన్ని షాపులు తనిఖీలు చేస్తామని, ప్రజలకు హాని కలిగించే వాటర్ ప్లాంట్



ను సీజ్ చేస్తామని, షాప్ లోని వర్కర్ లకు కానీ, యజమానులకు కానీ క్లోరిన్ ఎంత మేరకు కలపాలో తెలిసి ఉండాలన్నారు. అనంతరం గణేష్ హెూల్ సేల్ షాపును తనకి నిర్వహించారు. అందులో అమ్మే పలు వస్తువుల గడువు కాలం పరిశీలించి, బ్యాన్ అయిన ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించడంపై ఫైన్ వేశారు. పట్టణంలో బ్యాన్ అయిన ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని, ప్రజలు జమ్మికుంటను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ గా తీర్చి దిద్దడంలో సహకరించాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ లు మహేష్, సదానందం,ఈ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది తో పాటు పలువురు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కల్లూరు సబ్ కలెక్టర్..

తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్ట్ 20



తల్లాడ మండల తాసిల్దార్ కార్యాలయంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బందితో మాట్లాడుతూ వారికి ఉన్న సమస్య అడిగి తెలుసుకున్నారు .భూభారతి సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని పనులను పూర్తి చేయాలని ఆదేశించారు కార్యాలయంలోని రికార్డు రూమ్స్ పరిశీలించారు కార్యాలయంలో ఫర్నిచర్ ఇతర సామాగ్రి తొలగించవలసిందిగా తాసిల్దార్ కు సబ్ కలెక్టర్ సూచించారు కార్యాలయంలో అవసరమైన ఫ్యాన్లు సంకూర్చుకోవాలని సరైన వెలుతురు ఉండే విధంగా కార్యాలయ ఆవరణలో లైటింగ్ ఏర్పరచాలని తెలిపారు ప్రత్యేకంగా మహిళా సిబ్బందికి బాత్రూమ్స్ ఏర్పాటు చేయాలని తాసిల్దార్ తో మాట్లాడటం జరిగింది సాధ్యమైన వరకు సమస్యలు త్వరగా పరిష్కరించాలి అని తెలిపారు అక్టోబర్ 20 వరకు కొత్త సర్వేయర్లు శిక్షణ పూర్తి చేసుకుని వస్తారు అని అప్పుడు పనులు మరింత వేగంగా జరుగుతాయి అని సిబ్బంది కొరత వల్ల పనులు వేగవంతంగా జరగడం లేదని మండల తాసిల్దార్ మాట్లాడడం జరిగింది.

# డిల్లీలో రాజీవ్ సమాధి వద్ద నివాలర్పించిన కొర్ర అశోక్ నాయక్

తెలంగాణ పత్రిక /ఆగస్టు 19/ అడవిదేవులపల్లి :

రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఢిల్లీలో వీర్ భూమిలో ప్రాంగణంలో గల వారి సమాధి వద్ద మండల కాంగ్రెస్ నాయకులు కొర్ర అశోక్ నాయక్ ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిచిన్న వయస్సులో దేశప్రధాని గా బాధ్యతలు స్వీకరించి దేశాన్ని సాంకేతిక ఆర్థిక రంగంలో ఇతర దేశాలతో పోటీ పడుతూ దేశాన్ని శాంతిస్థాపనలో ముందు ఉంచారని అన్నారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ సందేశాన్ని వారి మాటలోవినిపించారు తన స్వంత్రతాన్ని గర్విస్తున్న భారతదేశాన్ని,తన స్వేచ్ఛను పరిరక్షించుకునే శక్తి గలదేశాన్ని వ్యవసాయంలో,పరిశ్రమలలో,అత్యున్నత సాంకేతిక రంగాలల్లో స్వాలంబన గలదేశాన్ని, కులము,జాతి,ప్రాంతము అనే అవరోధాలను సమైక్యత సూత్రబద్ధమైన దేశాన్ని, దారిద్ర్యము,సాంఘిక,ఆర్థిక అసమానతలు అనే బందాల నుండి ముక్తి పొందిన దేశాన్ని, నైతిక, అత్యాత్మిక విలువలతో సద్రుడమైన దేశాన్ని, ఈ ప్రపంచములో శాంతి స్థాపనకు నిర్భయ శక్తిగా రూపొందిన దేశాన్ని, ఆర్థికాభివృద్ధిని అత్యాత్మిక శాంతిని సమన్వయ పరిచి ప్రపంచానికే బోధించ గల దేశాన్ని, మన వారసత్వంలోని శక్తిని, యౌవన



వసంతంలోని సృజనాత్మక,మన ప్రజల అజేయమైన ఆత్మ సంపద కలిసి నవ నాగరికత గల దేశాన్ని మనమందరం నిర్మిద్దాం అని అనాడు.

# పునర్వసు నక్షత్రం సర్వ శ్రేష్టం

శేర్లింగంపల్లి నియోజకవర్గ తెలంగాణ పత్రిక ఆగస్టు 20,





శేర్లింగంపల్లి నియోజకవర్గం బిహెచ్ఎల్ లో ఎం ఐ జి ఫేస్ వన్ లోని రామాలయంలో ఈరోజు ఆగస్టు 20 పునర్వసు నక్షత్రం శ్రీ రాములవారి నక్షత్రం కావున ఈరోజు రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు,ప్రతి నెల పునర్వసు నక్షత్రంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహిస్తామని ఆలయ కమిటీ వారు , ఆలయ ప్రాంగణంలో అభయ ఆంజనేయ స్వామి యొక్క 36 అడుగుల విగ్రహము ప్రతిష్టిస్తామని ఆలయ కమిటీ వారు తెలిపారు ఈ యొక్క విగ్రహ ప్రతిష్ట లో పాల్గొనవలసిన వారు కమిటీని సంప్రదించవలసిందిగా ఆలయ కమిటీ ప్రెసిడెంట్ భీమ్ రెడ్డి, భాస్కరాచార్యులు, టివి రావు,సత్యనారాయణ, శ్రీకాంత్, శ్రీనివాస్, నారాయణ, ధనుంజయ బాబు, జనార్దన్ రెడ్డి, కే శ్రీనివాస్, ప్రభాకర్,లక్ష్మీరెడ్డి, మీనాక్షి, జ్యోతి,మాలతి, శ్రీజ, సుజా,కమిటీ సభ్యులు తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన అదనపు కలెక్టర్



హుజురాబాద్ ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మైనర్ రిపేర్ పనులను పరిశీలించారు. కళాశాలలో మీటింగ్ హాల్ లేకపోవడంతో ఆడిటోరియం నిర్మాణం అవసరాన్ని ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు వివరించారు. అలాగే గ్రిల్స్, మెట్లు, ఫ్యాన్లు, విద్యుత్ పనులపై కూడా సమాచారం అందించారు.తరువాత విద్యార్థులకు స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఐడీ కార్డులను ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవుతూ పాఠాలను అభ్యసించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.తర్వాత మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్త తొలగింపు కార్యక్రమం నిర్వహించి మొక్కలను నాటారు. అనంతరం అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌లను కళాశాల ప్రిన్సిపాల్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్లు కె.సుగుణ, ప్రసాద్, జీ.తులసీదాస్, కె.వి.వాసుదేవరావు, కె.మురళీమోహన్, జై విజేందర్ రెడ్డి, మల్లారెడ్డి, సుహాసిని, లైబ్రేరియన్ రాజేశం,



వెంకటరమణ, రాజేందర్, రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై బెల్టు, ఐడి కార్డులను బహూకరించిన ఉపాధ్యాయురాలు

తుర్కపల్లి, ఆగస్టు 20( తెలంగాణ పత్రిక)



తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు మీనాదేవి విద్యార్థులకు టై బెల్టులు, ఐడి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఏఏపిసి చైర్మన్ ఆకుల విజయలక్ష్మి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయురాలు అరుణ, రాధిక, మీనా, రమేష్, రజియా బేగం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక



# దైవ కృప తోనే ప్రజలు సుభిక్షం

- విగ్రహ ప్రతిష్టాపన

-పూజలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి.

సదాశివపేట, ఆగస్టు 20, తెలంగాణ పత్రిక )





దైవ కృపలోనే ప్రజలు సుభిక్షమని టీజీఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం నాడు లోపలి కోట హనుమాన్ మందిరం కమిటీ అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాడుగుల సర్వోత్తమ శర్మ పురోహిత బృందం ఆధ్వర్యంలో ఈశ్వర నవగ్రహ పునః ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన లోనే మనశ్శాంతి లభిస్తుందని ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడుచుకోవాలన్నారు. భక్తి లోనే భుక్తి విముక్తి దొరుకుతుందన్నారు. ఆ పార్వతీ పరమేశ్వరుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భగవంతుని వేడుకుంటున్నామన్నారు. అంతకు ముందు ఉదయం ఆవాహిత దేవత పూజ , తులాలగ్న సుముహూర్తమున యంత్ర విగ్రహ ప్రతిష్ట పూజలు మధ్యాహ్నం బలి ప్రధానం మహా పూర్ణావతి తదితర పూజలు నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ నవగ్రహ ప్రతిష్ట పూజలో పాల్గొన్నారు. పాల్గొనిఈకార్యక్రమంలో లోపటి కోట పద్మశాలి సంగం అధ్యక్షులు మునిపల్లి రామకృష్ణ. మాజీ కౌన్సిలర్ పట్లూరు నాగరాజుగౌడ్,లాల్ బంద్ సత్యనారాయణ, శంకర్ గౌడ్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, మునిపల్లి వెంకటేశం, మాణిక్ ప్రభు, రాష్ట్ర మాజీ బీసీ డైరెక్టర్ పట్నం సుభాష్, నాగారం పెంటయ్య. ఆంజనేయులు, మనోహర్, తదితర భక్త బృందం పాల్గొన్నారు.

## చేర్యాల పోలీస్ స్వామి సాహసానికి సెల్యూట్

-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో

చేర్యాల ఆగస్టు 20, (తెలంగాణ పత్రిక )



మంగళవారం ఉదయం చేర్యాల పెద్ద చెరువు లో నీటిమునుగుతున్న మహిళను గమనించి వెంటనే స్పందించి చెరువులోకి దిగి ఈదుతూ మహిళను కాపాడి గట్టుకు చేర్చి రక్షించిన చేర్యాల పోలీస్ తాండ్ర స్వామి గారి సాహసానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో సెల్యూట్ చెప్పి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం స్థానిక చేర్యాల పోలీస్ స్టేషన్లో పోలీస్ తాండ్ర స్వామి గారిని సిపిఎం బృందం శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ పోలీస్ తాండ్ర స్వామి గారు ప్రదర్శించిన సాహసం చొరవ వల్ల ఒక నిండు ప్రానాన్నీ నిలబెట్టగలిగారనీ ఇతనిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ అనుకోని ఆపద సమయాల్లో స్పందించే విధంగా అలవర్చుకోవాలని యువతకు పిలుపునివ్వడం జరిగింది. ఈ అభినందన కార్యక్రమంలో సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు రాళ్ల బండి భాస్కర్, బోయిని మల్లేశం, తుప్పతిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మోయ తుమ్మెద వాగును పరిశీలించిన కలెక్టర్

నంగునూరు, ఆగస్టు 20(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని మోయ తుమ్మెద వాగుపై ఘనపురం గ్రామం, ఖాతా గ్రామంలోని చెక్ డ్యామ్ లు లో లెవెల్ వంతెనలను బుధవారం జిల్లా కలెక్టర్ కె.హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పది రోజులుగా నీరు చెక్ డ్యామ్ నుండి ప్రవహిస్తోందని, ఇక్కడ నుండి కోహెడ మండలం మీదుగా లోయర్ మానేరు డ్యామ్ లోకి నీరు వెళ్ళుతోందని రెవెన్యూ సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. వర్షపాతం పెరిగితే లో- లెవెల్ వంతెన పైనుండి నీరు వెళతాయని ఆ సమయం రాకపోకలు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిరంతరం పర్యవేక్షణ చెయ్యాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. వంతెన కింది భాగంలోని పైప్ లలో గడ్డి తుంగ తొలగించాలని చెప్పారు. చెత్త చెదారం చేరకుండా చూసుకోవాలని ఆదేశించారు.

## హైస్కూల్లో ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం

తుర్కపల్లి, ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను మాజీ సర్పంచ్ గుండెబోయిన కృష్ణమూర్తి యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మాజీ యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్ మాట్లాడుతూ పాఠశాల ప్రహరీ గోడ సమస్య ఉందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లడంతో ఐదు లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేశారని అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజూష రాణి, ఉపాధ్యాయులు మహేష్, స్వామి, కవిత ,సుభాషిని గ్రామస్తులు గుండెబోయిన కొమరయ్య, కోట బిక్షపతి, బొడ్డు బాల నరసింహ, గుంటి బాల మల్లేష్, గుంటి గణేష్, గుండెబోయిన మహేష్, మల్లెబోయిన కుమార్ పాల్గొన్నారు.

# కవ్వంపల్లి ఇంట విషాదం

- అనారోగ్య సమస్యలతో రెండో అన్న రాజేశం మృతి

- అంతిమయాత్రకు తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

కరీంనగర్ టౌన్, రాపాక శంకర్, ఆగస్టు20(తెలంగాణ పత్రిక)

మానకొండూరు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇంట విషాదం చోటుచేసుకుంది. బుధవారం తెల్లవారుజాము 2.30 గంటల ప్రాంతంలో రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం (67)తుది శ్వాస వదిలారు. రాజేశం గత నెల రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. హైదరాబాద్ లో అధునాతన వైద్య చికిత్స అందినప్పటికీ పరిస్థితి విషమించిపోవడం తో రాజేశం ను హైదరాబాద్ ఆసుపత్రి నుంచి కరీంనగర్ లోని ఇంటికి తరలించారు. ఇంటికి చేరిన కొద్దిసేపటికే ఆయన తుది శ్వాస విడిచారు. రాజేశం కు భార్య, కుమారుడు,కుమార్తె ఉన్నారు. మృతి విషయం తెలియగానే జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు అధికారులు రాజేశం స్వగృహానికి తరలివచ్చి ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు రాజేశం కుటుంబ సభ్యులను, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ఓదారుస్తూ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కరీంనగర్ లోని వాల్మీకి నగర్ నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర అంగడి బజార్, గాంధీ రోడ్ మీదుగాకిసాన్ నగర్ లోని శ్మశాన వాటికకు చేరింది.అంతకు ముందు కిసాన్ నగర్ లోని చర్చ్ లో రాజేశం పార్థివ దేహానికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కిసాన్ చేశారు. అనంతరం కిసాన్ నగర్ లో గల గ్రేవ్ యార్డ్ లో క్రైస్తవ సంప్రదాయం ప్రకారం ఖననం చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్డీవో మహేశ్వర్, సివిల్, ట్రాఫిక్ ఏసీపీలతోపాటు పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు పురమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, నగర మండల పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, బండారు రమేష్, అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మద్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, పార్టీ నాయకులు తుమ్మెనపల్లి శ్రీనివాసరావు, గంకెడి లక్ష్మారెడ్డి,బుదారపు శ్రీనివాస్, బి.రాఘవరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, పసుల వెంకటి, అలవాల కోటి, మాతంగి అనిల్, కొమ్మెర దేవేందర్ రెడ్డి, మడుపు శ్యామ్, ప్రేమ్ కుమార్, కొండ్ర సురేష్, కనకం అశోక్,తాళ్లపల్లి నరేష్ గౌడ్, బక్కారెడ్డి,గొల్లెన కొమురయ్య, తీగల పుష్పలత , బందెల మహేందర్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బండారు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# రెండవ ప్రమాదక హెచ్చరిక జారీ చేశాం

-అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

-జిల్లా కలెక్టర దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తూ ఉండడంతో జిల్లాలోని రామన్నగూడెం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని, గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు గోదావరి వరద ఏటూరు నాగారం మండలం రామన్నగూడెం లో 15.83 మీటర్స్ చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేయడం జరిగిందని, ఏలాంటి ముప్పు ఏర్పడిన తక్షణమే అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. జిల్లాలోని వెంకటాపురం మండలంలో ఐదు కుటుంబాల వారిని, వాజేడు మండలంలో 15 కుటుంబాల వారిని, కన్నాయి గూడెం మండలంలో 33 కుటుంబాల వారిని, గోవిందరావుపేట మండలం లోని రెండు కుటుంబాల వారిని , ఏటూరునాగారం



మండలంలో 50 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలో 8 పునరావాస కేంద్రాలలో 75 కుటుంబాలకు చెందిన 216 మందిని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఇప్పటికే ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని వారితోపాటు జిల్లా పోలీసు యంత్రాంగం అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రజలకు సూచనలు చేశారు

వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నది తీర ప్రాంతాలకు వెళ్లరాదని తెలిపారు. వరద నీటిలో వాహన ప్రయాణాలు చేయరాదన్నారు. పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా ఉంచాలని తెలిపారు. అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు. గోదావరి పరిసర ప్రాంతాలలో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 7109 కు కాల్ చేయవచ్చని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# పిఆర్టియూ మహాధర్నాను విజయవంతం చేయండి

-దేవరుప్పులలో ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

-సిపిఎస్ ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పర్చాలి

-పిఆర్టియు మండల అధ్యక్షుడు అంబటి అంజయ్య

ఆగస్టు20(తెలంగాణ పత్రిక)

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్టియూ ఆధ్వర్యంలో సెప్టెంబరు 1 న ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని పిఆర్టియూ మండల శాఖ అధ్యక్షుడు అంబటి అంజయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల ఎంఆర్సి వద్ద మహాసభ పోస్టర్లను ఎంఈఓ గుంటిపల్లి కళావతి ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం అంజయ్య మాట్లాడుతూ 2004సెప్టెంబర్ ఒకటి తర్వాత అమలు పరుస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు పరచాలని డిమాండ్



చేశారు. పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. ఎలాంటి షరతులు లేని, కాంట్రిబ్యూట్ లేని విధంగా 30 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఉద్యోగికి ఉద్యోగి విరమణ అనంతరం ఎలాంటి అస్యూరెన్స్ లేకుండా ఉన్నటువంటి షేర్ మార్కెట్ పెట్టుబడులపై ఆధారపడిన స్థిరమైన పెన్షన్ లేని లోపభూయిష్టమైన , అసంబద్ధమైన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. అదేవిధంగా గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీ వెంటనే అమలు పరచాలన్నారు. పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఇచ్చే బిక్ష కాదని అది ఉద్యోగి ప్రాథమిక హక్కు అని అన్నారు. 1982 లో సుప్రీంకోర్టు తెలిపిందన్నారు. దశాబ్దాల కాలం సేవలందించిన ఉద్యోగికి మాత్రం పెన్షన్ లేదని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం మళ్లీ కొత్తగా ఏకీకృత పెన్షన్ అనే మరో కొత్త మోసానికి తెర తీసిందన్నారు. సిపిఎస్ గాని యుపిఎస్ గాని రెండు ఉద్యోగి పాలిట శాపంగా మారాయన్నారు. మహాధర్నాలో ప్రతి సిపిఎస్ ఉపాధ్యాయుడు తమ బాధ్యతగా పాల్గొని మహా ధర్నాను విజయవంతం చేసి ప్రభుత్వానికి మన పోరాట స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి గోలి తిరుపతి రెడ్డి, రాష్ట్ర బాధ్యులు వనం లక్ష్మణ్ రావు, దోసపాటి శ్రీనివాస్, మదన్ మోహన్ రెడ్డి, శోభారాణి, మెతుకురాజు, బైరీ అశోక్, దాసరి వెంకన్న, పద్మావతి, రామన్న, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# వయోజనులను అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస్ లక్ష్యం

నంగునూరు, ఆగస్టు 20( తెలంగాణ పత్రిక):

వయోజనులందరినీ అక్షరాస్యులుగా మార్చి సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ ముఖ్య ఉద్దేశమని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం ఉల్లాస్ మండల స్థాయి ఉపాధ్యాయులు, వీవోఏ సభ్యులకు శిక్షణ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వహించారు. నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామ స్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ దేశి రెడ్డి మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 16.68 కోట్ల మంది మహిళలు,9.08 కోట్ల మందు పురుషులు కలిసి మొత్తం 25.76 కోట్ల మంది వయోజనులు నిరక్షరాస్యులుగా ఉన్నారని తెలిపారు. 2009-10 నుంచి 2017-18 వరకు సాక్షర భారత్ కార్యక్రమం కింద వీరిలో 7.64 కోట్ల మంది అక్షరాస్యులుగా మారారని చెప్పారు. ఇంకా 18.12 కోట్ల మంది నిరక్షరాస్యులుగా మిగిలి పోయారని తెలిపారు. వీరిని అక్షరాస్యులుగా మార్చి సంపూర్ణ అక్షరా సాధించడమే లక్ష్యంగా ఉల్లాస్ పథకాన్ని ప్రవేశ పెట్టిందని తెలిపారు. నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ నిరక్షరాస్యత దేశాభివృద్ధికి ఆటంకంగా మారిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఆర్పీలు వై.రాంగోపాల్ రెడ్డి, బాలమల్లు ఉల్లాస్ కార్యక్రమంపై ఉపాధ్యాయులు, విఓఏ లకు శిక్షణ ఇచ్చారు. సీఆర్పీ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సీఎం అందాల పోటీ మీద పెట్టిన శ్రద్ధ రైతు సమస్యలపై పెట్టలేదు

- ముందు చూపులేని సీఎం వల్లనే యూరియా కొరత
- యూరియా కొరత తీర్చకపోతే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం
- మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

నంగునూరు, ఆగస్టు 20(తెలంగాణ పత్రిక):

సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన తెచ్చాడని, రేవంత్ రెడ్డి అందాల పోటీ మీద పెట్టిన శ్రద్ధ, యూరియా సరఫరా మీద పెట్టలేదని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా సమీక్ష చేయకుండా ఇంతటి దుస్థితి తెచ్చాడు అని



ఆరోపించారు. కేసీఆర్ రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే.. రేవంత్ రెడ్డి రైతులను అత:పాతాళంలో పడేశారని చెప్పారు. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగితే... రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని, యూరియా కొరతతో రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం కుంభ కర్ణుడిలా నిద్రిస్తోందన్నారు. పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదని చెప్పారు.వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు రూ.1300 కోట్ల బోనస్ డబ్బులు ఇవ్వలేదన్నారు. బడే బాయ్ నరేంద్ర మోడీ, చోటా బాయ్ రేవంత్ రెడ్డి కలిసి రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు. రైతులు యూరియా కొరతతో అల్లాడుతుంటే కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు సీఎం రేవంత్ రెడ్డి 51సార్లు డిల్లీ వెళ్ళి సాధించారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నోరు విప్పితే కేసీఆర్ తిట్టడం తప్ప సాధించింది ఏమిటి అని ప్రశ్నించారు. వెంటనే రైతులకు యూరియా అందించాలని, లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదన్నారు. ఊర్లలో కాంగ్రెస్ మంత్రులను, కాంగ్రెస్ నేతలను తిరగనివ్వమని, ఎక్కడికక్కడ అడ్డుకుంటామని పేర్కొన్నారు.

# అత్యవసర వాహనాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ములుగు జిల్లాలోని అత్యవసర సేవలు అందించే అంబులెన్స్ లను బుధవారం రోజున జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేసి అత్యవసర పరిస్థితిలో క్షతగాత్రులకు ప్రధమ చికిత్స కోసంఅందించేమందులు,పరికరాలు అన్ని అందుబాటులో ఉన్నాయా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకుని,కాలం చెల్లిన మందులు ఉంచుకోరాదని,ఏ ఆపద వచ్చిన సంబంధిత పరికరాలు ,అత్యవసర మందులు,ప్రాణవాయువు అన్ని పని చేసేలా ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం వాహన పనితీరు, సిబ్బంది



హాజరు,మందులు వివరాల రికార్డులను పరిశీలించి సీసనల్ వ్యాధుల పట్లఅప్రమత్తంగాఉండి,అత్యవసర సమయంలో సమాచారం అందిన వెంటనే స్పందించి మెరుగైన వైద్యం సేవలు అందించాలని సూచించారు. డిఎం హెచ్ఓ వెంట ములుగు జిల్లా అత్యవసర



వాహనాల కార్యనిర్వహణాధికారి రాజ్ కుమార్,అంబులెన్స్ సిబ్బంది ఈఎంటిలు,రాజేష్,యుగంధర్ ప్రశాంత్,పైలట్లు మార్కెండయ్య, శంకర్ ఉన్నారు.

# జన్నారం మండల ప్రజలు పండుగలు ఘనంగా నిర్వహించుకోవాలి

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)

జన్నారం మండల ప్రజలు పండుగలు ఘనంగా నిర్వహించుకోవాలని జన్నారం మండల హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. బుధవారం జన్నారం మండల కేంద్రంలోని రామాలయంలో హిందూ ఉత్సవ



సమితి నాయకులు సమావేశం నిర్వహించి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అత్తే రఘు, ప్రధాన కార్యదర్శిగా ఒడిపల్లి రాజేష్, గౌరవ అధ్యక్షులుగా అడ్డగూరి భూమన్న, కార్యదర్శిగా తుడుం జితేందర్, కోశాధికారిగా అప్పాల జలపతి, సోషల్ మీడియా కన్వీనర్ గా గోనెసత్యం, నల్లపు కృష్ణ, ఉపాధ్యక్షులుగా బెడద గోపాల్, ఆర్.పూర్ణాచారి, చేపూరి గోపాల్, గుంటు కొమురయ్య, బద్రి నాయక్, సలహాదారులుగా చెట్పల్లి రాజన్న, సిద్ది ప్రభాకర్, గొల్లపల్లి దేవేందర్, శ్రీరాముల గంగాధర్, రాగుల రామచంద్రం, కసుల పూరి నరేష్, ఎరుకల రమేష్ గౌడ్, గోలి చందు, కందుల రమేష్, చెరకు ప్రణయ్, పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ



లక్షెట్టిపేట, ఆగష్టు 20, తెలంగాణ పత్రిక :

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఐ ఈ ఆర్ సి కేంద్రం ,ప్రాథమిక పాఠశాల బస్టాండ్ లను జిల్లా విద్యాధికారి మంచిర్యాల యాదయ్య బుధవారం సందర్శించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని రికార్డుల పరిశీలన, మధ్యాహ్న భోజనమును , భవిత కేంద్రంలో వసతులను, రికార్డులను, బస్టాండ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారి చౌదరి, మండల విద్యాధికారి శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, కే శ్రీనివాస్ ఐఆర్పీలు రమేష్ ,శంకర్ సిఆర్పిలు సురేష్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

# 24 ఏండ్లు గడుస్తున్న స్వంత భవనం కలగానే మిగిలిపోయింది

-శ్రీశైలం రహదారి పై రాస్తోరోకో .......ఎస్ఎఫ్ఐ
-అసంపూర్తిగా ఉన్న ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం పూర్తి చేయాలి

అమంగల్ ఆగష్టు 20 తెలంగాణ పత్రిక

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అమనగల్లు కమిటీ ఆధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని పూర్తి చేయాలని శ్రీశైలం రహదారిపై రాస్తోరోకో చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి కార్యదర్శి బి. శంకర్ మాట్లాడుతూ ఈప్రాంతానికి ఎమ్మెల్యే లు మారుతున్న ప్రభుత్వాలు మారుతున్నా ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులు మాత్రం పూర్తి




కావటం లేదన్నారు. 24 ఏండ్లు గడుస్తున్న స్వంత భవనం కలగానే మిగిలిపోయిందన్నారు. స్వరాష్ట్రంలో కూడా చెట్ల కింద ఆరుబయట చదువులు కొనసాగే దుస్థితి మారిందన్నారు. కనీసం విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది అన్నారు. గత ప్రభుత్వం జూనియర్ కళాశాల నిర్మాణానికి కృషి చేయకుండా కాలయాపన చేసిందనీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు గడుస్తుంది ఈ ప్రభుత్వం అయిన కళాశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేసి భవిష్యతు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థులను కలుపుకొని ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ శంకర్, ఎస్ ఎఫ్ ఐ అమనగల్లు కార్యదర్శి కుర్మిద్ద శివ, శివ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు

-గణేష్ మండపాల వద్ద పోలీస్ శాఖ వారి అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి.
-డి జే నిర్వాహకులకు వేములవాడ రూరల్ సీ ఐ శ్రీనివాస్ సూచనలు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక ఆగస్టు 20)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల పరిధిలోని డి.జే యజమానులతో వేములవాడ రూరల్ సీ ఐ శ్రీనివాస్, సమావేశం నిర్వహించి వారికి తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీ ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన ,యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ,శోభయత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని,అధిక శబ్దాలు చేసే డి.జే ల వలన చిన్న పిల్లలు,విద్యార్థుల చదువుకు,వృద్ధులు ఆరోగ్యనికి ఇబ్బంది కలుగుతుంది అని ప్రజలు శాంతి యుత వాతావరణం లో భక్తి శ్రద్దలతో వినాయక చవితి జరుపుకోవాలి సిఐ శ్రీనివాస్ తెలిపారు.

# ఆంజనేయ స్వామి దేవాలయం బట్టల బజార్ శిఖర పునః ప్రతిష్ట కార్యక్రమం

-ఆలయ అధ్యక్షులు బరాడి శివ

సదాశివపేట, ఆగస్టు 20,(తెలంగాణ పత్రిక )

శిఖర పునః ప్రతిష్ట కార్యక్రమం రెండు రోజులుగా నిర్వహించినట్లు తెలియజేశారు ఈరోజు ఉదయం శిఖరానికి విశేషమైనటువంటి ఔషధీ స్నానము తదుపరి ఆవాహిత మంట ఆరాధన రుద్ర స్వాకారహవనము, మన్య సూక్త హవనము నిర్వహించి ముహూర్త సమయానికి శిఖర స్థాపన చేసినట్లు తదుపరి దిగ్బలి పూర్ణాహుతి ఆంజనేయ స్వామికి మహా మంగళ



హారతి భక్తులకు మహాప్రసాదం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట అర్చకులు రవికాంత్, విజయ్ స్వామి,నాగ భూషణం స్వామి, బాలరాజు, రవి,బరడి సాయి,చంద్రకాంత్, పరిగి శ్రీనివాస్,సాయి రామ్, దీపక్,దేవాలయ కమిటీ గౌరవ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన

-కోదాడ సబ్ డివిజన్ షీ టీం ఎస్సై మల్లేష్ -

కోదాడ : ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక )

సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీమ్స్, సైబర్



నేరాలపైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ ఎస్సై మల్లేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలపై వేధింపులు జరిగితే షీ టీమ్ నెంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలని, సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. షీ టీం సేఫ్ యాప్ పై మహిళలు అవగాహన కలిగియుండాలని అన్నారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలు, గంజాయి, గేమింగ్ యాప్, లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందయ్య , షీ టీం మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత, సాయి జ్యోతి, నాగేంద్ర బాబు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గోన్నారు.

# విద్యుత్ అధికారుల పొలం బాట

లక్షెట్టిపేట, ఆగష్టు 20 తెలంగాణ పత్రిక :

రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వెంకట్రావుపేట



గ్రామంలో పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు విద్యుత్ సిబ్బంది కలిసి వంగిన పోల్స్ సరి చేయడం ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎర్తింగు మరియు లూస్ లైన్స్ సరిచేశారు. ఈ సందర్భంగా ఏ ఈ గణేష్ మాట్లాడుతూ.. రైతులు పొలాలలోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి దాని ద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే రైతులు విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని అగ్రికల్చర్ కు నాణ్యమైన విద్యుత్ అందిచడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి రవి కుమార్ (ఎల్ ఐ), ఎం సతీష్ (ఎల్ ఎం) స్థానిక విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

ఆమనగల్లు ఆగస్టు 20 తెలంగాణ పత్రిక

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ చౌరస్తాలో భారతరత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణం లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, మాజీ మండల అధ్యక్షుడు రాములు , బ్లాక్ ఉపాధ్యక్షులు ఖలీల్ , మైనారిటీ నాయకులు ఖాదర్, అలీం, కాంగ్రెస్ జిల్లా నాయకులు కాలే మల్లయ్య, మల్లేష్, సుదర్శన్, శ్రీశైలం, శేఖర్ గౌడ్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, సురేష్, యూత్ మండల ఉపాధ్యక్షుడు కృష్ణ, సాయిలు, హరిలాల్, శ్రీపాల్, దేవరశెట్టి మహేష్, రఫీ, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## డాక్టరేట్ పొందిన వల్లంపట్ల వాసి

ఇల్లంతకుంట ఆగస్టు 20 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎగుర్ల కిషన్ తండ్రి బాలయ్య మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను పొందారు. ఈ సందర్భంగా కిషన్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు బంధువులు. అదేవిధంగా రహీంఖాన్ పేట గ్రామంలోని మోడల్ స్కూల్ లో జువాలజీ ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న రాగ మాలిక కు పి హెచ్ డి పట్టా లభించింది. మంగళవారం హైదరాబాదులో జరిగిన ఓయూ స్నాతకోత్సవ కార్యక్రమంలో గవర్నర్ విష్ణు దేవ్ శర్మ, ఇస్రో చైర్మన్ వి నారాయణ, విసి చేతుల మీదుగా ఆమె ఈ పట్టాను అందుకున్నారు. టాక్సోనా గ్రాండిస్‌లో కీటకాల పెస్ట్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై ప్రొఫెసర్ ఎం.మాధవి పర్యవేక్షణలో పరిశోధనలు చేసి ఆమె ఈ పట్టాను పొందారు. కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ మరియు ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్

తెలంగాణ పత్రిక,వేములపల్లి ఆగస్టు 20:



వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన ఎల్గపల్లి సతీష్ సూర్యాపేట పట్టణంలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చుక్కయ్య గౌడ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లంపట్ల ప్రవీణ్, కోల సైదులు, చింతకాయల వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.ం

## పేద ప్రజలు కోసం ఇళ్ల స్థలాలు పరిశీలించిన సత్తుపల్లి ఎమ్మెల్యే

తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్ట్ 20




తల్లాడ మండలం పినపాక గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తల్లాడ మండలం- పినపాక గ్రామం లో భూమి లేని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు అందించాలి అని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి స్థలంపరిశీలించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లోపాల్గొన్నారు వారితో పాటు కల్లూరు %ూవీజ% చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, సీనియర్ నాయకులు గుర్రం శ్రీను, యూత్ కాంగ్రెస్ కిరణ్,తల్లాడ మండలం, పినపాక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, పినపాక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోదాడలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

కోదాడ : ఆగస్టు 20 ( తెలంగాణ పత్రిక )



భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్, కోదాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావులు అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జీవితం దేశానికి అంకితం, యువతకు ఎన్నో మార్గదర్శకాలను దిశానిర్దేశం చేశాడని పార్టీ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు పరిచయం చేసింది రాజీవ్ గాంధీ అని రాజీవ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నేని బాబు, సిహెచ్ శ్రీనివాసరావు, ధన మూర్తి,పాలూరి సత్యనారాయణ,డేగ శ్రీధర్, పంది తిరపయ్య, సైదా నాయక్, శ్రీనివాస్ యాదవ్, కాంపాటి శ్రీను, పిడత శ్రీను, నెమ్మది దేవమణి, కాంపాటి పుల్లయ్య,కొండల రెడ్డి, వీరారెడ్డి, బాల్ రెడ్డి, సూర్యనారాయణ, బాగ్దాద్, బాజన్, వెంకటేశ్వర్లు, బాబా,ముస్తఫా, దావల్,రజనీకాంత్, లైటింగ్ ప్రసాద్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గడప పూజ కార్యక్రమంలో పాల్గొన్న21వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోయల్ కార్ మస్తాన్ -సుజాత

వేములవాడ,ఆగస్టు,20, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణం లో 21 వ వార్డు ఉప్పుగడ్డ వీధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భాగంలో గడప పెట్టుకొనె పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తో పాటు 21 వార్డు ఇన్చార్జి కోయల్ కార్ మస్తాన్-సుజాత పాల్గొన్నారు. అనంతరం కోయల్ కార్ మస్తాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఇట్టి గడప పూజా కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు. వస్తాదు కృష్ణ, కూర దేవయ్య, సగ్గు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ గ్రాండ్ రెస్టారెంట్ కు ఎటువంటి అనుమతులు లేవు

-ఏదో వచ్చామా వెళ్ళామా అన్న రీతిగా ఫుడ్ ఇన్స్పెక్టర్ తీరు

-కల్తీ బిర్యానీ తిన్న నాటి సంఘటన బహిర్గతం చేయలేదు. నేటి సంఘటన బహిర్గతం చేస్తారా ?

-నాడు మున్సిపాలిటీ నేడు కార్పొరేషన్ లో ఎటువంటి అనుమతులు లేని రైస్ గ్రాండ్ రెస్టారెంట్

-అధికారుల అండదండలతో విర్రవీగుతున్న యాజమాన్యం

-మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అన్న రీతిగా యాజమాన్యం తీరు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 20 తెలంగాణ పత్రిక




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో అక్రమ బిర్యాని రెస్టారెంట్లు రోజురోజుకి జోరు అందుకుంటున్నాయి. ఫుడ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ లేకపోవడం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫుడ్ ఇన్స్పెక్టర్ లేకపోవడంతో అక్రమ బిర్యాని రెస్టారెంట్లు మూడు పూలు ఆరుకాయలుగా వారి వ్యాపారాలు కొనసాగుతున్నాయి. గత మూడు నెలల క్రితం కుళ్ళిపోయిన బిర్యాని రైస్ గ్రాండ్ రెస్టారెంట్లో రావడంతో బాధితులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే సానిటేషన్ సిబ్బంది స్పందించి రెస్టారెంట్లో కుళ్లిపోయిన బిర్యాని నీ గుర్తించి పరీక్షల నిమిత్తం పంపించినారు. సంఘటన జరిగిన వారం తర్వాత ఫుడ్ ఇన్స్పెక్టర్ బృందం రైస్ గ్రాండ్ హోటల్లో పర్యవేక్షించి అన్ని రకాల శాంపిల్స్ సేకరించి వెళ్లడం జరిగింది. కంప్లైంట్ ఇచ్చిన వారికి గాని ఉన్నతాధికారులకు నివేదిక అందజేయకపోవడం వారి పనితనానికి నిదర్శనం. కుళ్ళిపోయిన బిర్యాని సంఘటన జరిగిన రోజే ఫుడ్ ఇన్స్పెక్టర్ రావాల్సింది. కానీ వారు వారం తర్వాత తీరికగా రావడంతో అక్కడ ఏమి జరిగి ఉంటుందో ప్రతి ఒక్కరికి అర్థమైంది. మరలా అటువంటి సంఘటనే ఆగస్టు నెలలో జరిగింది. పాల్వంచ నుంచి వచ్చిన ముగ్గురు యువకులు బిర్యాని తింటుండగా ఒకరికి కుళ్ళిపోయిన బిర్యాని మాంసం రావడంతో వారు యాజమాన్యాన్ని నిలదీయడం యాజమాన్యం వారితో భేరసారాలు జరపడం వారు తిరస్కరించడంతో వారిని బెదిరించడం జరిగింది.ముగ్గురులో ఒకరు హాస్పటల్ పాలు అయిన సంఘటన జరిగింది. వారు ఏకంగా కలెక్టర్ కార్యాలయంలోనే ఫిర్యాదు చేసినారు. అప్పుడు కూడా ఫుడ్ ఇన్స్పెక్టర్ సంఘటన జరిగిన మరుసటి రోజు వచ్చి శాంపిల్స్ సేకరించి వెళ్లడం జరిగింది. ఏదో వచ్చామా వెళ్ళామా అన్న తీరుగా ఫుడ్ ఇన్స్పెక్టర్ తీరు పలువురి బిర్యాని ప్రియులకు ఆగ్రహం తెప్పిస్తుంది. మూడు నెలల క్రితం జరిగిన సంఘటన నేటి వరకు దానికి సంబంధించిన రిపోర్టు బహిర్గతం చేయని ఫుడ్ ఇన్స్పెక్టర్లు. మరలా ఆగస్టులో జరిగిన సంఘటన జరిగిన రోజు రాకుండా మరుసటి రోజు వచ్చిన ఫుడ్ ఇన్స్పెక్టర్లు. ఇదంతా చూస్తుంటే రెస్టారెంట్లకు అండగా ఫుడ్ ఇన్స్పెక్టర్ లే అండగా ఉంటున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. సంఘటన జరిగి ఎన్ని రోజులు అవుతున్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని పలువురు వాపోతున్నారు. రైస్ గ్రాండ్ రెస్టారెంట్ కు ఎటువంటి అనుమతులు ఆనాటి మున్సిపాలిటీ నుండి గాని నేటి కార్పొరేషన్ నుండి గాని లేవు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆయన కూడా అధికారుల అండదండలతో రైస్ గ్రాండ్ రెస్టారెంట్ మూడు పూలు ఆరు కాయలుగా విరజల్లుతుంది. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు శాశ్వతంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ ని ఏర్పాటు చేయాలని రైస్ గ్రాండ్ రెస్టారెంట్లో కుళ్ళిపోయిన బిర్యాని తిన్నవారికి న్యాయం చేయాలని ఇటువంటి రెస్టారెంట్లను తీసివేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద రోడ్డు డైవర్షన్ పాయింట్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ

-జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలి : కలెక్టర్ జితేష్ వి.పాటిల్

-అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 20 తెలంగాణ పత్రిక





ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది.కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు.ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ జిల్లా పోలీస్ శాఖ లోతట్టు ప్రాంత ప్రజలకు అండగా ఉంటుందని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ గార్లు దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పాయింట్ ను తనిఖీ చేసి,ఒకవేళ గోదావరి ఉధృతి మరింతగా పెరిగినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం భద్రాచలం వద్ద కరకట్టపై నుండి గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించారు.భద్రాచలం పట్టణవాసులతో పాటు పరిసర లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని,అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలివెళ్లే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు.అక్కడ విధులలో ఉన్న NDRF మరియు DDRF బృందాల అధికారులకు కూడా పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కేటీపీఎస్ ఆధునికీకరణకు కేంద్రం ప్రోత్సాహకం అందించాలి

-రెండో యూనిట్ విస్తరణకు..పాత థర్మల్ స్టేషన్లకు ఆర్థిక సహకారమివ్వాలి

-లోక్ సభలో 377 నిబంధన కింద కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

(తెలంగాణ పత్రిక ఆగస్టు 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కేటీపీఎస్ ఆధునికీకరణకు కేంద్రం ప్రోత్సాహకం అందించాలిలి రెండో యూనిట్ విస్తరణకు..పాత థర్మల్ స్టేషన్లకు ఆర్థిక సహకారమివ్వాలి లోక్ సభలో 377 నిబంధన కింద కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఢిల్లీ:లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ( కేటీపీఎస్ ) ఆధునికీకరణ, పాత ప్లాంట్ల పునరుద్ధరణకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ చొరవ చూపాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం.. 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు. దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతమైంది.. తెలంగాణ రాష్ట్రంలో 820 మెగావాట్ల విద్యుత్తును అందిస్తున్న.. ఈ కేటీపీఎస్ ప్లాంట్ దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతమైందని ఎంపీ రఘురాం రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా.. రెండు 800 మెగావాట్ల యూనిట్లుగా ఆధునికీకరణ చేపట్టాలని అన్నారు. 500 ఎకరాల్లో విస్తరించి ఉన్న కేటీపీఎస్ కు పుష్కలమైన బొగ్గ నిల్వలు, నీటి సరఫరాకు కిన్నెరసాని రిజర్వాయర్, రైల్వే లైన్ల అనుసంధానం, సబ్ స్టేషన్లు మరియు విద్యుత్ సరఫరా లైన్లు ఉన్నట్లు వివరించారు. పాత థర్మల్ స్టేషన్లకు ఆర్అండ్ఎం వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల కింద.. రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో సాంకేతిక సహకారం, ఆర్థిక తోడ్పాటు అందించాల్సిందిగా కోరారు. ఢిల్లీ:లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ( కేటీపీఎస్ ) ఆధునికీకరణ, పాత ప్లాంట్ల పునరుద్ధరణకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ చొరవ చూపాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం.. 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు. దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతమైంది. తెలంగాణ రాష్ట్రంలో 820 మెగావాట్ల విద్యుత్తును అందిస్తున్న.. ఈ కేటీపీఎస్ ప్లాంట్ దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతమైందని ఎంపీ రఘురాం రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా.. రెండు 800 మెగావాట్ల యూనిట్లుగా ఆధునికీకరణ చేపట్టాలని అన్నారు. 500 ఎకరాల్లో విస్తరించి ఉన్న కేటీపీఎస్ కు పుష్కలమైన బొగ్గ నిల్వలు, నీటి సరఫరాకు కిన్నెరసాని రిజర్వాయర్, రైల్వే లైన్ల అనుసంధానం, సబ్ స్టేషన్లు మరియు విద్యుత్ సరఫరా లైన్లు ఉన్నట్లు వివరించారు. పాత థర్మల్ స్టేషన్లకు ఆర్అండ్ఎం వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల కింద.. రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో సాంకేతిక సహకారం, ఆర్థిక తోడ్పాటు అందించాల్సిందిగా కోరారు.

# సర్వే చేసి ప్రభుత్వ భూములకు హద్దులు నిర్ణయించాలి

-అక్కపెల్లి రవీందర్-

కొడిమ్యాల, ఆగస్ట్ 20: తెలంగాణ పత్రిక.



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ, అరణ్య (ఫారెస్ట్), దేవదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్న నేపథ్యంలో,వాటిని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ అక్కపెల్లి రవీందర్ వినతిపత్రం సమర్పించారు.ఆయన మాజీ బీజేపీ మండల అధ్యక్షులు మరియు ఆర్టీఐ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.డిఎఫ్ఓ జగిత్యాల సూపరింటెండెంట్ గంగాధర్ కు, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, జిల్లా ఫారెస్ట్ అధికారులు, అసిస్టెంట్ ఎండోమెంట్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు రవీందర్ తెలిపారు."2017లోనే మేము భూముల ఆక్రమణలపై అధికారులకు నివేదించాము. అయితే ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఫలితంగా అనేక గ్రామాల్లో ప్రభుత్వ భూములు, చెరువులు, దేవాలయ స్థలాలు, అరణ్య భూములు వ్యక్తుల చేతుల్లోకి పోతున్నాయి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే, నల్లగొండ దేవస్థానం భూముల పరంగా ఎవరి అధీనంలో ఉన్నాయన్న విషయంపై ఆర్టీఐ ద్వారా సమాచారం కోరినప్పటికీ, దేవాదాయ శాఖ నుండి స్పందన రాలేదని తెలిపారు.గ్రామాల్లో ప్రజలకు స్పష్టత ఇవ్వాలంటే, భూములకు హద్దులు నిర్ణయించి, వాటి వివరాలను ఆయా గ్రామాల గ్రామపంచాయతీ నోటీసు బోర్డులపై, తహసిల్దార్ కార్యాలయాల వద్ద ప్రచురించాలని ఆయన కోరారు.ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కూడా ఆయన వినతిపత్రంలో కోరారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన చికిత్స అందించాలి : జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య







**-నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్పేషంట్లతో మాట్లాడి వైద్యసేవలపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్ ఆసుపత్రిలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచన**

తెలంగాణ పత్రిక ఆగస్టు 20

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి మరియు మాతా-శిశు సంరక్షణ కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఔట్ పేషెంట్, ఇన్‌పేషెంట్ వార్డు, లేబర్ రూమ్, మాతా-శిశు సంరక్షణ విభాగం, ఫార్మసీ, ల్యాబ్, డయాలసిస్ సెంటర్, జనరేటర్ విభాగాలను సమీక్షించారు. ఉద్యోగుల హాజరు రిజిస్టర్, మెడిసిన్ స్టాక్, రోగులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. పేషంట్లతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్యసేవల స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వానాకాలంలో డెంగ్యూ, వైరల్ ఫీవర్, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలి. అవసరమైన మందులు, రక్తపరీక్ష కిట్లు, తగినంత సిబ్బంది అందుబాటులో ఉండాలి. ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా డి.సి.హెచ్ అధికారి ఆసుపత్రిలో 50 పడకల అదనపు వార్డు అవసరం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ సంబంధిత ప్రపోజల్ పంపాలని సూచించారు. ఆసుపత్రిలో విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జనరేటర్‌లో సాంకేతిక లోపాలు లేకుండా ముందుగానే సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం డయాలసిస్ సెంటర్‌ను కూడా పరిశీలించి, అందులోని సదుపాయాల స్థితి గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, రెవెన్యూ అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు లేని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు వచ్చింది సర్కారుపై అన్నదాతల ఆగ్రహం








**-యూరియా కొరత రైతన్నకు చుక్కలు**
**-సాగు పనులు వదులుకొని పొద్దంతా పడిగాపులు**
**- రైతులకు యూరియా కొరత తీరేది ఎప్పుడో?**
**-ఆగ్రహంతో ధర్నాకు దిగిన అన్నదాతలు**
**-రైతులకు మద్దతు తెలిపిన పెద్ది**
**-డివిజన్ వ్యాప్తంగా యూరియా తిప్పలు**
**-మంత్రుల మాటలు ప్రకటనలకే పరిమితమా**
**-కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతులకు ఏ లోటు ఉండదన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**-ఈ దుస్థితికి ఏం సమాధానం చెప్తారని**
**-మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట ఆగస్టు 20 తెలంగాణ పత్రిక

రైతులను యూరియా కొరత వేధిస్తుంది వ్యవసాయ శాఖ ఆఫీసులు గోదాములు ఎరువుల షాపుల వద్ద అన్నదాతలు పడిగాపులు. గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గంలో ఏ మండలంలోనైనా ఇదే పరిస్థితి లైన్లో చెప్పులు పెట్టి మరి వేచి చూడాల్సిన దుస్థితి అవసరానికి తగినంత యూరియాను ప్రభుత్వం సరఫరా చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం. యూరియా కోసం క్యూలు కట్టే పరిస్థితి ఉండదని తెలంగాణ రాష్ట్రంలో ఆ పరిస్థితి రాదని చెప్పిన ముఖ్యమంత్రి ఈ దుస్థితికి ఏం సమాధానం చెప్తారని. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలోని రైతు వేదిక వద్ద యూరియా బస్తాల కోసం ధర్నా నిర్వహిస్తున్న రైతులకు మద్దతుగా ధర్నాలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .....ఈ సందర్భంగా మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ అధికారులు కుమ్మక్కై సామాన్య రైతులను యూరియా కోసం ఇబ్బందులకు గురి చేస్తున్నారు. యూరియా బస్తాలు దొరకక రైతులు తీవ్ర మానసిక ఆందోళనలో ఉంటే స్థానిక శాసన సభ్యులు గాని మంత్రులు గాని రైతుల సమస్య పైన మాట్లాడకపోవడం దురదృష్టకరం.రేవంత్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయి.యూరియా కొరకు రైతులు అరిగోస పడుతున్నారు అర్ధరాత్రి 2 గంటల నుండి గిరిజన మహిళలు సన్నకారూ రైతులు 7 నుండి 8 గంటల పాటు క్యూలో నిలబడిన కూడా వారికి టోకెన్లు ఇవ్వకపోవడం దుర్మార్గం .అధికార పార్టీ నాయకులకు కార్యకర్తలకు టోకెన్లు ఇండ్లల్లకు పంపుతున్నారు . ఎక్కడ క్యూ లైన్ లో చూసిన కూడా అధికార పార్టీ వాళ్ళు చాలా తక్కువ మంది కనిపిస్తున్నారు...వాళ్లకు కూడా భూములు ఉన్నవి కదా వాళ్లందరికీ ఎలా యూరియా అందుతుంది ఏ పద్ధతులో అందుతుంది అనేది చర్చ జరుగుతుంది .వరంగల్ జిల్లాలో యూరియా సమస్య చాలా తీవ్రంగా ఉంది అధికార పార్టీ ఎమ్మెల్యే మాధవ రెడ్డి. జిల్లా మంత్రులు గాని ఉన్నతాధికారులు కూడా ఏనాడు సమీక్ష నిర్వహించలేదు.ఆఫీస్ గేటు తీయగా ముందుకే యూరియా కోసం వందలాదిగా తరలివచ్చిన రైతులు, మహిళా రైతులు.యూరియా కోసం తెల్లవారుజామున 3 గంటలకే రైతు వేదిక.బుధరావుపేట వద్దకు చేరిన 8 గ్రామాల ప్రజలు.వర్షంలోనూ యూరియా కోసం అరకిలో మీటర్ మేర క్యూ కట్టిన 8 గ్రామాల రైతులు.వచ్చింది 400 బస్తాల యూరియా వందలాది గా రైతులు లైన్లల్లో వేచి చూస్తున్నారూ.ముందస్తు ప్రణాళిక లేకపోవడం వర్షాకాల పంటకు ముందస్తుగా చర్యలు తీసుకోక పోవడ%శీ% లో ప్రభుత్వం విఫలమైంది.కేవలం 12 శాతం కమిషన్ల మీద ఆధారపడినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కమిషన్ల మీద ఉన్న ప్రేమ రైతులకు సంబంధించినటువంటి వ్యవసాయం మీద యూరియా మీద లేకపోవడం దుర్మార్గం అధికార పార్టీ నాయకులకు ఇండ్లల్లోనే యూరియా అందించడం జరుగుతుంది.వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గానికి పాకాల ఆయకట్టు రైతులకు సరిపడ యూరియా నిల్వలు తీసుక రావాలి .లేకుంటే 2 ,3 రోజులలో రైతుల మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఆందోళన నిర్వహిస్తుంది.కాంగ్రెస్ నాయకులు, వ్యవసాయ అధికారులు కుమ్మక్కై యూరియా కోసం రైతులను హరిగోశ పెడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఓ డి సి ఎమ్మెస్ చైర్మన్ రామస్వామి నాయక్ , మార్కెట్ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ ,తాజా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,రైతులు పాల్గొన్నారు.

## న్యాల్కల్ మండలం లో రేషన్ కార్డ్ మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమం

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 20(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ నియోజకవర్గం లోని న్యాల్కల్ మండలం లో రేషన్ కార్డు మంజూరు పత్రాలు పంపిణికార్యక్రమం చింగేపల్లి అత్నూర్ డప్పూర్ మాల్గి మర్యాంపూర్ చల్కి గ్రామాలలో రేషన్ కార్డుల మంజూరు పత్రాలను పంపిణీ చేసినారు మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ గారు మరియు ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన లో దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల లో ఇది ఒకటి గత పాలకులు 10 సంవత్సరాలలో ఏ ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోవడం దురదృష్టం అన్నారు ఎంతో నిరుపేదలు ఉన్న గత ప్రభుత్వం పట్టించుకోలేదు కానీ



మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాలన ఎలా ఉండాలో ప్రజలు కష్టాలను చూసిన వ్యక్తిగా రైతు కుటుంబంలో పుట్టి ప్రజలను ఆదుకోవాలని ప్రజా పాలన చేయడం జరిగింది అందరూ ఈ కాంగ్రెస్ పార్టీ వైపు ఉండి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మరియు రాబోయే స్థానిక సంస్థలు కాంగ్రెస్ పార్టీని గెలిపియాలని మండల నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి బి చంద్రప్ప, నెల్కల్ సొసైటీ చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, మాజీ మండల ఉపాధ్యక్షులు మొహమ్మద్ గౌసోద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శామ్యూల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు మొహమ్మద్ రఫీయూద్దిన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి కిరణ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ గిర్ధవర్ శ్యామ్ రావు పాటిల్, సమియోద్దీన్, హాజీ పటేల్, మాజీ ఎంపీటీసీ నాగన్న యాదవ్, మలిగి ఇస్మాయిల్, ఖదీర్, షౌకత్, నర్సింలు,కాశీనాథ్, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మున్ను పటేల్, అంజన్న, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ ఖాయుమ్, బదురు స్వామి యునోస్ ఖాన్ విజయ్ గ్రామ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు రేషన్ షాప్ డీలర్లు గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో కాల్ సెంటర్ ఏర్పాటు: కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**-18004253424 టోల్ ఫ్రీ, 0870-2530812 9154252936 ఫోన్ నెంబర్లకు సంప్రదించండి**

వరంగల్ జిల్లా ఆగస్టు 20 తెలంగాణ పత్రిక

వరంగల్, 20 ఆగస్టు 2025. జిల్లాలో యూరియా కొనుగోలు, ఇతర సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కాల్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సౌకర్యం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ 18004253424 టోల్ ఫ్రీ నెంబర్, 0870-2530812 9154252936 ఫోన్ నెంబర్లు జిల్లాలోని ప్రతి ఎరువుల విక్రయ దుకాణాల వద్ద ప్రదర్శించడం జరుగుతుందని, యూరియా కొనుగోలు ప్రక్రియ, ఇతర సమస్యలను పై నంబర్లకు సంప్రదించి పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.



## అదుపు తప్పి కోళ్ల దాణా లారీ బోల్తా

**డ్రైవర్ సురక్షితం - రోడ్డుకు ఇరుపక్కల చదును చేయాలని వాహనదారుల విజ్ఞప్తి**

కొడిమ్యాల, ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల నుండి జనగామకు వెళుతున్న కోళ్ల దాణా లారీ కురుమపల్లె సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. వివరాల్లోకి వెళ్తే, ఏ పి 16 టి వై. 9124 నంబరు గల లారీ నల్లగొండ - చెప్యాల మార్గంలో ప్రయాణిస్తుండగా, ఎదురుగా వస్తున్న వాహనాలు ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నించడంతో, లారీ డ్రైవర్ రోడ్డుకు అడ్డదిశగా మళ్లించి ప్రమాదం తప్పించబోయాడు.ఈ ఘటన అర్ధరాత్రి సమయంలో జరిగింది. లారీ రోడ్డుకు పక్కకు దిగిన సమయంలో మట్టి లేకపోవడంతో తూర్పున దూసుకెళ్లి బోల్తా పడింది. అదృష్టవశాత్తు లారీ డ్రైవర్ సురక్షితంగా బయటపడగలిగాడు.ఈ రోడ్డుపై ఇలాంటి ప్రమాదాలు తరచూ జరగుతున్నాయని చెబుతున్న వాహనదారులు, రోడ్డుకు ఇరుపక్కల చదును చేయాలని, ప్రమాదానికి గురికాకుండా తగిన సూచనలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## సుందరగిరిలో పాము కాటుకు రైతు మృతి

**-చికిత్స పొందుతూ మృతి..**

చిగురుమామిడి,ఆగస్టు20(తెలంగాణ పత్రిక):



వ్యవసాయ పనులు చేస్తుండగా పాముకాటుకు గురై యువరైతు మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.చిగురుమామిడి ఎస్సై సాయి కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం సుందరగిరి గ్రామానికి చెందిన మెడబోయిన రమేష్(40) ఉదయం ఎప్పటిలాగే వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లారని,అక్కడ వ్యవసాయ పనులు చేస్తుండగా పాము కాటు వేసిందన్నారు.ఇంటికి తిరిగి వచ్చిన రమేష్ ను కుటుంబసభ్యులు వెంటనే హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారని,ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రమేష్ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.ఈ ఘటనపై సమాచారం అందగానే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రేణికుంట సాయికృష్ణ తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఘనంగా దార్శనిక నేత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 20(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ నియోజకవర్గం మొగడంపల్లి మండలంలోని మర్జంపల్లి తండాలో మహిళా కాంగ్రెస్ మండల ముఖ్య నాయకురాలు మారుని బాయి ఆధ్వర్యంలో మహిళా నాయకురాళ్ల సమావేశం ఈ కారిక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మాట్లాడుతూ భారత మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ మహిళల ప్రాముఖ్యత మరియు వారి సాధికారత గురించి అనేక సందర్భాల్లో మట్లాడుతు ఏదైనా సామాజిక వ్యవస్థను నిర్మించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారని విద్య మరియు ఉపాధికి మహిళలకు తగిన అవకాశాలు కల్పించాలని సామాజిక రాజకీయ ఆర్థిక మరియు సాంస్కృతిక జీవితంలో మహిళల పూర్తి భాగస్వామ్యం కోసం మరియు మహిళా సాధికారత వైపు ఆయన ప్రయత్నాలకు నాయకత్వం వహించారు రాజీవ్ గాంధి బడుగు బలహీన వర్గాల కోసం తపిస్తూ పంచాయతీ రాజ్ వ్యవస్థల అభివృద్ధికి సంస్కరణలు చేపట్టడంతో గ్రామాలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే కాకుండా స్థానికసంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు మహిళలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు రిజర్వేషన్లు కూడా కల్పించడమైనదని అన్నారు. ఈ కారిక్రమంలో భారీ ఎత్తున మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన

**-జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ శుక్ల వర్ధన్ రెడ్డి**




జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 20(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ శుక్ల వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పాస్తాపూర్ గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే మా ప్రథమ కర్తవ్యమని, ప్రతి అర్హుడి ఇంటికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని తెలిపారు గ్రామస్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**లక్షెట్టిపేట ఆగస్టు 20,తెలంగాణ పత్రిక:**
లక్షెట్టిపేట లోని విశ్రాంతి భవనం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో లక్షెట్టిపేట మండల అధ్యక్షులు పింగిలి రమేష్ మాట్లాడుతూ స్వర్గీయ, భారత రత్న శ్రీ రాజీవ్ గాంధి గారు చిన్న వయసు లో ప్రధాన మంత్రి పదవి చేపట్టి భారత దేశానికి వన్నె తెచ్చే విధంగా టెక్నాలజీ ని అభివృద్ధి చేసిన వ్యక్తి ఈ రోజు మన ముందు లేకపోవడం చాలా భాదకరం అన్నారు,ఆనాడు రాజీవ్ గాంధీ గారు తీసుకొచ్చిన పథకాలు నేటికీ స్ఫూర్తి దయకం గా నిలిచాయి అన్నారు, ఇప్పుడు ఉన్న బి జె పి ప్రభుత్వం దొంగ ఓట్లతో అధికారం లోకి వచ్చింది అని బ్యాలెట్ పద్ధతి లో ఎలక్షన్ పెడితే కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో లక్షెట్టిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పింగిలి రమేష్, మంచిర్యాల ఆర్ టి ఎ మెంబర్ శ్రీనివాస్, లక్షెట్టిపేట పట్టణ అధ్యక్షులు ఆరిఫ్,మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్, అంకతి పల్లి అధ్యక్షులు చందు,దౌడపల్లి గ్రామ అధ్యక్షులు తీర్థలా వెంకటేష్, గుండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ నాయకులు, లక్షెట్టిపేట మైనారిటీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

-గణేష్ చవితి సందర్భంగా నిబంధనలు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు
-వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలి




**ముస్తాబాద్ ఆగష్టు 20(తెలంగాణ పత్రిక)**
బుధవారం రోజున జిల్లా ఎస్పీ ఆకస్మికంగా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ ల పరిసరాలను,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న,నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని,పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని ఆదేశించారు.గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ వారు రూపొందించిన https://policeportal.tspolice.gov.in/ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవలని సూచించారు.గణేష్ చవితి సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,డి.జే యాజనులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని అవసరం అయితే బైండోవర్ చేయాలని ఆదేశించారు.వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు.వర్షాల ప్రభావం,వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని,ప్రజలు కూడా వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఎస్పీ గారి వెంట ఎస్.ఐ గణేష్ ,సిబ్బంది ఉన్నారు.

## వైరా రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని విజిట్ చేసిన కలెక్టర్

– కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



**తెలంగాణ పత్రిక ఆగస్టు 20 ఖమ్మం/ వైరా**
వైరా నియోజకవర్గ కేంద్రంలోని రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ పరిశీలించారు ఈ సందర్భంగా రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతం గుట్టలను బోటింగ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా పర్యాటకశాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆనకట్ట సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతాన్ని టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు అనంతరం మత్స్యశాఖ విత్తన కేంద్రాన్ని కలెక్టర్ అనుదీప్ ఆకస్మిక తనిఖీ చేశారు మత్స్య శాఖ విత్తన కేంద్రంలో మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహించిన మత్స్యశాఖ ఏడి శివ ప్రసాద్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు మున్సిపల్ కార్మికులతో మత్స్యశాఖ విత్తన కేంద్రంలో పిచ్చి మొక్కలను చెత్తను తొలగించాలని కోరారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు కలెక్టర్ వెంట టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి మత్స్య శాఖ శాఖ ఏడి శివప్రసాద్ తహసిల్దార్ శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ వేణు మండల అధికారులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

-సైబర్ నేరాలు పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
-కొత్తగూడ ఎస్. ఐ రాజుకుమార్

**పెద్ద గూడూరు/కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**
మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని పొగుళ్లపల్లి గ్రామంలోని, జడ్పీ ఉన్నత పాఠశాలలో సబ్ ఇన్ స్పెక్టర్ రాజు కుమార్ సైబర్ నేరాలపై, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన వీడియోలు, సైబర్ క్రైమ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లను ప్రదర్శించి, సదస్సుకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్,"బ్యాడ్ టచ్ , స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో



ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహన తోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం సైబర్ నేరాల పై అవగాహన వీడియోలను వాట్సప్ ద్వారా షేర్ చేశారు. సదరు వీడియోలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేర్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సైబర్ నేరాల పై రిపోర్ట్ కొరకు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సంప్రదించాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930కి, సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (సైబరక్రైమ్.గోవ్.ఇన్) లో నమోదు చేయండి. విద్యార్థిని, విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహా గర్జన సభను విజయవంతం చెయండి

-రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి మాదిగ

**వేములవాడ,ఆగస్టు,20, తెలంగాణ పత్రిక.**
వేములవాడ కేంద్రంలో నందీశ్వర ఫంక్షన్ హాల్లో, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, వి.హెచ్.పి. ఎస్ (వికలాంగుల హక్కుల పోరాట సమితి ) మరియు అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశం ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి మాదిగ పాల్గొని మాట్లాడుతూ చేయూత పెన్షన్ల దారుల వృద్ధులు వికలాంగులు వితంతువుల బీడీ కార్మికుల నేత కార్మికులు గీత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే అందరూ సమస్త పెన్షన్ దారులు అందరికీ 2000, ఇచ్చేవారికి 4000, ఇస్తానని 4000, ఇచ్చేవారికి 6000, ఇస్తానని



రక్తహీనతతో బాధపడుతున్న వారికి 15000, ఇస్తానని చెప్పి మోసం చేసినారు, ప్రతిపక్షంలో ఉన్న వారు కూడా అడగకపోవడం సోషనీయ అంశం అందుకని ఉద్యమాల పితామహుడు పద్మశ్రీ మాదిగ పేదలకు పెన్షన్ అందరికీ పెన్షన్ పెంచాలని పోరాటం చేస్తున్నారు కావున సెప్టెంబర్ 09 నాడు హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరుగు వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సభకు హాజరై విజయవంతం చెయ్యాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సభకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, గుండ్రెడ్డి రాజు మాదిగ, ఎలగందుల బిక్షపతి మాదిగ, పీ హెచ్ పిఎస్ ( వికలాంగుల హక్కుల పోరాట సమితి) జిల్లా కన్వీనర్ సడిమెల శోభారాణి, కో కన్వీనర్, సి.హెచ్ పురుషోత్తమరావు,మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాదిగ, కోనరావుపేట మండల అధ్యక్షుడు, కొమ్ము రాజశేఖర్ మాదిగ, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు, సామనపల్లి బాలయ్య మాదిగ, చందుర్తి మండల అధ్యక్షుడు,తర్రే శంకరయ్య మాదిగ, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు, శరవింద మాదిగ, బోయినపల్లి మండల కన్వీనర్ రమేష్ మాదిగ, మరియు వివిధ మండలాల వి హెచ్ పి ఎస్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం మండలంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు ఎన్నిక

**మంచిర్యాల జిల్లా, ఆర్సి తుడుం జితేందర్, తెలంగాణ పత్రిక ఆగస్టు 20:**
జన్నారం మండల హిందూ ఉత్సవ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవటానికి గణేశ్ నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి కృషి చేస్తామన్నారు. అధ్యక్షుడిగా అత్తె రఘు, ప్రధాన కార్యదర్శిగా ఒడిపల్లి రాజేష్, అధ్యక్షుడిగా భూమన్న, కార్యదర్శిగా తుడుం జితేందర్, కోశాధికారిగా అప్పల జలపతి, సోషల్ మీడియా కన్వీనర్గా గోనె సత్యం, నల్లపు కృష్ణ, ఉపాధ్యక్షులుగా గోపాల్, పూర్ణాచారి, గోపాల్, కొమురయ్య, బద్రినాయక్, సలహాదారుడిగా రాజన్న లీగల్ సెల్ పందిరి మనీష్, సందవేని పవన్, రాగుల పూర్ణాచారి, చేపూరి గోపాల్, గుంటూ కొమురయ్య, అజ్మీర బద్రి నాయక్, సలహాదారులు: చెట్పల్లి రాజన్న, పెద్ది ప్రభాకర్, గొల్లపల్లి దేవేందర్, రాగుల రామచంద్రం, కస్తులపూరీ నరేష్, ఎరుకల రమేష్ గౌడ్, గోలి చందు, కందుల రమేష్, చెరుకు ప్రణయ్ కుమార్ కార్యవర్గ సభ్యులు: శ్రావణ్ సింగ్, కొండగొర్ల శ్రీనివాస్, వేయెగ్యాండ్ల రవి చారి, రాజు నాయక్, దండ వేణి శ్రీధర్, సంధ వేణి మల్లేష్, రంగు రాకేష్, ఎంబడి సత్యం, గాజుల దేవేందర్, కళ్లెం రాజు రెడ్డి, పెట్టం మధు, రాజలింగం, సాయి సంజయ్, మధుకర్. తదితరులను, ఎన్నుకున్నారు.



ఈనెల 19న గణేశ్ మండపాల నిర్వాహకుల సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యవర్గం హిందూ సంప్రదాయ పండగల నిర్వహణ, ఉత్సవాల నిర్వహణకు తమ సేవలను అందిచనున్నట్లు సమితి అధ్యక్ష, కార్యదర్శి తుడుం జితేందర్ తెలిపారు.

## ఆహార భద్రతలో తెలంగాణ ముందంజ తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆనంద్

**సంగారెడ్డి ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...**
సంగారెడ్డి లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో రెండు కమిషన్ చైర్మన్ ఆనంద్ హాజరయ్యారు. ఆనంద్ మాట్లాడుతూ ఆహార భద్రత అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందని తెలిపారు. పంజాబ్ ఫుడ్ కమిషన్ సభ్యులు జిల్లాలో ఆహార భద్రత అమలును రెండు



రోజులపాటు పరిశీలించారని ఇక్కడ అమలు తీరును పరిశీలిస్తారని ఆయన పేర్కొన్నారు. రెండు రోజులు తెలంగాణలో తిరిగి ఫుడ్ ప్రాసెసింగ్ ఎలా ఉందనే విషయాన్ని ఆహార భద్రత గురించి తెలుసుకోవాలని పంజాబీ నుంచి వచ్చినటువంటి ఫుడ్ కమిషన్ సభ్యులకు మర్యాదపూర్వకంగా కలిసిన వారికి అన్ని విధాల సహకరించి ఆహార భద్రత ఎక్కడ సరిగా లేదో తెలుసుకోవాలని వారు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## వీణవంక లో ఇంద్రధనస్సు కనువిందు

**వీణవంక ప్రతినిధి, ఆగస్టు 20(తెలంగాణ పత్రిక ).**
వీణవంక మండల కేంద్రం లో బుధవారం సాయంత్రం చిరుజల్లులు కురిసిన అనంతరం సప్తవరణాలతో కూడిన ఇంద్రధనస్సు గ్రామ ప్రజలను అబ్బురపరిచింది. సాయంత్రం తూర్పు భాగాన ఇంద్రధనస్సు హరివిల్లు ఏర్పడగా, ప్రతి ఒక్కరూ తమ సెల్ ఫోన్లలో చిత్రీకరిస్తూ.. ఆనందాన్ని వ్యక్తపరిచారు. చిన్ననాడు వర్షం కురిసిన అనంతరం ఇంద్రధనస్సు హరివిల్లుల్లాగా ఏర్పడేదని, మళ్లీ చూడడం ఆనందంగా ఉందని, సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇంద్రధనస్సు ఏర్పడడం ప్రకృతి



వరప్రసాదమని, పంచభూతాలే ఇలాంటి అద్భుతాలు సృష్టిస్తాయని, పంచభూతాలను ఎల్లప్పుడు ఆరాధించాలన్నారు.

## విస్డం విద్యా భారతి పాఠశాలలోఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

గోపికా – శ్రీకృష్ణ వేషధారణలతో చిన్నారుల ఆకర్షణ, ఉట్టి కొట్టే కార్యక్రమం హైలైట్

**కొడిమ్యాల, ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక):**
కొడిమ్యాల మండల కేంద్రంలోని విస్డం విద్యా భారతి విద్యాసంస్థల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుల వేషధారణలతో హాజరై అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లల ప్రతిభను ప్రదర్శించాయి. అనంతరం శ్రీకృష్ణ వేషంలో వచ్చిన విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహం, వారి హడావుడి చూసి పాఠశాల ఆవరణ ఆనందోత్సవంగా మారింది.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొని వేడుకలను సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించారు. చిన్నారుల అభినయానికి ప్రతి ఒక్కరూ ప్రశంసలు కురిపించారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం

**-పేదల కాలనీలో తక్షణమే హెల్త్ క్యాంపులు పెట్టాలి**
**-అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలి**
**-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట ఆగస్టు 20 తెలంగాణ పత్రిక



వర్షాకాల సీజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం వైఫల్యం చెందిందని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజల నివసించే కాలనీలన్నీ సమస్యలతో సతమతం అవుతున్నాయని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈరోజు ఎంసిపిఐ(యు) కాశిబుగ్గ ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం ఎల్బీనగర్ లోని కమ్యూనిటీ హాల్లో కామ్రేడ్ పోలేపాక రవీందర్ అధ్యక్షతన జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో అండర్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక నీరు నిలిచి చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తున్న దోమలు ఈగలతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న పట్టించుకునే నాధుడే లేదని కనీసం బ్లీచింగ్ ఫాగింగ్ సైతం చేయడం లేదని తక్షణమే కనీస చర్యలు చేపట్టే విధంగా అధికార యంత్రాంగాన్ని పురమాయించాలని జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అర్హులైన పేదలకు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఈ క్రమంలో అధికార పార్టీ కార్యకర్తల జోక్యాన్ని నివారించాలని కోరారు. లేకపోతే అర్హుల అందరితో ఆందోళన చేపట్టక తప్పదని హెచ్చరించారు. అట్లాగే పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ ఇంటి జాగాలకు పట్టాలిచ్చి రెగ్యురలైజ్ చేసి ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. పట్టణంలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలను నిర్మించే విధంగా స్థానిక కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) కాశిబుగ్గ జోన్ కార్యదర్శిగా గోవర్ధన్ రాజు ఎంసిపిఐ(యు) కాశిబుగ్గ జోన్ కార్యదర్శిగా పరిమళ గోవర్ధన్ రాజు సహాయ కార్యదర్శిగా పోలె పాక రవీందర్ కమిటీ సభ్యులుగా దాసరపు అనిల్ ఎం వెంకటేష్ కె సుధీర్ కందకట్ల రఘుపతి గిరిగిరి కుమార్ కే శేఖర్ ఎండి రషీద్ ఎన్నికైనట్లు పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ తెలిపారు. కాశిబుగ్గ ప్రాంతంలోని మున్సిపల్ కార్పొరేషన్ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నగర సహాయ కార్యదర్శులు నర్ర ప్రతాప్ సుంచు జగదీశ్వర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి నగర నాయకులు ఐతమ్ నాగేష్ మహమ్మద్ మహబూబ్ పాషా ఉదయశ్రీ లత ఖలీల్ రాజు రాజు సుజలా దేవి స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాలు ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి

**-పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను ప్రతిష్టించండి**
**-గణేష్ ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదు**
**-నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20:



వినాయక చవితి పండుగ సందర్భంగా వనపర్తి జిల్లా పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీసుశాఖ నుండి అనుమతి పొందాలని, ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఈ https://policeportal.tspolice.gov.in/index.htm ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు నిమజ్జనం చేసే తేదీ సమయం ప్రదేశం ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. వనపర్తి జిల్లాలోని పట్టణాలలో, గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. సూచించారు.

**గణేష్ మండపాల నిర్వహకులకు పోలీసు వారి సూచనలు:**

పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని ఎస్పీ తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసే మండప యజమానులు రహదారులపై, ప్రజలు తిరిగే రోడ్లపై ప్రతిష్టించరాదు. ఎట్టి పరిస్థితులలోను జనజీవనానికి అంతరాయం కలిగించరాదు. గణేష్ మండపాల వద్ద పూజా కార్యక్రమాలలో పాల్గొనే భక్తుల వాహనాల పార్కింగ్ కొరకు తగినంత దూరంలో నిర్దేశించిన ప్రదేశాలలో పార్కింగ్ చేసుకొనె విధంగా పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలి. గణేష్ మండపాల నిర్వాహకులు మండపాల కమిటీ వివరాలు మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. గణేష్ మండప నిర్వాహకులు విద్యుత్ సరఫరాకై విద్యుత్ శాఖ నుండి ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలి భారీ వర్షాల నేపథ్యంలో మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకొని, నాణ్యతతో కూడిన మండప నిర్మాణం చేపట్టాలన్నారు. మండపాల వద్ద మైకులు, స్పీకర్లను తక్కువ సౌండ్ తో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలి. ముఖ్యంగా భారీ శబ్దంతో ఉండే లౌడ్ స్పీకర్లు, డి.జె, సౌండ్ సిస్టమ్స్ ఏర్పాట్లకు అనుమతి లేదు. ఎవరైనా లౌడ్ స్పీకర్లు, డి.జె, సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గణేష్ మండపాలను జాగ్రత్తగా చూసుకొనుటకు రాత్రి సమయంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లు ఉండే విధంగా చూసుకోవాలి. గణేష్ మండపాల వద్ద టపాకాయలను, మందుగుండు సామాగ్రిని ఉంచరాదు, మండపాల వద్ద కరెంట్ పోయినా, ఇబ్బంది లేకుండా ఎమర్జెన్సీ ల్యాంప్ అందుబాటులో ఉంచుకోవాలి. మండపాల వద్ద వీడియో రికార్డింగ్ కోసం సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద లక్కీ లాటరీ లేదా బలవంతపు చందాలు చేయకూడదు. గణేష్ మండపం దగ్గర మత్తు పదార్థములు సేవించడం, జూదం ఆడటం, ఇతర అసాంఘిక కార్యక్రమాలు చేయకూడదు. అలా ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గణేష్ మంటపం వద్ద ఇసుక బస్తాలను, నీటి డ్రమ్ములు వంటి అగ్ని నిరోధకాలను అందుబాటులో ఉంచుకోవాలి. రాత్రి సమయంలో తనిఖీ చేయడానికి వచ్చే పోలీస్ అధికారికి మంటప వలంటీర్లు సహకరించాలి. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు, ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. అత్యవసర సమయంలో ఏదైనా సమాచారం ఉన్నా డయల్ 100కు సంబంధిత పోలీ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలి. ఎట్టి పరిస్థితులలోనూ పెద్ద శబ్దాలతో కూడిన లౌడ్ స్పీకర్స్, డిజెలకు అనుమతి లేదని అన్నారు. ఎవరైన డిజె ఏర్పాటు చేస్తే మండప నిర్వాహకులపై డిజె యాజమానులపై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# నేడు ప్రపంచ వృద్ధుల దినోత్సవం

**లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి ,ఆగస్టు 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



నేడు ప్రపంచ వృద్ధుల దినోత్సవం దీనిని ఆంగ్లంలో సీనియర్ సిటిజెన్ డే గా పిలుస్తారు. ఈరోజు వృద్ధుల సమస్యలు వారి సంక్షేమం గురించిఅవగాహనకల్పించడంతోపాటు సమాజానికి వారు చేసినసేవలుగౌరవంతెలుపుతా రు ప్రపంచ వృద్ధుల దినోత్సవం భారతదేశంలో కూడా పాటిస్తారు.ఈ సంద ర్భం గా పెద్దలకుగౌరవం,వారిని కాపాడుకోవడం,వారి అవసరా లను తీర్చే విధంగా కార్యక్రమా లునిర్వహించడంచేస్తారు.కాబట్టి ఆగస్టు 21 వృద్ధుల పట్ల గౌరవం చూపే రోజు.సంక్షిప్తంగా చెప్పాలంటేభారతదేశంలో వృద్ధులనుసంరక్షించడానికిచట్టం,రాజ్యాంగహామీలు ,పెన్షన్లు,ఆరోగ్యస్కీంలుఉన్నాయి.పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్ ఎక్ట్ 2007 ప్రకారం పిల్లలు వృద్ధులను పోషించడం బాధ్యత కలిగి ఉంటారు. వృద్ధులు దీని పొం దడం లో విఫలమైతే ఫిర్యాదు చేసి న్యాయంపొందవచ్చు.అవసరమైతే వృద్ధులకు నెల వారి పోషణ కింద బాత్యాలు పొందే వీలుంది.భారతరాజ్యాం గం లోని 41 వ నిబంధన ప్రకారం వృద్ధులకు సామాజిక భద్రత ఆరోగ్యంకల్పించవలసిన చర్యలను ప్రభుత్వం తీసు కోవాలి. 1999 వృద్ధుల జాతీ య పరిరక్షణ చట్టంవృద్ధుల కుఆరోగ్యం,ఆహారం,వసతి సామాజిక భద్రత కల్పించే మార్గదర్శకాలు జారీ చేసింది. దీనితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు అనేక సంక్షేమ పథకాలు రూపొందించిఅమలుచేస్తున్నా యి. ఇందిరాగాంధీ నేషనల్ ఓల్డ్ ఏజ్ పెన్షన్ స్కిం ద్వారా 60 ఏళ్ళు పై బడిన వృద్ధుల కునెలవారీపెన్షన్,అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధా నాల ప్రకారం పెన్షన్ అందిస్తు న్నా యి.1988 లో అమెరికా మాజీ అధ్యక్షుడు రోనాల్డ్ రిగన్ ప్రారంభంచిన ఈ దినోత్సవం 1990 తర్వాత ప్రపంచవ్యాప్తగాజరుపుకుంటు న్నారు.,వారు కుటుంబానికి సమాజానికి, ఇచ్చిన సేవలను గుర్తించి,గౌరవించి సన్మానించ డం,వారి ద్వారా సంస్కృతి, ఆచారాలు కొత్త తరం నేర్చు కోవడం కోసం వారధి గా పని చేస్తాయి. కానీ మారుతున్న కాలం లో విద్యావంతులు సైతం వృద్ధుల ను దూరంగా పెట్టినిరాదరణకుగురిచేస్తున్నా రు.ఆస్తులకుమాత్రమేవారసత్వంగాపొందేందుకుపోటీ పడుతున్నారు.పెన్షన్ పైసల కోసం, ఆస్తికోసంవృద్ధులనుచంపేస్తున్నారు.చాలామందిఅనా థాశ్రమంలో చేరుస్తున్నారు. సమా జంలో రోజురోజు కు నశిస్తున్న నైతిక విలువలు ఈ పరిణామా లకుఅవకాశంకల్పిస్తున్నాయి.మన ఎదుగు దల కు కారణం అయిన వారి ని ఎదిగిన తర్వా త విస్మరిం చడం ఏ మతం కూడా ఒప్పు కోదు,ఏ ధర్మ శాస్త్రంలోకూడాలేదు.ప్రాచీనభారతీయసంస్కృతి,సనా తన ధర్మం అనిచెప్పుకునే మన దేశం లో నిరాదరణ కు గురి అవుతున్నసంఖ్యలక్షల్లోఉంది.బయటకువచ్చేవి,నిర్బం దంగా నొక్కి వేసేవి ఎన్నో, మనిషి మని రూపం లో ఆలోచించి వృద్ధులనుభారంగాభావిస్తున్నారు.శ్రావణ కుమారుడు వృద్ధులైన తల్లిదండ్రులను పల్లకిలోమోసితీర్థయాత్రలుతిప్పినాడు. శివాజీ తన తల్లి నుంచేస్ఫూర్తిపొందినాడు.వృద్ధులేసంస్కృతి,చారిత్రకవా రసులు, వారిని భారంగా కాకుం డ బాద్యత తో సాకుదాం. మనికోసంమంచిమనిషిఅనిపించు కుందాం.యద్భావం తద్భావ తే. నీవు వృద్ధు ల పట్ల అను సరించినదే నీకు జరుగుతుంది. వృద్ధులు కూడా కాలమాన పరిస్థితుల ప్రకారం పిల్లలపైపూర్తిగా నమ్మకుండావృద్ధాప్యం లో తమకు తాముఆస్తులు కానీ,నెలసరి ఆదాయం పొందే విధంగా తమ జాగ్రత్తలోతాము ఉండాలి వృద్ధాశ్రమాలుపెరుగు ట గొప్పతనం కాదు క్షిణిస్తున్నా నైతిక విలువలకు ప్రమాణం.

## తెలంగాణ బచావో ముమెంట్ ఆవిర్భావ దినోత్సవం

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 20(తెలంగాణ పత్రిక)



అగస్టు 20వ తేది నాడు హైదరాబాద్ బాషిరాబాగ్ లో తెలంగాణ బచావో మూవ్మెంట్ వ్యవస్థాపకులు పిడమర్తి రవి తెలంగాణ ఉద్యమకారులు మాజీ తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిలుపుమేరకు తెలంగాణ బచావో మూమెంట్ ఆవిర్భావ దినోత్సవంకి వెళ్ళిన జహీరాబాద్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పి. రాములు నేత తెలంగాణ ఉద్యమకారులు మొహమ్మద్ ఇమ్రాన్ గారు తెలంగాణ ఉద్యమకారులు జె. రవికిరణ్ మాజీ సర్పంచ్ మరియు మాదినం శివప్రసాద్ సీనియర్ నాయకులు గార్ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ తరలి వెళ్లి తెలంగాణ బచావో మూమెంట్ ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొని తమ వంతు మద్దతును తెలిపారు ఈ ఉద్యమ స్ఫూర్తిని జహీరాబాద్ నియోజకవర్గం లోని ప్రతి మారుమూల గ్రామమైన పల్లెలోకి తీసుకువెళ్తామని తెలంగాణ దోపిడిదారులను కల్తీ నకిలీ వ్యాపారస్తులను తరిమి కొడతామని జహీరాబాద్ నియోజకవర్గం కార్మికులను పరిరక్షించి వారి సంక్షేమం కోసం పాటుపడతామని తెలిపినారు

## కొమురం భీం జిల్లా జాగృతి అధ్యక్షునికి సన్మానం

వాంకిడి, ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక):-



తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు ఎం.ఎల్.సి గౌరవ శ్రీమతి కల్వకుంట్ల కవిత కొమురం జిల్లా జాగృతి అధ్యక్షునిగా వాంకిడి కి చెందిన కిరిమిల్ల వినోద్ ను ప్రకటించిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. నా సేవలను గుర్తించి ,ఒక మారుమూల గ్రామం నుంచి కొమరం భీం జిల్లా జాగృతి అధ్యక్షునిగా ఎంపిక చేయడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. తెలంగాణ జాగృతి తెలంగాణ ఆత్మకథకు రూపం వేసింది.తెలంగాణ జాతరాల నుంచి జాతీయ వేదికల వరకు బతుకమ్మ పండుగను యావత్ ప్రపంచానికి పరిచయం చేసిందని తెలిపారు. కళ – సంస్కృతి –ఉద్యమం ఈ మూడు అక్షరాల్లో తెలంగాణ జాగృతి జీవిస్తుందని, విద్యార్థుల, బీసీల , మహిళల హక్కుల కోసం మరియు తెలంగాణ నిరుద్యోగ యువత కోసం, నిరంతరం జాగృతి ఉద్యమిస్తూనే ఉంటుందని జిల్లా జాగృతి అధ్యక్షులు వినోద్ పేర్కొన్నారు. అనంతరం వాంకిడి మండల జాగృతి మహిళా నాయకుల ఆధ్వర్యంలో తన నివాసం లో కిరిమిల్ల వినోద్ ను శాలువా తో సత్కరించి ఘనంగా సన్మానించారు. మహిళా నాయకులు జిల్లా అధ్యక్షునికి అభినందనలు తెలిపారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

తెలంగాణ పత్రిక ఆగస్టు 20 ఖమ్మం/ వైరా



వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి 7 వార్డులో బెతెస్త ప్రత్యక్షత మినిస్ట్రీస్ పాస్టర్ కె ఎస్ పౌలు అధ్యక్షతన దుప్పట్ల పంపిణీ చేయటం జరిగినది. ఈ కార్యక్రమమునికి వైరా ఎస్సై పుష్పాల రామారావు . వైరా టౌన్ కాంగ్రెస్ నాయకులు, పణితి సైదులు పాల్గొన్నారు. సుమారు 50 మంది వృద్ధులకు రానున్న చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని దుప్పట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా, ఎస్సై రామారావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ప్రజలకు అండగా ఉండి ఆదరించడం ఎంతో శుభపరిణామని వృద్ధుల పట్ల మీరు చూపుతున్న ఆదరణ ప్రేమానురాగం వారికి ఎంతో మనోధైర్యాన్నిస్తుందని ఆయన అన్నారు. అనంతరం పనితి సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వంతు వారి చాతనైనంత ఆపదలో ఉన్న వారికి అండగా ఉండి వారికి చేయూతను అందిద్దామని అన్నారు,ఈ కార్యక్రమంలో పోటు మధు. పాస్టర్ ఓ జయరాజు పాస్టర్ తిమోతి పాస్టర్ స్టీఫెన్ పాల్ పాస్టర్ నతనీయులు . పాస్టర్ క్రీస్తు దాసు ,కోటేశ్వరరావు. ధారా వెంకన్న పనితి వెంకటేశ్వర్లు, అనేకమంది పెద్దలు అలాగే పాస్టర్స్ ఇతరులు పాల్గొన్నారు.

## 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వెంకన్న

కోదాడ : ఆగస్టు 20( తెలంగాణ పత్రిక )



ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ 20, వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన సంఘటన కోదాడ పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. నల్లగొండ జిల్లా ఏసీబీ రేంజ్ ఆఫీసర్ జగదీష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం వుడ్ వ్యాపారి హరి నాయక్ చెట్టు కొనుగోలు చేసి ఆ చెట్లకు ప్రభుత్వానికి తీయాల్సిన చలానా తీయకుండా నాకు 50,000 లు ఇస్తే నేను చెట్లు కట్ చేసుకోవడానికి పర్మిషన్ చేస్తానని తెలపగా హరి నాయక్ ఏసీబీ వారికి సమాచారం అందించగా బుధవారం హరి నాయక్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకన్నకు బైపాస్ లో 20, వేల రూపాయలు ఇస్తుండగా ఏసీబీ వారు పట్టుబడి చేసి ఫారెస్ట్ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. అనంతరం కేసు నమోదు చేస్తామని తెలిపారు.

## డాక్టర్ ప్రవీణారెడ్డి సేవలు మరువలేనివి

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)



ప్రజా ప్రతినిధిగా, ప్రముఖ వైద్యురాలిగా డాక్టర్ ప్రవీణారెడ్డి చేసిన సేవలు మరువలేనివని ప్రముఖులు అన్నారు. బుధవారం జన్నారంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సంతాప సభలో పాల్గొన్నారు. ప్రవీణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఐద్వా అధ్యక్షురాలు పోతూ విజయశంకర్ సిపిఎం నాయకులు కనికారపు అశోక్ రాజన్న, శ్రీరాములు గంగాధర్, భూమాచారి, గంగాధర్, గోలి చందు, రాజలింగం పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్

GENERAL NEWS

## ఘనంగా భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

మోతె , ఆగస్టు 20 తెలంగాణ పత్రిక



బుధవారం మండల కేంద్రం లో మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించి కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణి చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న చెప్పారు ఈ కార్యక్రమం లో వడ్డెర సంఘం మండల అధ్యక్షులు తురక వీరాస్వామి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మల్లయ్య , పుల్లయ్య , బొడ్డు సోమయ్య , ఇండ్ల పర్శ రాములు , డి చిరంజీవి , లక్ష్మయ్య , క్రాంతి తదితరులు పాల్గొన్నారు

## డ్రాలో విజేతకు బైక్ అందజేత

కామారెడ్డి టౌన్, ఆగస్టు 20 ( తెలంగాణ పత్రిక )



కామారెడ్డి పట్టణ కేంద్రంలో క్యాస్ట్రాల్ ఆయిల్ లక్కీ డ్రాలో కామారెడ్డి పట్టణానికి చెందిన మెకానిక్ రామకృష్ణ బైక్ ను బహుమతిగా గెల్చుకున్నాడు. క్యాస్ట్రాల్ ఆయిల్ యొక్క కూపన్ కోడ్ ని స్కాన్ చేయగా అతనికి బహుమతి లభించింది. బహుమతిని అందజేయడానికి క్యాస్ట్రాల్ ఆయిల్ డిస్ట్రిబ్యూటర్ శ్రీకాంత్ రెడ్డి ఏరియా మేనేజర్ అశ్విని కుమార్ క్యాష్ ఫర్ ఆయిల్ మేనేజర్లు కార్తీక్ మరియు సలీం వచ్చారు. ఏరియా మేనేజర్ అశ్విని కుమార్ మాట్లాడుతూ క్యాస్టర్ ఆయిల్ వాడిన వారికి ఏటువంటి ప్రాబ్లమ్స్ రావని దేశవ్యాప్తంగా క్యాస్ట్రాల్ యొక్క పేరు ముందుందని ప్రజలకు నాణ్యమైన సర్వీస్ లు అందిస్తుందని అలాగే ఇటువంటి స్కీముల ద్వారా ప్రజలకు ఇంకా చేరువవుతుందని ఆశించారు. విజేత రామకృష్ణకి బైక్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మెకానిక్ యూనియన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ స్థానిక మెకానిక్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దశలవారీగా నియోజకవర్గ అభివృద్ధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కొలన్ హన్మంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 20: కుత్బుల్లాపూర్ డివిజన్ గాజులరామారం పరిధి ఒక్షిత్ హిల్స్ వ్యూ కాలనీ రోడ్ లో పాదచారులు రోడ్డు సరిగ్గా లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై గత నెల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు మరమ్మత్తులకు రూ.55 లక్షల రూపాయలు మంజూరు చేయించి సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పం

## సిపిఆర్ నేర్చుకున్న పోలీస్ అధికారులు ప్రాణరక్షణలో ముందుండాలి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20:



వనపర్తి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశాల మేరకు 20-08-2025 న పోలీస్ అధికారులకు సి.పి.ఆర్. (కార్డీఓ పుల్మనరీ రెసుసైటేషన్) పై అవగాహన శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణలో 3వ, 4వ బ్యాచ్‌లకు చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అల్లే శ్రీనివాసులు మార్గదర్శకత్వంలో జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా.రామచంద్ర రావు ఎన్సిడి నోడల్ అధికారి రియాశ్రీ సమన్వయపరిచారు. ఈ సందర్భంగా శిక్షణ అందించిన డా.నదియా సాదత్ ప్రాణం నిలిపే సమయం మొదటి కొన్ని నిమిషాలే అప్పుడు సిపిఆర్ తెలిసిన వ్యక్తి ఉంటే ఒక జీవితం రక్షించబడుతుంది. పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజలతో ఉంటారు కాబట్టి వారు నేర్చుకున్న ఈ శిక్షణ అమూల్యం అన్నారు. జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా.రామచంద్ర రావు మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రతలో పోలీసులు సిపిఆర్ పద్ధతిని వినియోగించడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు.

## మద్యం మత్తులో ఉన్న వ్యక్తిని కాపాడిన డిఆర్ఎఫ్ బృందం

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్ 20తెలంగాణ పత్రిక :



సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి సమీపంలో ప్రమాదవశాత్తు నిర్మాణంలో ఉన్న సంపులో పడి ఇనుప రాడ్ల మధ్య ఇరుక్కున్న వ్యక్తిని డిఆర్ఎఫ్ బృందం రక్షించింది.మద్యం సేవించి నడుచుకుంటూ వెళుతూ మహేష్ అదుపు తప్పి ఒక్కసారిగా నిర్మాణంలో ఉన్న సంపులోకి జారిపడ్డాడు. ఇనుప రాడ్లు గుచ్చుకుని గాయాలయ్యాయి.సంపులో పడి ఉన్న మహేశ్ అనే వ్యక్తి ని స్థానికులు గమనించిన డిఆర్ఎఫ్ సిబ్బందికి సమాచారం ఇవ్వటంతో ఇనప రాడ్లు వంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.సకాలంలో స్పందించి వ్యక్తిని కాపాడిన డిఆర్ఎఫ్ బృందాన్ని స్థానికు ప్రజలు అభినందించారు..

## యూరియా కోసం రోడ్డుపై నిరసన తెలిపిన రైతులు

-కొరత లేకుండా చూస్తాం తాహసిల్దార్ మారుతి రెడ్డి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 20



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున యూరియా కొరకు ప్రధాన రహదారి కామారెడ్డి సిద్దిపేట రోడ్డుపై బైఠాయించారు, అనంతరం రైతులు మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి సాగు చేసుకున్న పంటలకు యూరియా కూడా అందించలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రైతుల అవసరాలకు సరిపడే విధంగా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేసారు. మండలంలో పంటల విస్తీర్ణం వివరాలు సేకరించి అవసరమయ్యే ఎరువులపై ముందస్తు ప్రణాళిక చేయాల్సి ఉంటుందని ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక చేయకపోవడం వల్లే బస్తా యూరియా కోసం గంటల తరబడి అర్ధరాత్రి వరకు రైతులు వేచి ఉండాల్సిన పరిస్థితులకు కారణం అయిందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. గత నాలుగైదు రోజులుగా అన్నదాతలు యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారు, ఇప్పటికైనా యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను పరిష్కరించాలని రైతులు కోరారు,ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున నిరసన చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న తాహసిల్దార్ మారుతి రెడ్డి చేరుకొని రైతులకు ఇబ్బంది లేకుండా త్వరలోనే పూర్తిస్థాయిలో యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇవ్వడంతో వారు నిరసనను విరమించారు ఈ నిరసన కార్యక్రమానికి మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు ఎగదండి స్వామి తో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

– ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవి రాజు

యాచారం ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక):-





వినాయక చవితి ఉత్సవాలు,నిమజ్జన వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవి రాజు అన్నారు.బుధవారం యాచారం మండల కేంద్రంలో సాయి శరణం ఫంక్షన్ హాల్ లో యాచారం పోలీసు వాళ్లు నిర్వహించిన గణేష్ నవరాత్రుల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ రాజు మాట్లాడుతూ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండప నిర్వహకులు చూడాలన్నారు.మండపాల వద్ద క్వాలిటీ విద్యుత్తు వైర్లను వాడాలని,సినిమా పాటలు కాకుండా భక్తి పాటలు మాత్రమే పెట్టుకోవాలన్నారు.మండపాల వద్ద ఎవ్వరు ఫ్లెక్సీలు పెట్టుకుంటే దానికి సంబంధించి ఏదైనా సమస్య తలెత్తితే వారే దానికి బాధ్యత వహించాలని,కచ్చితంగా వినాయక మండపం దగ్గర రాత్రి సమయంలో ఒక్కరు లేదా ఇద్దరు అయినా సరే పడుకోవాలన్నారు.ప్రతి గ్రామంలో బెల్టు షాపులకు సంబంధించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని,వినాయకుని నిమజ్జన సమయంలో ట్రాక్టర్ డ్రైవర్లు తాగకుండా చూసుకోవాలని,లైసెన్సు ఉన్న డ్రైవర్లను మాత్రమే పెట్టుకోవాలన్నారు.అనంత చతుర్దశి రోజున నిమజ్జనం చేసుకుంటే పుణ్యం వస్తుందని,సెప్టెంబర్ 6వ తేదీన ప్రతి ఒక్కరూ సామూహిక నిమజ్జనం చేసుకోవాలని,గతంలో చేసిన తప్పులు ఈసారి చెయ్యకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.వాట్సాప్ గ్రూపులలో ఎప్పుడో జరిగిన కొన్ని విషయాలు ఫార్వర్డ్ అయితుంటాయని వాటి పట్ల జాగ్రత్త వహించాలన్నారు.ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పోలీసుల సహకారం ఉంటుందన్నారు.శాంతికి విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని,పోలీస్ శాఖ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు.ఏవైనా సంఘటనలు చోటు చేసుకుంటే తక్షణమే 100 దయల్‌కు కాల్ చేయాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో సిఐలు నందీశ్వర్ రెడ్డి,సత్యనారాయణ,ఎంపీడీవో రాధారాణి,ఎంపీ ఓ శ్రీలత,డిప్యూటీ తహసిల్దార్ సాగర్,ఎస్సైలు ఉయ్యాల మధు,సత్యనారాయణ,విద్యుత్ అధికారి,పోలీసు సిబ్బంది,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,గణేష్ మండపాల నిర్వాహకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ లో కార్ల ల విక్రయాల ముఠాను పట్టుకున్న పోలీసులు

కామారెడ్డి , ఆగస్టు 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఆన్లైన్లో కార్ల నంబర్లు మార్చి కార్లను విక్రయించే ముఠా ను కామారెడ్డి జిల్లా పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను బుధవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు. ఫేక్ ఐడి కార్డులు, ఫేక్ ఆర్సీలతో కార్లను అమ్ముతూ తిరిగి వాటిని చోరీ చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఫేస్ బుక్ అప్లికేషన్ ద్వారా కారు కొనుక్కున్న వ్యక్తుల కారును రెండు రోజుల తర్వాత కారు నాది.. మీరెలా కొనుక్కుంటారు అని బెదిరిస్తూ కారును తీసుకెళ్తున్న కేసు మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో జులై 1 న ప్రింట్ తయారు చేసుకుని ఫేక్ ఐడి కార్డులు తయారు చేస్తారన్నారు. ఐడి ద్వారా ఫేక్ ఆర్సీ తయారు చేసి ఆ కారును అమ్మేస్తారని, అదే కారుకు ఆన్లైన్ లో కొనుగోలు చేసిన జిపిఎస్ ట్రాకర్ అమార్చుతారని తెలిపారు. రెండు రోజుల తర్వాత జిపిఎస్ ద్వారా కార్డు అడ్రస్ తెలుసుకుని మరొక వ్యక్తి ఆ కారు యజమానిగా వెళ్లి ఫేక్ ఆర్సీ చూపించి ఇది మా కారు మీరెలా కొంటారని, పోలీస్ కేసులు చేస్తామని బెదిరించి, గొడవ పడి డూప్లికేట్ కీ ద్వారా తిరిగి కారును తీసుకెళ్తారని తెలిపారు. తిరిగి యధావిధిగా ఎక్కడైతే కారును అద్దెకు తీసుకున్నారో మళ్ళీ వారికి కారును అప్పగిస్తారన్నారు. ఈ గ్యాంగ్ కోసం పోలీసులు వెతుకుతున్నారని తెలుసుకుని గత 10 రోజులుగా షేర్ లింగంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తలదాచుకున్న ముఠాలో ఆరుగురిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వీరిపై జిల్లాలో

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా భీమవరం సూర్యాపేట రోడ్డుకు మోక్షం కలుగునా



– కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

-మొల్కపట్నం మాజీ ఎంపీటీసీ రెముడాల పరుశురాములు

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 20:

దేవుడు అనుగ్రహించిన పూజారి కనికరించినట్లు భీమవరం సూర్యపేట రోడ్డు పరిస్థితి ఉందని మొల్కపట్నం మాజీ ఎంపీటీసీ రెముడాల పరుశురాములు అన్నారు. భీమారం సూర్యాపేట రోడ్డుకు నిధులు మంజూరై 10 సంవత్సరాలైనా ఇంతవరకు రోడ్డు అసంపూర్తిగా ఉందని తక్షణమే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డు పూర్తి చేసేలా చూడాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ , ఎమ్మెల్యే కు బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం వాహనాలు తిరిగి మార్గాన్ని అధికారులు గత పాలకులు పట్టించుకునే పాపాన పోవట్లేదు అని రోడ్డు అసంపూర్తిగా ఉన్న కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆక్సిడెంట్లకు దారితీస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు.



## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన కీసర

మోతె , ఆగస్టు 20 తెలంగాణ పత్రిక మండల పరిధిలోని

రాఘవాపురం రోడ్ గ్రామంలో గుండె పోటుతో మరణించిన షేక్ రసూల్ మరియు అదే గ్రామానికి చెందిన అనారోగ్యం తో మరణించిన నిమ్మల పూలమ్మ పార్థివ దేహల పై పూలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి వారిని ఓదార్చి మనో ధైర్యాన్ని కలిపంచారు ఈ కార్యక్రమం లో మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com